




19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

శనివారం 20-12-2025 పేజీలు : 21




3 లో

## విశాఖ పోలీసులకు
# బెస్ట్ క్రైం డేటెక్షన్ అవార్డు


➢ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న సిపి ➢ డిజిపి చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

## ఘనంగా ప్రారంభమైన
# క్రెడాయ్ ఎక్స్‌పో

- ఎక్స్‌పోను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- ప్రజా ప్రతినిధులతో సందడి
- క్రెడాయ్ ఎక్స్‌పో తో రియల్ అభివృద్ధి



2వ పేజీలో



# నేడు అనకాపల్లి లో
# ముఖ్యమంత్రి పర్యటన..

(వార్త 3వ పేజీలో )



## హడలెత్తిస్తున్న
# రహదారులు..!



2వ పేజీలో

- ➩ వరుస ప్రమాదాలు
- ➩ రోడ్డు దాటాలంటే మృత్యువును ఆహ్వానించినట్లే
- ➩ పరిమిత వేగంతో ప్రయాణించని వాహనాలు
- ➩ దీంతో వరుస ప్రమాద ఘటనలు
- ➩ తాజాగా సింహాచలం లో ఘోర రోడ్డు ప్రమాదం..!




# ఘనంగా ప్రారంభమైన క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో..

- ఎక్స్‌పోలో 71 స్టాళ్ళ ఏర్పాటు
- ప్రజల నుంచి అనూహ్య స్పందన

(ఎంవీపీ : మేజర్ న్యూస్)

కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ ప్రాపర్టీ ఎక్స్‌పో శుక్రవారం గాదిరాజు ప్యాలెస్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ ఎక్స్‌పోను ఎం ఎస్ ఎం ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్ రావు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, పి. విష్ణు కుమార్ రాజు, వి ఎం ఆర్డీఏ చైర్‌పర్సన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ హాజరై స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల వల్ల నిర్మాణ రంగం నిలువు వృద్ధి సాధించడంతో పాటు గణనీయమైన ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టుల అమలుతో గృహ కొనుగోలుదారుల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఈ ఎక్స్‌పోలో నివాస అపార్ట్‌మెంట్లు, విల్లాలు, ఓపెన్ ప్లాట్లు, వాణిజ్య స్థలాలు, సరసమైన ధరల నుంచి ప్రీమియం విభాగాల వరకు విస్తరించిన గృహ ప్రాజెక్టులతో మొత్తం 71 స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ప్రముఖ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ప్రత్యేక స్టాళ్ల ద్వారా పోటీ వడ్డీ రేట్లు, ప్రత్యేక రాయితీలు, తక్షణ గృహ రుణ ఆమోదాలతో సేవలు అందిస్తున్నాయన్నారు. ఎస్‌బీఐ విశాఖపట్నం డీజీఎం రాహుల్ సాంకృత్య మాట్లాడుతూరియల్ ఎస్టేట్ రంగం దేశ జీడీపీలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ వి. ధర్మేందర్ మాట్లాడుతూవిశాఖపట్నం వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో




ఆస్తి కొనుగోలుదారులకు ఈ ప్రాపర్టీ ఎక్స్‌పో ఒకే వేదికగా ఉపయోగపడుతోందన్నారు.క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ అధ్యక్షుడు ఇ. అశోక్ కుమార్ మాట్లాడుతూ ఇటీవలి ప్రభుత్వ సంస్కరణలతో రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ ఊపందుకుంటోందని చెప్పారు. కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు ఎక్స్‌పోను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కన్వీనర్ గోవింద రాజు మాట్లాడుతూ నగర అభివృద్ధి వేగం, నాణ్యమైన రియల్ ఎస్టేట్‌పై పెరుగుతున్న డిమాండ్‌కు ఈ ఎక్స్‌పో నిదర్శనమని పేర్కొన్నారు. ప్రత్యేక ధరలు, స్పాట్ బుకింగ్ రాయితీలు, సౌకర్యవంతమైన చెల్లింపు విధానాలు, ముందస్తు ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు, ప్రభుత్వ ఐటీఐ డ్రాఫ్ట్స్‌మన్ సివిల్ ట్రేడ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కె. సుబ్బరాజు స్మారక అవార్డులు ప్రదానం చేశారు. క్రెడాయ్ కార్యదర్శి వి. శ్రీను సహా ఇతర కార్యవర్గ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హడలెత్తిస్తున్న రహదారులు..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



విశాఖ జాతీయ రహదారులు ప్రమాదాలకు అడ్డాగా మారుతున్నాయి. పరిమిత వేగంతో ప్రయాణించాల్సిన వాహనదారులు అతివేగంతో వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. పలు ప్రమాదాలకు కారణం అవుతున్నారు. కొన్ని ప్రమాదాలలో వాహనదారులు మృత్యువాత పడుతుండగా, మరికొన్ని ప్రమాదాలలో బాటసారులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల విశాఖ జిల్లాలో ఇటువంటి ప్రమాదాలు వరుసగా జరుగుతున్నాయి. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ కూడా ప్రమాదాల సంఖ్య తగ్గడం లేదు. రోడ్డు దాటాలంటే మృత్యువును ఆహ్వానించినట్లే అన్నట్లు ఉందని పలువురు చెబుతున్నారు. జాతీయ రహదారి దాటడం అంటే అదో పెద్ద సాహసమే అని స్థానికుల నుంచి వినిపిస్తున్న మాట. కొన్నిసార్లు రోడ్డు దాటడానికి 10 నుంచి 15 నిమిషాలు పడుతోంది. దీంతో ఆలస్యం అవుతుందని చాలా మంది వెనక ముందు చూసుకోకుండా రోడ్డు దాటి ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. గత ఐదేళ్లలో ఇటువంటి ప్రమాదాలు చాలా ఎక్కువగా చోటు చేసుకున్నాయి. ఎక్కువమంది రోడ్డు ప్రమాదాలలో మృతి చెందడానికి వాహనదారుల అతివేగమే కారణమని చెబుతున్నారు. హనుమంత్వాక జంక్షన్ నుంచి ఎండాడ, జూ పార్కు, కార్ షెడ్ జంక్షన్, మధురవాడ, కొమ్మాది, మారికవలస, ఆనందపురం జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఆ ఘటనల్లో ఎంతో మంది చనిపోతుండగా, క్షతగాత్రుల సంఖ్యకు లెక్కనే లేదు. రోడ్డు దాటటం నిత్య నరకంగా మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## తాజాగా సింహాచలంలో ఘోర రోడ్డు ప్రమాదం

సింహాచలంలో వాసుదేవా ఫంక్షన్ హాల్ వద్ద మధ్య ఘోర రోడ్డు ప్రమాదంలో చోటుచేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. బైక్ పై వెళ్తున్న ఫ్యామిలీ ను అతివేగంగా రాయల్ ఏన్ఫిల్డ్ వెళ్తున్న వ్యక్తి వారి బైక్ ను ఢీకొనడంతో కుటుంబం తో కలిసి వెళ్తున్న భార్యాభర్తలు, చిన్నారి.. వీరి లో ప్రమాదం జరిగిన ప్రాంతంలో భర్త అక్కడికక్కడే మృతి చెందగా భార్య, చిన్నారి కి తీవ్ర గాయాలు పాలైరు. ఈ ఘటన తో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రస్తుతం ఇద్దరు పరిస్థితి విషమం గా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. రాయల్ ఇన్ఫెల్డ్ పై వచ్చిన యువకుడు కి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. దీని పై కేసు నమోదు చేసి దర్యాప్తు పెందుర్తి పోలీసులు. మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు...

## అధిక ప్రమాదాలకు కారణాలు ఇవే ..

రహదారిపై అధికంగా ప్రమాదాలు జరగడానికి వాహనాలు అతివేగంగా నడపడం అని తెలుస్తుంది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా కొందరు వాహనదారులు అతిగా మద్యం సేవించి రాంగ్ రూట్లో ప్రయాణించడం కారణం కాగా, ఎదుటి వాహనాలను ఓవర్టేక్ చేస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారని తెలుస్తుంది. అస్తవ్యస్తంగా సర్వీసు రోడ్లు, నియంత్రికలు సరిగ్గా లేకపోవడం, యూటర్న్ ఇబ్బందులతో ఈ మార్గంలో వెళ్లేవారు ఎప్పుడో ఒకసారి ప్రమాదానికి గురి అవుతూనే ఉన్నారు. జాతీయ రహదారులలో రోడ్డు ప్రమాదాలు అనేవి నిత్యకృత్యంగా మారిపోయాయని పలువురు అంటున్నారు.

## రోడ్డు దాటేందుకు అనేక ఇబ్బందులు..

విద్యా సంస్థలు, కళాశాలలు, షాపింగ్ కేంద్రాల కోసం స్థానికులు నిత్యం జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో రోడ్డు దాటాల్సి వస్తోంది. అలాంటి సమయంలోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చాలామంది రోడ్డు దాటుతున్న సమయంలోనే ప్రమాదాలకు గురవుతున్నారు. వీరిలో ఎక్కువగా పాదచారులు ఉండడం గమనార్హం. ఈ ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు కూడా ప్రాణాలు కోల్పో వలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు దగ్గర్లో ఉన్న సరే కొందరు అతివేగంగా వాహనాలు నడపడం మరికొందరు రైడింగ్ చేయడం అలాగే ఇంకొకరు ఎదుటివాహనాలని ఫాస్ట్ గా ఓవర్టేక్ చేయడం జరుగుతుంది. ఈ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువతే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం, అమెరికాకు చెందిన ఈ క్యూ ఫర్ పీస్ సంస్థతో ఒప్పందం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం, శుక్రవారం అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన ఈ క్యూ ఫర్ సంస్థ తో ఒక కీలక విద్యా సహకారాన్ని ఏర్పరచుకుంటూ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా నిర్మాణాత్మక విద్యా మరియు శిక్షణా కార్యక్రమాల ద్వారా భారతీయ విజ్ఞాన వ్యవస్థలు ఎల్ కె ఎస్ భావోద్వేగ ఆధ్యాత్మిక మేధస్సు, శాంతి అధ్యయనాలు విలువ ఆధారిత విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆచార్య కె.ఎస్. మూర్తి దృక్కోణంలో భారతీయ సంస్కృతి మతంలో భారతీయ విజ్ఞాన వ్యవస్థల పాత్రపై రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె. రెమి రజని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ వి. బాలమోహన్ దాస్ సమక్షంలో ఈ అవగాహన ఒప్పందంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. అడ్డ్ఞె అమెరికా లోని ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ ఉపాధ్యక్షుడు డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ లాంఛనంగా సంతకాలు చేశారు. ఈ సహకారం ప్రత్యేకంగా సంభాషణ, నైతిక నాయకత్వం సామాజిక సామరస్యాన్ని పెంపొందించడానికి అంకితమైన విశ్వవిద్యాలయం యొక్క కొత్త సచ్చిదానంద మూర్తి బహుళ సాంస్కృతిక, అంతర్-మత మరియు శాంతి అధ్యయనాల కేంద్రం యొక్క లక్ష్యం కార్యకలాపాలను బలోపేతం చేయడానికి ఉద్దేశించబడింది. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ కె. రెమి రజని మాట్లాడుతూ, ఈ అవగాహన ఒప్పందం రాజ్యాంగ విలువలు, భారతీయ తాత్విక సంప్రదాయాలు మరియు ప్రపంచ శాంతి దృక్పథాలలో పాతుకుపోయిన సంపూర్ణ విద్య పట్ల విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని నొక్కి చెప్పారు. ఉన్నత విద్యలో భావోద్వేగ మేధస్సు ఈ క్యూ ఆధ్యాత్మిక మేధస్సు ఎస్ క్యూ శాంతి విద్యను ఏకీకృతం చేయడం బాధ్యతాయుతమైన ప్రపంచ పౌరులను తీర్చిదిద్దడానికి అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ అవగాహన ఒప్పందం ప్రకారం, ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ విద్యాపరమైన, స్వచ్ఛంద సహకారం అందిస్తుంది. ఈ సహకారం భారతీయ విజ్ఞాన వ్యవస్థలు, శాంతి విద్య, శాంతి కమ్యూనికేషన్, సంఘర్షణ పరివర్తన నైతిక మరియు విలువ ఆధారిత విద్యలో బోధన శిక్షణపై దృష్టి సారిస్తుంది. ఇది వర్క్‌షాప్‌లు, సెమినార్లు, అధ్యాపక అభివృద్ధి కార్యక్రమాలు, సర్టిఫికేట్ కోర్సులు, సమావేశాలు, వెబినార్లు బహిరంగ ఉపన్యాసాలను నిర్వహిస్తుంది . ఈ క్యూ ఫర్ పీస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ మాట్ పెరెల్‌స్టెయిన్ ఇతర ప్రపంచ నిపుణుల ద్వారా విషయ నైపుణ్యాన్ని అందిస్తుంది, పాఠ్యాంశాలను మెరుగుపరచడం, పరిశోధన మార్గదర్శకత్వం, ప్రచురణలు విద్యా మార్గదర్శకత్వానికి మద్దతు ఇస్తుంది. సాంప్రదాయ భారతీయ జ్ఞానాన్ని సమకాలీన ప్రపంచ దృక్పథాలతో అనుసంధానించే వినూత్న బోధనా మాడ్యూల్స్ శిక్షణా సామగ్రిని అభివృద్ధి చేయడం కూడా ఈ భాగస్వామ్యం లక్ష్యం. బహుళ సాంస్కృతిక అవగాహన, మతాంతర సంభాషణ, శాంతి అధ్యయనాలు సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని ప్రోత్సహించడానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం చేస్తున్న ప్రయత్నాలలో ఒక మైలురాయిని సూచిస్తుంది, అదే సమయంలో భారతదేశం యొక్క గొప్ప మేధో మరియు నైతిక సంప్రదాయాలను వ్యాప్తి చేస్తుందని వైస్ ఛాన్సలర్ ఆచార్య రజని అన్నారు. ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ మాట్లాడుతూ, భారతీయ జ్ఞాన వ్యవస్థలు స్థిరమైన ఆనందం మరియు భావోద్వేగ మేధస్సు యొక్క రిపోజిటరీ అని అన్నారు.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలమోహన్ దాస్, భారతీయ తత్వశాస్త్రానికి ప్రొఫెసర్ కొత్త సచ్చిదానంద మూర్తి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ తో సహకారం కె ఎస్ .మూర్తి సెంటర్ ఫర్ మల్టీకల్చరల్, ఇంటర్‌రిలిజియస్ అండ్ పీస్ స్టడీస్ యొక్క లక్ష్యం మరియు లక్ష్యాలను బలోపేతం చేస్తుందని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. అడ్డాయ్ అన్నారు. జాతీయ సెమినార్ ప్రిన్సిపల్ ఆర్గనైజర్ డాక్టర్ ఎన్.సంతోష్ రంగనాథ్, ఉత్కల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గణేష్ ప్రసాద్ దాస్, కళ్యాణి విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ దిలీప్‌కుమార్ మోహంత, ఇండియన్ ఫిలాసఫికల్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎస్. పన్నీర్‌సెల్వేమ్, మాజీ ప్రొఫెసర్ ప్రొఫెసర్ ఎం.వి.కృష్ణయ్య తదితరులు మాట్లాడారు.

# శాంతి భద్రతల ఎస్ఐ గా హరీష్



**ఆనందపురం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషను నూతన గా శాంతి భద్రతల ఎస్ఐగా ములగాడ.హరీష్ ను నియమిస్తూ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్.శంక భ్రత బాగిచ్చి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఇదే పోలీసు స్టేషనులో ట్రైనీ ఎస్ఐగా విధులు నిర్వర్తించారు.ఈయన గతం లో ఫైర్ కానిస్టేబుల్ గా 2020 నుంచి 2024 వరకు నాలుగు సంవత్సరాలు పనిచేసారు. హరీష్ స్వస్థలం విజయనగరం జిల్లా గంట్యాడ మండలం కోటారు బిల్లి గ్రామం. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్ఐ హరీష్ కు అభినందనలు తెలిపారు.

# జీవీఎంసీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన మేయర్ పీలా శ్రీనివాసరావు






**విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** క్రిస్మస్ పర్వదినం నేపథ్యంలో మహా విశాఖ నగర పాలక సంస్థ లో శుక్రవారం ఘనంగా సూపరింటెండెంట్ హెన్న నేతృత్వంలో అధికారులు, ఉద్యోగులతో కలసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. జివిఎంసి ప్రదాన కార్యాలయం సమావేశం హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షులు గా డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు ,ఆదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి తదితరులు హాజరై క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో నగర మేయర్ మాట్లాడుతూ మంచి చేయడం, ప్రేమ, దయ, క్షమాగుణం అనేవి బైబుల్ ద్వారా ఏసుక్రీస్తు చెప్పారని, ఈ క్రిస్మస్ పండుగ అందరిలోను వెలుగులు నింపాలని ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులే అధికంగా ఉన్నారని, పేదలకు సాయం చేస్తూ మన సమాజానికి కూడా అందరూ స్ఫూర్తివంతంగా నిలబడాలని, నగర అభివృద్ధికి కలిసిమెలసి స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు హాజరై జి వి ఎం సి నందు ఈ వేడుకలు జరుపుకోవడం నాకు చాలా ఆనందంగా వుందని అన్నారు. క్రిస్మస్ ఫెస్టివల్ అనేది అందరికీ సాయపడడమేనని అని అభివర్ణించారు. అనంతరం డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రావు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే శత్రువుల్ని కూడా ప్రేమించండి అని యేసు ప్రభువు చెప్పిన వాఖ్యల్ని గుర్తు చేశారు. చిన్నప్పటినుండి నేను క్రిస్టియన్స్ స్కూల్ లోనే చదివానని ఆయన బోధనలు నాకు చాలా నచ్చేవని తెలిపారు.ఈ వేడుకలకు జీవీఎంసీలోని ఉద్యోగులు హాజరై కేక్ కట్ చేయించి అందరికీ పంచి పెట్టారు. తొలుత యేసును పూజిస్తూ ప్రార్థనలు చేశారు. పలువురు ఉద్యోగులు ఏసుక్రీస్తు వారి స్తోత్రములు, సూక్తులను చదివి వినిపించారు. జి జాన్ పీటర్ ఫాదర్ గా వ్యవహరించి ఏసుక్రీస్తు బోధనలు, సువార్తలను అందరికీ బోధించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యదర్శి బివి రమణ, జీవీఎంసీ స్టాటిస్టికల్ ఆఫీసర్ పి వి డి ప్రసాద్, జీవీఎంసీ డిపిఓ ప్రసన్న వాణి ఇతర ఉన్నత అధికారులు, అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పోలీసులకు బెస్ట్ క్రైం డేటెక్షన్ అవార్డు..

➤ ఇన్స్టెంట్ లోన్ యాప్ ఫ్రాడ్ కేసుని చేదించిన క్రమంలో అవార్డు తీసుకున్న సిపి ➤ సైబర్ క్రైం పోలీసుల కృషితో దక్కిన విశాఖ పోలీసుల గౌరవం ➤ సంచలన కేసుల్లో క్షణాల్లో పురోగతి ➤ సీపీ శంఖబత్రబాగ్చి ను అభినందించిన డిజీపీ




(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

రాష్ట్ర పోలీసు శాఖలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ డా.శంఖబ్రత బాగ్చి చాలా భిన్నమైన వ్యక్తిత్వం గలవారు.క్రమశిక్షణలో ఇతర అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచినవారు. క్లిష్ట పరిస్థితుల్లో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ దూకుడుగా వెళ్లే సమర్ధవంతమైన అధికారి. క్లిష్టతరమైన కేసులను ఛేదించడంలో ఆయనకు ఆయనే సాటి.విశాఖ నగరానికి ఆయన సీపీగా వచ్చిన తర్వాత విశాఖ పోలీసు శాఖలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి.అటు పోలీసు శాఖను ప్రక్షాళన చేస్తూ మరోవైపు నేరస్థులకు కొరకు రాని కొయ్యగా మారారు.నేరాలను నియంత్రించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు.ఇటువంటి క్రమంలో ఆయనకు రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మక అవార్డు లభించడం జరిగింది.నేరుగా రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన స్వీకరించడం జరిగింది.డిజిపి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక ఏబిసిడి అవార్డు థర్డ్ ప్రైజ్ ను అందుకున్నారు. ఇన్స్టెంట్ లోన్ యాప్ ఫ్రాడ్ కేసుని సాంకేతిక సాయంతో దర్యాప్తు చేసి 19 మంది ముద్దాయిలను అరెస్టు చేసినందుకు, వారి వద్ద గల యు ఎస్ డి అనే క్రిప్టో కరెన్సీ(వర్చ్యువల్ డిజిటల్ కరెన్సీ) ని సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి హార్డ్వేర్ వాలెట్ కు తరలించి, భద్రపరిచి తరువాత దానిని ఇండియన్ కరెన్సీ లోకి మార్చి లోన్ యాప్ బాధితులకు రిఫండ్ చేసినందుకుగాను ప్రెస్టీజియస్ ఏబిసిడి అవార్డు థర్డ్ ప్రైజ్ ను డీజీపీ దగ్గర నుంచి తీసుకుని విశాఖ పోలీసు శాఖకు మరింత గౌరవాన్ని పెంచారు.ఇక ఈ కేసు వివరాల్లోకి వెళ్తే..మహారాణి పేటకు చెందిన ఒక వ్యక్తి సుమారు 2000 రూపాయలు గుర్తింపు లేని ఆన్లైన్ ఇన్స్టెంట్ యాప్ ద్వారా లోన్ తీసుకొని తిరిగి డబ్బులు కట్టడం జరిగింది. అయినా సరే ఆ యాప్ ప్రతినిధులు ఇంకా అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాలని లేదా చెల్లించిన డబ్బులు ఇంకా మాకు రాలేదని సైబర్ నేరగాళ్ళు పలువిదాలుగా అతన్ని మానసిక ఒత్తిడి కి గురి చేసి , ఆతను, అతని భార్య యొక్క ఫొటోస్ ని నగ్నంగా మార్ఫింగ్ చేసి భాదితుని యొక్క కొంత మంది ఫ్రెండ్స్ కి, రిలేటివ్స్ కు, తన భార్య కు కూడా పంపించడం జరిగింది. బాధితుని భార్య భయపడి రెండు వేల రూపాయలు వాళ్లు ఇచ్చిన అకౌంట్ కి పంపించడం జరిగింది.ఆ యాప్ ప్రతినిధులు వేధింపులు భరించలేక ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. బాధితుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహారాణి పేట పోలీసులు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తును ప్రారంభించారు. లోన్ యాప్ వేధింపుల వల్ల చనిపోయారని సిపి ఇన్వెస్టిగేషన్ బాధ్యతల్ని సైబర్ క్రైమ్ పోలీసులకు అప్పగించడం జరిగింది. దర్యాప్తు ప్రారంబించిన సైబర్ క్రైమ్ పోలీసులు చనిపోయిన వ్యక్తి యొక్క మొబైల్ సేకరించి, అందులో వివిధ రకాల వర్చుయల్ నెంబర్స్ నుంచి వాట్సాప్ ద్వారా బెదిరింపు మెసేజ్లు చనిపోయిన వ్యక్తికి వచ్చేయని గమనించటం జరిగింది. అలాగే అతను వివిధ రకాల అనుమతి లేని లోన్ ఆప్స్ నుంచి లోన్ తీసుకోవడం కూడా జరిగిందని, ఆ యొక్క లోన్ యాప్ క్యాష్ మాక్స్ అని గుర్తించడం జరిగింది. ఆ యొక్క యాప్ కోసం ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ సోషల్ మీడియా లో ఎన్ఫోర్స్మెంట్ ద్వారా ఐపి లను కనుగొనగ అవి బీహార్, రాజస్థాన్, ఢిల్లీ, కేరళ రాష్టాలు వచ్చినట్టుగా గుర్తించడం జరిగింది. తదుపరి దర్యాప్తులో భాగంగా వాట్సప్ బెదిరింపు మెసేజ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో సాంకేతిక పరిజ్ఞానంతో తెలుసుకొని అది పాకిస్తాన్ నుంచి ఆపరేట్ అవుతున్నట్టు నిర్ధారించడం జరిగింది. చనిపోయిన వ్యక్తి యొక్క బ్యాంక్ స్టేట్మెంట్ ఆధారంగా, చనిపోయిన వ్యక్తి లోన్ తీసుకున్న డబ్బులు అస్సాం, గుజరాత్ బ్యాంకు అకౌంట్స్ నుంచి పడ్డాయి అని గుర్తించడం జరిగింది.అలానే బాధితుని భార్య వేసిన డబ్బులు అస్సాం కు చెందిన బ్యాంక్ అకౌంట్ కు చేరాయి అని గుర్తించడం జరిగింది. వాటి యొక్క బ్యాంక్ స్టేట్మెంట్లు తీసుకొని అనాలసిస్ చెయ్యగా ఆ ఎకౌంట్లో ద్వారా ఇండియాలోని మొత్తం అని రాష్టాలలో సుమారు తొమ్మిది వేలమంది బాధితుల వరకు డబ్బులు వెళ్లినట్టు పోలీసులు నిర్ధారించారు. దర్యాప్తులో భాగంగా ఆ యొక్క అకౌంట్లకు డబ్బులు లేదా ఫండింగ్ ఎక్కడి నుంచి వస్తున్నాయి అని బ్యాంక్ స్టేట్మెంట్లను విశ్లేషించగా ఒక 61 అకౌంట్లో నుంచి ఆ ఎకౌంట్లో డబ్బులు డిపాజిట్ అవుతున్నాయని నిర్ధారించి, ఆ యొక్క ఎకౌంట్లో వివిధ రాష్ట్రాల్లో ఉన్నట్లు గుర్తించడం జరిగింది విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు బీహార్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, అస్సాం, గుజరాత్, రాష్ట్రాలకు టీంలను పంపించడం జరిగింది. వెళ్లిన టీంలు అక్కడ దర్యాప్తుల భాగంగా ఆ అకౌంట్లో కేవైసీ ఆధారంగా , ఈ కేసు లో సంబందమున్న 6 గురు ముద్దాయిలను గుర్తించి ,అరెస్టు చేశారు. వాళ్ళను విచారించగా వాళ్ళు వివిధ బ్యాంక్ కరెంట్ అకౌంట్స్ ఆన్లైన్ లోన్ యాప్స్ కి డబ్బుల కోసం ఆశపడి టెలిగ్రామ్, వాట్సాప్ ల ద్వారా అమ్మడం జరిగింది. ఇదివరకే ఆంధ్రప్రదేశ్ కర్నూలుకు చెందిన రాములబోయిన శ్రీనివాస రావు అనే ఒక వ్యక్తిని అరెస్టు చేయడం జరిగింది, అతనిని విచారించగా ఈ యాప్ కోసం టెలిగ్రామ్ ద్వారా సుమారు 30 బ్యాంకు అకౌంట్స్ సైబర్ నేరగాళ్లకు కు సప్లై చేసినట్లు తద్వారా 12 లక్షలు వరకు సంపాదించినట్లు తెలియజేశాడు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఏలూరు కు చెందిన సర్వ్యాట్ డాక్టర్స్ అనే పేరు మీద ఒక ఫేక్ ఫర్మ్ రిజిస్ట్రేషన్ చేసుకొని , ఆ ఫర్మ్ పేరు మీద వివిధ బ్యాంక్ లలో కరెంట్ అకౌంట్స్ ఓపెన్ చేసిన అంజన దేవి ని ఎంక్వయిరీ చేయగా,కమిషన్ కు ఆశపడి ఫర్మ్ పేరు మీద బ్యాంక్ అకౌంట్ తెరచి ఆమె స్నేహితుడు అయిన భరత్ అనే వ్యక్తి ద్వారా సాంబ అనే వ్యక్తి కి ఆ అకౌంట్ అమ్మడం జరిగిందని నిర్ధారించారు.అనంతరం సాంబ, అతని అనుచరులు మొత్తం 9 మందిని సాంకేతిక పరిజ్ఞానంతో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.సాంబ ని విచారించగా అతని కి టెలిగ్రామ్ ద్వారా యాప్ స్కామ్ చేస్తున్న చైనీస్ సైబర్ నేరగాళ్లు హంట్ అండ్ అండి అనే వ్యక్తులు పరిచయం అయ్యి,ఈ ఫ్రాడ్ చేయటానికి అవసరమైన ఇండియన్ ఫర్మ్/కరెంట్ బ్యాంక్ అక్కౌంట్స్ ఓపెన్ చేయించి ఇస్తే ఎక్కువ మొత్తం లో కమిషన్ ఇస్తారని చెప్పగా సాంబ దానికి అంగీకరించి తన స్నేహితులైన సందీప్, దిలీప్,జీవన్ సాయి , సాయి కృష్ణ ,ఆథర్స్, శ్రీనివాస్ ద్వారా అమాయక అమాయక వ్యక్తుల చే ఫర్మ్ పేరు మీద బ్యాంక్ అక్కౌంట్స్ ఓపెన్ చేయించి, వాటికి నెట్ బ్యాంకింగ్ చేయించి , సుమారు 132 బ్యాంక్ అక్కౌంట్స్ యొక్క వివరాలు చైనెస్ ఫ్రాడ్ స్టర్ కు టెలిగ్రామ్ ద్వారా షేర్ చేశాడు. ముద్దాయిలు వద్ద ఈ నేరం చేయడానికి ఉపయోగించిన 18 మొబైల్ ఫోన్ లు , ఒక ల్యాప్టాప్ , 54 సిమ్ కార్డులు, 15 స్టాంప్ ప్యాడ్స్ తదుపరి ధర్యాప్తు నిమిత్తం సీజ్ చేయడం జరిగింది.సిపి పర్యవేక్షణలో విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అనంతరం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నారు. ఆ యొక్క రూ..55,79,719 లక్షల రూపాయలు లోన్ యాప్ బాధితులకి వాళ్ళ అకౌంట్లోకి లీగల్ ప్రాసెస్ ద్వారా జమ చేయడం జరిగింది.

# నేడు అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

- స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యాక్రమం కు హాజరు కానున్న సీఎం
- ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్,ఎస్పీ
- 1500 మంది పోలీసుల తో భద్రత ఏర్పాట్లు



(అనకాపల్లి ప్రతినిధి : మేజర్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు అనకాపల్లి జిల్లా పర్యటించనున్నారు.శనివారం ఉదయం ఉండవల్లి నివాసం నుండి ఉదయం 10 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్లో ప్రయణమవుతారు.11.15 కు తాళ్లపాలెం పంచాయతీ బంగారయ్య పేట కు గంటలకు చేరుకుంటారు. అక్కడ నుండి నేరుగా ఓ ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడి,అక్కడే ఉన్న గురుకుల పాఠశాల విద్యార్థులతో కాసేపు ముచ్చటిస్తారు..అనంతర గ్రామంలో నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రజావేదికలో పాల్గొంటారు. సుమారు గంటన్నరసేపు గ్రామస్థులతో సమావేశమవుతారు. జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు మధ్యాహ్నం 2.30 గంటలకు చేరుకుంటారు.అక్కడ నుండి తిరిగి మళ్ళీ ప్రత్యేక హెలికాప్టర్లో ఉండవల్లి చేరుకున్నానట్లు జిల్లా అధికారులు తెలియజేసారు.ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యక్రమం పై కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలియజేసారు.సభ ప్రాంగణంలోఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ పరివేక్షణలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు.




## బొబ్బిలిలో కొత్త కోర్టు భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి: పరిశీలించిన జిల్లా జడ్జి భవిత



**బొబ్బిలి, డిసెంబర్,19: మేజర్ న్యూస్ :** బొబ్బిలిలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవన నిర్మాణ పనులను జిల్లా జడ్జి భవిత శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవిత మాట్లాడుతూ నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏడీజే, బొబ్బిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హేమ స్రవంతి జానకిరామ్ మరియు ఎడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ అయినా ఎం రోహిణి రావు మరియు బొబ్బిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చ ఆనంద్ కుమార్, జనరల్ సెక్రెటరీ బిఎస్ఆర్ మూర్తి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరం

**– అవంతి కళాశాలలో అబ్బురపరిచిన టెక్ విజన్ 2కె25 – కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ముత్తంశెట్టి**






**భోగాపురం, డిసెంబర్ 20: మేజర్ న్యూస్ :** నేటి విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం ఎంతైనా అవసరమని, భవిష్యత్తు తరాలకు ఇనుమడింపజేసే విధంగా పరిశీలన, పరిశోదాత్మకమైన వైజ్ఞానిక విద్య నేటి విద్యార్థులకు అవసరమని మాజీమంత్రి, అవంతి కళాశాల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాస రావు అన్నారు. భోగాపురం మండలం కౌలువాడ అవంతి పాలిటెక్నికల్ కళాశాలలో టెక్ విజన్ 2కే 25 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి, అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఇటువంటి సాంకేతిక సదస్సులను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్నటువంటి నైపుణ్యాలను వారి యొక్క ప్రతిభ పాటవాలను వెలికి తీయవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరైన ఎంఈఓలు రమణమూర్తి, చంద్రమౌళి మాట్లాడుతూ భవిష్యత్తులో సాంకేతిక విద్య అనేది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందిస్తుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన బిఎస్ఎన్ఎల్ డీజీఎం డి.దాలినాయుడు మాట్లాడుతూ ఇటువంటి సాంకేతిక సదస్సుల వల్ల విద్యార్థుల్లో ఉన్నటు వంటి సాంకేతిక పరిజ్ఞానం వల్ల పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించడానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అవంతి పాలిటెక్నికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ కె. హేమ, అవంతి కళాశాలల ప్రతినిధి ముత్తం శెట్టి మహేష్, ఏవో జి.అశోక్ కుమార్, కళాశాల వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తప్పిన పెను ప్రమాదం



**రామభద్రపురం, డిసెంబరు 19 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో ఒక వ్యాన్ నుంచి పొగ మంటలు రావడంతో పెను ప్రమాదం తప్పింది. విజయనగరం నుంచి సాలూరువైపు వెళుతున్న వ్యాను చెక్ పోస్టు వద్ద ఆపి డ్రైవర్ పత్రాలు చెక్ చేస్తుండగా వ్యాన్ ఇంజన్ నుంచి ఒక్కసారిగా పొగ మంటలు రావడంతో స్థానికంగా ఉన్న ప్రజలు మంటలను ఇసుక కప్పి నిలువరించారు. ఈ సంఘటన పట్ల స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు. అయితే స్థానికంగా ఉన్నప్రజలు మంటలను అదుపు చేయకపోతే పెద్ద ప్రమాదమే జరిగేదని పలువురు ఊపిరిపీల్చుకున్నారు.

## ఉపాధి హామీపథకం పేరు మార్పు గాంధీని అవమానించడమే



**నెల్లిమర్ల, డిసెంబరు 19, మేజర్ న్యూస్ :** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును కేంద్రం మార్పు చేయడం గాంధీని అవమానించడమేనని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పురం అప్పారావు, సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు అన్నారు. మండలంలో కొండవెలగాడ, చిన బూరాడపేట గ్రామాలలో శుక్రవారం నిర్వహిస్తున్న ఉపాధి పనుల వద్ద గాంధీ చిత్రపటాలు పట్టుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్రం ఉపాధిహామీ పథకానికి గాంధీ పేరు తొలగించి శ్రీరామ్ దివాస్ పేరు పెట్టడం మహాత్ముని అవమానించడమేనని చెప్పారు. భవిష్యత్తులో ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం రద్దు చేయడానికి కుట్రలు పన్నుతున్నుతుందని తెలిపారు. ఉపాధి పథకం పేరు మార్పును విరమించుకోవాలని నిరసిస్తూ ఈనెల 22న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో కొండవెలగాడ విద్యార్థుల ప్రతిభ




**నెల్లిమర్ల, డిసెంబరు 19, మేజర్ న్యూస్ :** విజయనగరం దాసన్నపేట బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో కొండవెలగాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వాటర్ లీకేజ్ అండ్ డ్రైనేజీ వాటర్ అనే ప్రదర్శనకు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. వీరు ఈనెల 22, 23 తేదీలలో విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారు. విజేతలకు ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. సైన్స్ ఉపాధ్యాయులు అప్పలనాయుడు, కృష్ణ మోహన్, జానీ గైడెన్స్తో 9వ తరగతి విద్యార్థులు ఎ.పార్థు, మోహిత్ కుమార్లు ఈ స్టాల్ని తయారు చేశారు. వీరిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# అందుబాటులో ఉంటా...సమస్యలు పరిష్కరిస్తా : కిమిడి



**చీపురుపల్లి డిసెంబర్ 19 మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రజా దర్బార్లో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ప్రధానంగా మండలంలోని అలజంగి ఎంపీటీసీ సనపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆర్దివలస, ఎలకలపేట గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు గొర్లె పాపారావు, ఏఎంసీ డైరెక్టర్ రేవల్ల మల్లేష్, వార్డు సభ్యుడు బవిరి గొల్ల తదితరుల ఆధ్వర్యంలో కళా వెంకట్రావుకు రేషన్ డిపో నిర్వహణ కొరకు వినతి పత్రం అందజేశారు. అలజంగిలో రేషన్ డిపో మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నందున ఆర్థివలస, ఎలకలపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులు రేషన్ తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని రేషన్ డిపోను ఎలకలపేటలో ఏర్పాటు చేయాలని వినతిపత్రం ద్వారా ఎమ్మెల్యేని కోరారు. సమస్యను అక్కడికక్కడే అధికారులతో కళా వెంకటరావు మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా పింఛన్లు, రేషన్ కార్డులు, సాగునీటి సమస్యలు, స్థానిక మౌలిక సదుపాయాల గురించి ప్రజల వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించారు. మరికొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు సిఫార్సు లేఖలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనను చేరువ చేస్తున్నామన్నారు. ప్రతి కార్యకర్తకు, ప్రతి సామాన్య పౌరుడికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఏ ఒక్కరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు, సమస్య ఏదైనా పరిష్కరించే బాధ్యత తనదని కళా ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కె త్రిమూర్తుల రాజు, మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, గరివిడి మండలం నాయకులు పైల బలరాం, సారేపాక సురేష్, బీసీ సెల్ ప్రతినిధి, సొసైటీ ఉపాధ్యక్షుడు దాసరి శివ ప్రసాద్, గుర్ల, మెరకముడిదాం మండలాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన పీడీ



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలోని పెదమానాపురం, ఇంగిలాపల్లి అంగన్వాడి కేంద్రాలను ఐసిడిఎస్ పిడి విమల రాణి శుక్రవారం సందర్శించారు. ముందుగా పిల్లల హాజరు రికార్డులను పరిశీలించారు. పిల్లలకు ఆట పాటలతో కూడిన విద్యాభ్యాసం చేపట్టాలన్నారు. గర్భిణీ బాలింతలకు సకాలంలో ఫీడింగ్ అందించడంతోపాటు, పౌష్టికాహారం వినియోగం, ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలు చేపట్టకుండా తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలన్నారు.

## ఆలయ నిర్మాణానికి కర్రోతు విరాళం



**భోగాపురం, డిసెంబర్ 20: మేజర్ న్యూస్ :** భోగాపురం గ్రామపంచాయతీ మధుర కొల్లి పేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయం నిర్మాణానికి ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు విరాళం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు బంగార్రాజు స్వగృహానికి వెళ్లి చెప్పిన వెంటనే రూ. 20వేలను అందించి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ వనుం కనకమ్మ, కొల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో 9 అర్జీలు..

- అర్జీలు పరిష్కారంలో జాప్యం వద్దు.
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్..



**శ్రీకాకుళం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** దివ్యాంగుల అర్జీల పరిష్కారంలో జాప్యం జరగరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫార్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ గ్రీవెన్స్ లో తొమ్మిది దరఖాస్తులు వచ్చాయని అందులో వికలాంగుల సంక్షేమ శాఖ కు సంబంధించి నాలుగు దరఖాస్తులు, డి. ఆర్ .డి .ఎ. ఒక దరఖాస్తు మరియు సదరం సర్టిఫికెట్ కొరకు నాలుగు దరఖాస్తులు వచ్చినట్లుగా తెలియజేశారు, వికలాంగు సంక్షేమ శాఖలో వచ్చిన నాలుగు దరఖాస్తులలో రెండు దరఖాస్తులు పరిశీలించి సరుబుజ్జి మండలం, సింధు వాడికి చెందిన కరేపాటి రామకృష్ణ తండ్రి ఎర్రయ్యకు మరియు ఎచ్చెర్ల మండలం జర్జాం గ్రామానికి చెందిన జరుగుల్ల రమణ తండ్రి అప్పలసూరికి మూడు చక్రాల వాహనాలను జిల్లా జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో జడ్పి సీఈవో సత్యనారాయణ, వికలాంగుల సంక్షేమ శాఖ ఎ.డి. బి.శైలజ, జిల్లా పంచాయతీ అధికారి కె.బి. సౌజన్య,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలు పారదర్శకంగా నిర్వహించాలి




**మెలియాపుట్టి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనుల పై సామాజిక తనిఖీలు పారదర్శకంగా, జవాబుదారీ తనంగా నిర్వహించాలని డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ హిమగిరి అన్నారు. శుక్రవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు.మండలంలో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు, వేతనాలు మెటీరియల్ రూపంలో రూ.63.73 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ నిధుల ద్వారా పనులు చేపట్టిన రహదారులు, ప్రహరీ గోడలు, ఇతర అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ నిర్వహించామన్నారు. మున్ముందు సామాజిక తనిఖీ పారదర్శకంగా, ప్రజలకు ఉపాధి కూలీలకు జవాబుదారీగా నిర్వహించడానికి అందరు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి, కార్యదర్శి కిషోర్ సర్పంచ్ ప్రతినిధి వాసు ,ఎంపీటీసీ ప్రతినిధి జయముని రావు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణుక్య, మెట్లు సుమ, సుధీర్ ,ఉపాధి వేతన దారులు ,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ చట్టాలపై అవగాహన అవసరం’



**మెలియాపుట్టి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలం కరజాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ చట్టాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తి టీం 4 ఇన్చార్జి గిరిధర్ ఆధ్వర్యంలో టీం సభ్యులు ఇటీవల పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అపరిచితులను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రమాదాలు, మోసాలు జరిగిన వెంటనే శక్తి యాప్ టోల్ ఫ్రీ నంబర్కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగనన్న జన్మదిన వేడుకలను పండుగలా నిర్వహించాలి

### మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్




**నరసన్నపేట, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఈనెల 21వ తేదీన జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మానకృష్ణదాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో కోటి సంతకాల ఉద్యమ ర్యాలీ విజయవంతమైన తరహాలోనే, జనహృదయ నేత జగనన్న పుట్టినరోజు వేడుకలను కూడా కార్యకర్తలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు జగన్ మాత్రమేనని, ఆయన సంచలనాత్మక నిర్ణయాలు, సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి సహా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని, రాష్ట్ర భవిష్యత్తు ఆయన నాయకత్వంపైనే ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. మళ్లీ వైయస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్నది ప్రజల ఆకాంక్ష అని, ఆ లక్ష్య సాధన కోసం ప్రతి కార్యకర్త అకుంఠ దీక్షతో పనిచేయాలని కృష్ణదాస్ పిలుపునిచ్చా రు. జిల్లాలోని ప్రతి వాడవాడలా పార్టీ కుటుంబ సభ్యులందరూ ఏకమై భారీ కేక్ కటింగ్లు, సంబరాలు జరపాలని, అలాగే పేదలకు ఉపయోగపడేలా పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జగనన్నపై ఉన్న అభిమానాన్ని చాటుతూ ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశా నిర్దేశం చేశారు.

# అంతా... సక్రమేనట..!

- ధాన్యం తూకాల్లో మోసాలు లేవు..
- రెవెన్యూ, కొలతల శాఖ అధికారుల నివేదిక



**నరసన్నపేట, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణ పరిసర ప్రాంతాలలోని రైస్ మిల్లల్లో జరుగుతున్న కంప్యూటర్ కాటాల్లో కిరికిరి కథనాలపై స్పందించిన అధికారులు తూతూ మంత్రపు తనిఖీలు నిర్వహించారు. ధాన్యం తూకాలలో ఎటువంటి మాసాలు జరగడంలేదని, నివేదిక తయారుచేసి పై అధికారులకు అందించినట్లు సమాచారం. కళాశీలనే రైతులుగా ఏమార్చి వారితో స్టేట్మెంట్లు తీసుకున్నట్లు సమాచారం. దీని అంతటికీ రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి చక్రం తిప్పుతున్నట్లు స్థానిక రైతులు తెలియజేశారు. రైస్ మిల్లర్లకు అండగా నిలిచి, సహాయం చేసేందుకు కొంత మొత్తంలో ఒప్పందం కుదుర్చుకున్నట్లు రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అన్యాయం చేస్తున్న రైస్ మిల్లర్లకు అధికారులకు సహాయం అందించడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండిన పంటను అమ్మేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులకు తోడు మిల్లర్లు తేమ పేరుతో, కంప్యూటర్ కాటాల్లో కిరికిరిలు పాల్పడుతూ దోపిడీ చేస్తున్న విధానాలపై అధికారులు తమకు న్యాయం చేస్తారని భావించామని, తీరా రైతు మిల్లర్ల కే సహకరిస్తున్నట్లు తెలియడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు, అధికారులు రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ కొలతల శాఖ అధికారుల రూపొందించిన నివేదిక సీఎంఓ కార్యాలయానికి కూడా చేరినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ నివేదికలో అంతా సక్రమమే అని పొందుపరచడం పట్ల రైతులు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. తాహసిల్దార్ కార్యాలయంలో చక్రం తిప్పుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి దీనంతటికీ కారణమని రైతులు భావిస్తున్నారు. మిల్లర్లకు, సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులకు అంతా ఆ అవుట్సోర్సింగ్ ఉద్యోగే అని అంటున్నారు. మిల్లర్ మాయాజాలాన్ని కప్పిపుచ్చి ఉన్నతాధికారులకు ఏ తప్పు జరగలేదని నివేదిక ఇవ్వడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..



# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పై ప్రజా వ్యతిరేకత

- రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే ఇదో ఉద్యమ ఘట్టం
- ఇప్పటికైనా కూటమి సర్కార్ కళ్ళు తెరవాలి
- వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు




**పలాస, డిసెంబర్ 18, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి సర్కార్ పీపీపీ విధానం అంటూ ప్రైవేటు రంగానికి కట్టబెట్టేందుకు తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి కొనసాగించిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని,ఇంత గొప్ప ఉద్యమ పోరాట ఘట్టం ఎక్కడా జరగలేదని,ఇది కూటమి సర్కార్ పై వ్యతిరేకత కనిపిస్తుందని చెప్పడానికి వైఎస్ఆర్సిపి అధినేత,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ ను కలవడానికి వెళ్ళినప్పుడు పార్టీ శ్రేణులతో పాటు భారీగా తరలివచ్చిన ప్రజలు, అభిమానులు బ్రహ్మరథం పట్టారని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఏమిటని వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు అన్నారు. శుక్రవారం ఆయన పలాసలో మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం పీపీపీ పేరుతో చేపట్టిన ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజల నుంచి సేకరించిన కోటి సంతకాల పత్రులను రాష్ట్ర గవర్నర్ కు అందజేయడానికి వెళ్ళినప్పుడు జననేత వైయస్ జగన్ కు జనం నీరాజనం పట్టిన తీరు చూస్తే,కూటమి సర్కార్ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఏమిటో స్పష్టమైంది అన్నారు. పేదవానికి వైద్యంతోపాటు నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి వైద్య విద్యను దూరం చేయటానికి కూటమి సర్కార్ చేస్తున్న ప్రయత్నాన్ని ఈ ఉద్యమం ద్వారా కచ్చితంగా నిలుపుదల ఖాయమన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేర పార్టీ శ్రేణులు నిర్వహించిన కోటి సంతకాల సేకరణకు ప్రజల్లో భారీగా స్పందన లభించింది అని తెలిపారు. విజయవాడలో భారీ ఎత్తున తరలివచ్చిన జన సాగరం చూసి కూటమి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వం లో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం వల్ల భవిష్యత్తులో నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన వైద్య విద్యార్థులకు మరిన్ని మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయన్న సంకల్పంతో నాడు వైయస్ జగన్ సర్కార్ ముందుకు అడుగులు వేయడం జరిగిందన్నారు. మరికొన్ని కళాశాలలు అందుబాటులో రావడానికి కేవలం 5000 కోట్లు అవసరమని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా గాని,రెండు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ,5000 కోట్ల రూపాయలు మెడికల్ కాలేజీల నిర్మాణానికి అవసరమైన, పట్టించుకోకుండా, ప్రైవేటీకరణకు సిద్ధం కావడం కూటమి సర్కార్ వైఫల్యమేనని బమ్మిడి దుర్యోధన రావు విమర్శించారు. కూటమి సర్కార్ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడంలో కూటమి నేతల కుట్ర ఉందని,ఇది ఒక పెద్ద స్కాం అన్నారు. కూటమి సర్కార్ పీపీపీ విధానం నిర్ణయం ఉప సంహరించుకొనే వరకు వైఎస్ఆర్సిపి మెడికల్ కాలేజీలను కాపాడుకునేందుకు రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని బమ్మిడి దుర్యోధనరావు హెచ్చరించారు.

# గీతం లో "లాసా" 13వ అంతర్జాతీయ సమావేశాలు ప్రారంభం




విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా లేబొరేటరీ యానిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) 13వ అంతర్జాతీయ సమావేశాలు శుక్రవారం అయ్యాయి. ఈ సమావేశాలలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన శాంత బయోటెక్ వ్యవస్థాపకుడు డాక్టర్ వరప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఔషధ ఉత్పాదక రంగంలో ప్రపంచంలో భారతదేశం కీలక పాత్ర పోసిస్తోందని నాణ్యతతో కూడిన ఔషధాలు మానవాళికి అందాలంటే నైతిక విలువలు, ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ ఔషధ పరిశోధనలు జరగాలని పేర్కొన్నారు. ఔషధ ప్రయోగాలకు ఉపయోగించే జంతువులకు ప్రత్యామ్నాయ పరిజ్ఞానంపై పరిశోధకులు ద ృష్టిసారించాలని సూచించారు. గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ వీరేంద్రసింగ్ ఛౌహాన్ మాట్లాడుతూ మానవాళికి మేలు చేసే ఔషధాలు అందాలంటే ప్రభుత్వాలతో పాటు పరిశ్రమల సహకారం అవసరమని అలాగే దీరకాలం పట్టే ఔషధ అధ్యయనాలకు ప్రారంభంలో జంతువులపై ప్రయోగాలు కీలకమని పేర్కొన్నారు. ఔషధ ప్రయోగాలకు జంతువులను వినియోగించడంలో ఉన్నత ప్రమాణాలు అనుసరించాలని, జంతువుల ఆరోగ్యం, వాటి జన్యు అధ్యయనం సరిగా ఉంటే ప్రయోగ ఫలితాలు అంత ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. లాసా జాతీయ అధ్యక్షుడు, సిఎస్ఐఆర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయపాల్‌సింగ్ మాట్లాడుతూ ఔషధ పరిశోధనలలో భాగంగా శాస్త్రవేత్తలు జంతువులపై జరిపే పరిశోధనలకు సంబంధించి దేశంలో లేబొరేటరీ ఎనిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) క్రియాశీల పాత్రపోషిస్తోందని, ప్రస్తుతం దేశంలో దాదాపు పద మూడు వందల మంది శాస్త్రవేత్తలు లాసాలో జీవిత సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లాసా వార్షిక సదస్సులను, సమావేశాలను నిర్వహిస్తోందని తద్వారా యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. లాసా ఉపాధ్యక్షుడు డాక్టర్ జె.మహేష్‌కుమార్ మాట్లాడుతూ జంతువులపై జరిపే అధ్యయనాలలో నైతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తూ స్వదేశీ పరిజ్ఞానంతో పరిశోధనలు జరపడానికి నాసా ద్వారా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. సమావేశాల కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ సమావేశాల ద్వారా ఔషధ పరిశోధనలలో ఉపయోగించే జంతువుల ఆరోగ్యం, సంక్షేమం, నైతికత మరియు నియంత్రణ అంశాలు వంటి ముఖ్య విషయాలను ప్రయోగాత్మక లాబొరేటరీ ఎనిమల్ సైన్స్‌లో తాజా మరియు ఆధునిక అభివ ృద్ధులను చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గీతం ప్రొ%--%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిఎస్ఆర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, కార్యదర్శి డాక్టర్ ఆర్.కె.శక్తి దేవన్, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ జి.సుహాసిని, కన్వీనర్లు డాక్టర్ నేమాని హరిశంకర్, డాక్టర్ నితిన్ యాదవ్ సమక్షంలో అంతర్జాతీయ సమావేశాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ తో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సమావేశాలకు దేశ విదేశాలకు చెందిన జంతు శాస్త్రవేత్తలు, ఔషధరంగ నిపుణులు, వెటర్నరీ సైన్స్ పరిశోధకులు మరియు దేశంలోని కేంద్ర పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు మొత్తం ఆరు వందల మందికి పైగా ప్రతినిధులు, వంద మంది వలంటీర్లు పాల్గొన్నారు. ఈ సమావేశాలలో భాగంగా లాసా జీవితకాల సాఫల్య పుస్కారాన్ని తమిళనాడుకు చెందిన వెటర్నరీ పాథాలజిస్ట్ ప్రొఫెసర్ సి.బాలచంద్రన్‌కు అందజేశారు అలాగే ఉత్తమ పరిశోధకులుగా డాక్టర్ ముత్తుకుమార్, డాక్టర్ మహేష్‌సహరీలకు అవార్డులను అందజేశారు.

# పిడిఎస్ఓ రాష్ట్ర సెమినార్‌ను విజయవంతం చేయండి



విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: వైద్య విద్య ప్రైవేటీకరణ సమాజంపై దాని ప్రభావం అనే అంశంపై విజయవాడలో జరిగే రాష్ట్ర సెమినార్ ను విజయవంతం చేయాలని కోరుతూ. ఆంధ్ర యూనివర్సిటీ ప్రధాన ముఖ ద్వారం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షుడు పి.విశ్వనాథ్ మాట్లాడుతూ, "ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 17 కొత్త వైద్య కళాశాలలలో పదింటిని పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) పద్ధతిలో నిర్వహించాలని ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కళాశాలలను 33 సంవత్సరాల లీజుకు ప్రైవేటు సంస్థలకు ఇవ్వబోతున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ కోటాను 50 శాతం తగ్గించి, 50 శాతం సీట్లను మార్కెట్ రేట్లతో అమ్మకానికి పెట్టారు. గత ప్రభుత్వం నాబార్డ్ నిధులతో 8500 కోట్లతో 17 కళాశాలల నిర్మాణాన్ని ప్రారంభించింది. అందులో ఐదు కళాశాలలు మాత్రమే ప్రారంభమయ్యాయి. అయితే జీవో 107, 108 ద్వారా సెల్ఫ్-ఫైనాన్స్ కోటాను ప్రవేశపెట్టి, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే విధానాలు చేపట్టింది. యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ ఈ జీవోలను వంద రోజుల్లో రద్దు చేసి, వంద శాతం సీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలను తుంగలో తొక్కి, ప్రజాధనంతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు యాజమాన్యానికి అప్పగించేందుకు పూనుకుంది. దీని వల్ల ప్రభుత్వ కళాశాలలో కేవలం 5 లక్షలతో పూర్తయ్యే కోర్సుకు 27.5 లక్షల నుండి 150 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఈ పిపిపి మోడల్ విస్తరిస్తే అన్ని ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 21, 2025 తేదీన విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో "వైద్య విద్య ప్రైవేటీకరణ – సమాజంపై దాని ప్రభావం" అనే అంశంపై పిడిఎస్ఓ రాష్ట్ర సెమినార్‌ను నిర్వహిస్తుంది. ఈ సెమినార్ కు విద్యార్థులు, మేధావులు, ప్రజాతంత్ర వాదులు, సామాజిక బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పి.డి.ఎస్.ఓ పిలుపునిస్తుందని" అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి వి. లక్ష్మి, సహాయ కార్యదర్శి జానకి,వర్ధన్, శ్రీరామ్, అక్షయ్, సాయి హేమంత్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ప్రయోజనానికి కొత్త చట్టాలు దోహదం



విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: గీతం సదస్సులో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ భారత ప్రభుత్వం ఇప్పటివరకు అమలులో ఉన్న కార్మిక చట్టాలను నాలుగు సమగ్ర కార్మిక కోడ్‌లుగా ఏకీకృతం చేసిందని దీని లక్ష్యం చట్టాల అనుకరణను సులభతరం చేయడం, కార్మిక సంక్షేమాన్ని మెరుగుపరచడం మరియు పారిశ్రామిక సౌకర్యాన్ని ప్రోత్సహించడం అని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఎమ్.సునీత పేర్కొన్నారు. నూతన కార్మిక చట్టాలపై గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో శుక్రవారం తేది: 19%--12--%2025న నిర్వహించిన ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేతనాల కోడ్ ద్వారా వ్యవస్థీక ృత మరియు అసంఘటిత రంగాలన్నింటికీ వర్తించే జాతీయ కనీస వేతనాన్ని ప్రవేశపెట్టడం ద్వారా సమగ్ర వేతన కవరేజ్ మరియు సకాలంలో వేతనాల చెల్లింపు జరిగే విధంగా నూతన కార్మిక చట్టాలు ప్రయోజనం కలిగిస్తాయన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ట్రేడ్ యూనియన్ల, కార్మిక వివాదాలను పరిష్కారం, ఉద్యోగాల నుంచి తొలగింపు, రిట్రెంచ్మెంట్ మరియు సంస్థల మూసివేతకు సంబంధించిన నిబంధనలను సరళీకరించారని తెలిపారు. షోషల్ సెక్యూరిటి కోడ్ ద్వారా అసంఘటిత రంగంలోని కార్మికులు, గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ కార్మికుల వివరాలను డిజిటల్ నమోదుచేయడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలు, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, భీమా మరియు ప్రసూతి ప్రయోజనాలను వర్తింపు చేయడం జరుగుతుందన్నారు. కొత్త కార్మిక చట్టం కార్మికుల భద్రత ప్రమాణాలు, పనిగంటలు, పనివాతావరణం, సెలవు వంటి అంశాలపై ద ృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. నూతన కార్మిక చట్టాల ద్వారా ఉత్పాదకతను పెంచుతూ కార్మికుల భద్రత, సంక్షేమం ద్వారా ఆర్థిక ప్రగతిలో వారిని భాగస్వామ్యలను చేయడం జరుగుతుందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు మాట్లాడుతూ అధిక శాతం మంది కార్మికులకు వారికోసం ఉన్న చట్టాల పై, హక్కులపై సరైన అవగాహన లేకపోవడం వారికి పరోక్షంగా నష్టం కలిగిస్తుందన్నారు. నూతన కార్మిక చట్టాల ద్వారా సంఘటిత, అసంఘటిత రంగాలలోని కార్మికులకు ముఖ్యంగా గిగ్ వర్కర్లకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ వి.ఎస్. వెంకటరావు, వి.వి. సంత్యనారాయణ రచించిన జాతీయ పెన్షన్ విధానం అనే గ్రంధాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పెన్షన్ సంస్కరణలపై ప్రసంగించారు. కార్యక్రమానికి డాక్టర్ రాధారఘురామ పాత్రుని సంధానకర్తగా వ్యవహరించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.లబ్జనిహార్, డాక్టర్ బిజయ్‌కుమార్, డాక్టర్ ప్రతిమాలతో పాటు పెద్దసంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### ఫుట్ బాల్ జట్టు ప్రతిభ సాదించి

# ఏయూకి మంచి పేరు తేవాలి

### - డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్



విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: ఆంధ్రాయూనివర్శిటీ ఫుట్ బాల్ జట్టు ప్రతిభ సాధించి ఆంధ్రాయూనివర్శిటీకి మంచి పేరు తీసుకురావాలని ఏ యూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. ఏయూ ఇంటర్ యూనివర్శిటీ. పోటీలకు ఫుట్ బాల్ ఏయూ జట్టు ప్రయాణం అవుతున్న నేపధ్యంలో క్రీడాకారులకు పలు సూచనలు చేసారు. సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైన ఫుట్ బాల్ క్రీడాకారులను అభినందించారు. ఈనెల 24 నుంచి 31 వరకు కాలికట్ యూనివర్శిటీలో సౌత్ ఇండియా యూనివర్శిటీ ఫుట్బాల్ పోటీలు జరుగుతున్నాయిని. ఈపోటీల్లో పాల్గొనేందుకు ఏయూ ఫుట్ బాల్ శుక్రవారం ప్రయాణం అవుతుందన్నారు. ఏయూ డిపార్టెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఆచార్య ఎ. పల్లవి, డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మణరెడ్డి, ఫుట్బాల్ జట్టు కోచ్ వై. నరేష్, ఫుట్బాల్ జట్టు కెప్టెన్ బి. నవీన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఏపీఈపీడీసీఎల్‌లో క్రిస్మస్ సంబరాలు



విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్)లో క్రిస్మస్ వేడుకలు శు క్రవారం ఘనంగా నిర్వహించారు. పవర్ ఎంప్లాయిస్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో 'ప్రీ క్రిస్మస్ సెలబ్రేషన్స్' పేరుతో కార్పొరేట్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ పాల్గొని కేక్ కట్ చేసి, ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యేసు క్రీస్తు అందించిన ప్రేమ, శాంతి, సేవ సందేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు క్రిస్మస్ గీతాలను ఆలపించి సందడిగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, ఎస్.హరిబాబు, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. వి. రామకృష్ణ ప్రసాద్, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎస్.రాజాబాబు, వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, బి.అశోక్ కుమార్, ఎల్.మహేంద్రనాథ్, ఎల్.దైవప్రసాద్, పి.వెంకటేశ్వరరావు, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం..

### డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ

సిరిపురం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: బాల్య వివాహ ముక్తభారత్, స్టేట్ యాక్షన్ చైల్డ్ లేబర్, శిశు సంక్షేమ శాఖ మరియు విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్కే బీచ్,పూర్ణ మార్కెట్, ఎంవిపి కాలనీ తదితర ప్రాంతాల్లో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు ర్యాలీగా వెళ్ళి వివిధ షాపుల్ని తనిఖీ చేసారు. ఆయా షాపుల్లో ఉన్న చైల్డ్ లేబర్ ని గుర్తించి వాళ్ళ తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇప్పించారు. చిన్న వయస్సులో పిల్లలకు పెళ్లిళ్లు జరగడం వలన జరిగే అనర్ధాలను కూడా తల్లిదండ్రులకు వివరించారు. 18 సంవత్సరాల లోపు యువతీ యువకులకు వివాహం జరిపితే వచ్చే సామాజిక అనర్ధాలు, రక్తహీనత, ఆరోగ్యం క్షీణించడం త్వరగా ముసలితనం రావడం తదితర అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడతా యన్నారు. అలాగే బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ తరఫున బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పిల్లలతో ప్రతిజ్ఞ పిల్లలతో చేయించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ పారా లీగల్ వాలంటీర్స్ పేర్ల భాస్కరరావు, అబ్దుల్ మునీర్, భవాని, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎస్పీలు



**కసింకోట, డిసెంబరు 19, మేజర్‌న్యూస్:** కసింకోట మండలం తాళ్లపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పి తుహిన్ సిన్హా పరిశీలించారు. హెలిపాడ్, క్యాడరు సమావేశం, ప్రధాన వేదిక, అంబేద్కర్ గురుకులం, సంపద సృష్టి కేంద్రాల వద్ద వేదిక, బందోబస్తు, సౌండ్ సిస్టం, తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు అమ్మితే కేసులు నమోదు చేస్తాం

**- అనకాపల్లి రైల్వే స్టేషన్లో 4 కేసులు నమోదు**

**- జిల్లా అధికారి, అసిస్టెంట్ కంట్రోలర్ రామచంద్రయ్య**



**అనకాపల్లి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** లీగల్ మెట్రాలజీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు జాతీయ వినియోగదారులు దినోత్సవం పురస్కరించుకొని వారోత్సవాల్లో భాగంగా అనకాపల్లి రైల్వే స్టేషన్ నందు కూల్ డ్రింక్స్, ఇతర తినుబండారాలను అధికంగా విక్రయించుచున్న, ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు విక్రయించుచున్న వ్యాపారస్తులపై శుక్రవారం నాలుగు కేసులు నమోదు చేయడమైనదని జిల్లా అధికారి, అసిస్టెంట్ కంట్రోలర్ బి రామచంద్రయ్య అన్నారు. అనంతరం వారికి అధిక ధరలకు విక్రయంపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని హెచ్చరించి అవగాహన కల్పించడం అయినదని, అనకాపల్లి బస్టాండ్ లో డిపో మేనేజర్, ఇతర సిబ్బందితో కలిసి ప్రయాణికులకు తూనికలు, కొలతల చట్టం 2009, నిబంధనలు పై అవగాహన కల్పించడమైనదన్నారు. రైల్వే స్టేషన్ లో తరచూ ఫిర్యాదులు వస్తుండడంతో ఈ తనిఖీలను నిర్వహించి పది నుంచి 20 రూపాయల వరకు అధిక ధరలకు అమ్ముతున్నట్లు గుర్తించామని, వీటిపై తగిన చర్యలు రాబోవు దినముల్లో కఠినంగా ఉంటాయని దుకాణదారులకు హెచ్చరించామన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఇన్స్పెక్టర్ వి.రామారావు, నర్సీపట్నం ఇన్స్పెక్టర్ డి.అనురాధ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ప్రాంతాలను పరిశీలించిన హోం మంత్రి అనిత

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం అనకాపల్లి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, అనకాపల్లి జిల్లా తాళ్లపాలెం పంచాయతీలో నిర్వహించనున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లతో పాటు ముఖ్యమంత్రి పాల్గొనే సభావేదిక, కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను హోం మంత్రి పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీతో పాటు పలువురు పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసేందుకు సిద్ధపడుతున్న ఎం.వి.ఆర్

**- రాజకీయ నాయకులకు దీటుగా ఎన్నో సేవా కార్యక్రమాలు**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** మానవ సేవే మాధవ సేవ అనేదానికి నిత్యం కట్టుబడి ఉండే ప్రజా మనిషి ముత్యాల వెంకటేశ్వరరావు(ఎం వి ఆర్) మాత్రమేనని అనడంలో ఎటువంటి సందేహం లేదనే చెప్పవచ్చు. తనని నమ్ముకున్న వారి అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అరితపిస్తూ. ప్రజల కష్టాలనే..తన కష్టాలుగా భావించి, వారందరి అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్న శ్రామికుడు ఎంవిఆర్ మాత్రమేననేది జిల్లావాసుల అభిప్రాయం. తనకు ఉన్నదాంట్లో అత్యధిక శాతం ప్రజల అవసరాలకు, వారి బాగోగులకోసం ఖర్చు చేస్తూ జిల్లాలోని అందరి దగ్గర మన్ననలు పొందుతూ, ముందుకు సాగుతున్నారు.ఇలాంటి వ్యక్తి రాజకీయాలలోకి అడుగుపెట్టి ప్రజాసేవ చేయాలని పలు రాజకీయ పార్టీలు పిలుపునిస్తున్నప్పటికీ , జిల్లావాసుల అభీష్టం కోసం ఎదురు చూస్తున్నందుకు ఎంవిఆర్ పై ఎనలేని ప్రేమాభిమానాలు పెరిగాయనడంలో ఎటువంటి సందేహం లేదు. తన శ్రేయస్సు కన్నా, ప్రజల శ్రేయస్సు కోసమే నిత్యం పరితపించే గుణం ఆయన సొంతం. ఇలాంటి వ్యక్తిత్వం కలిగిన నాయకుని అడుగుజాడల్లో నడిచేందుకు జిల్లా నలుమూలల నుంచి ఎంతో మంది సిద్ధంగా ఉన్నారంటూ. అయన అనుచరులు చెపుతున్నారు. ఎం వి ఆర్ ఒక అడుగు ముందుకు వేస్తే, ఆయన వెనుక లక్షల అడుగులు వేసేందుకు, ఎందరో ఎదురు చూస్తున్నారని ఆయన శ్రేయోభిలాషులు అభిప్రాయపడుతున్నారు. మా కష్టనష్టాలలో.. వెన్నుదన్నుగా ఉంటున్న సైనికుడు.. ఎం వి ఆర్ అని ఎందరో అభిప్రాయపడుతున్నారు. నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం 18 దేశాలలో పరిశ్రమలు స్థాపించేందుకు సన్నద్ధమవుతున్న సేవా పరుడు ఎం.వి.ఆర్. అన్ని ప్రాంతాలకు, మతాలకు, జాతులకు అండదండగా నిలుస్తున్న ఏకైక వ్యక్తి ఎం.వి.ఆర్. ఇటువంటి గుణగణాలను కలిగిన వ్యక్తి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసేందుకు వస్తున్నారని అభిప్రాయంతోనే జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చూడాలి... ఎప్పుడు.... వస్తారో ప్రత్యక్ష రాజకీయాల్లోకి.

## నేడు తాళ్లపాలెంలో ముఖ్యమంత్రి సభ కారణంగా ట్రాఫిక్ మళ్లింపు

**- ప్రజలు సహకరించవలసిందిగా కోరిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్**



నర్సీపట్నం డిసెంబర్ 19 మేజర్ న్యూస్: తేదీ 20.12.2025 న నర్సీపట్నం టౌన్ పరిధిలోని రహదారుల గుండా ప్రయాణించే వాహనదారులకు మరియు ప్రయాణికులకు తెలియజేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కార్యక్రమం అనకాపల్లి జిల్లా, తాళ్లపాలెం లో నిర్వహించబడనున్న సందర్భంగా, ప్రజల భద్రత మరియు వాహనాల సాఫీగా రాకపోకల నిమిత్తం ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు చేయడం జరిగినది. జరిగిందని నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ తెలిపారు. అనకాపల్లి / విశాఖపట్నం వైపు వెళ్లే వాహనదారులు మరియు ప్రయాణికులు, పెదబొడ్డేపల్లి జంక్షన్ నుండి చోడవరం రోడ్ ద్వారా మళ్లించబడును. అలాగే యలమంచిలి మరియు నక్కపల్లి వైపు వెళ్లే వాహనదారులు మరియు ప్రయాణికులు, పెదబొడ్డేపల్లి జంక్షన్ నుండి కోటవురట్ల రోడ్ ద్వారా వెళ్లవలసిందిగా తెలియజేయబడినది. ఈ ట్రాఫిక్ మళ్లింపు తేదీ 20.12.2025 ఉదయం 09.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు లేదా కార్యక్రమం ముగిసే వరకు అమలులో ఉంటుంది. ప్రజలు మరియు వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించి సహకరించవలసిందిగా నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ విజ్ఞప్తి చేశారు.

## నాగులపల్లి సహకార సంఘం సభ్య రైతు లకు అవగాహన సదస్సు



**మునగపాక, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలో తోటాడ గ్రామంలో గల నాగులపల్లి సహకార సంఘం యొక్కబహుళ ప్రయోజన సేవా కేంద్రం వద్ద సంఘ చైర్ పర్సన్ ఎల్లపు వెంకట భాస్కర్ రావు అధ్యక్షతన రైతు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు ఈ సదస్సులో భాస్కర్ రావు మాట్లాడుతూ మన స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ప్రోత్సాహంతో మన సహకార సంఘం ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (రైతు ఉత్పత్తి కేంద్రం) మంజూర అయ్యి సభ్యులు గ్రూపులుగా ఏర్పడి వారి ఉత్పత్తులను సదర్ కేంద్రం ద్వారా మార్కెటింగ్ చేయించి సభ్యులకు లాభాలు అందించి, తోటాడ గ్రామంలో రైతుల వ్యవసాయ దినుసులు నిలువ చేసుకొని నిమిత్తం 45 లక్షల రూపాయలతో నిర్మించిన బహుళ ప్రయోజన సేవా కేంద్రం ను ఉపయోగించుకోవలసిందిగా కోరారు. కానీ సదరు సమావేశంలో సభ్యులందరికీ ఉపయోగకరంగా రైస్ మిల్లు లేదా కళ్యాణమండపం లకు ఉపయోగించు కోవాలని సమావేశం లో పెద్దలు కోరి యున్నారు. సదరి విషయమై ఉన్నతాధికారుల అనుమతి మేరకు ఉపయోగల్లోకి తెస్తామని సమావేశంలో చైర్మన్ తెలిపిరి. సదా సమావేశంలో ఇటీవల చైర్మన్గా నింపబడిన పాలక సభ్యులనుసన్మానించారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు తోటాడ దొడ్డి కోటేశ్వరరావు, బి శెట్టి గంగప్పలనాయుడు, కాలవ నీటి సంఘం అధ్యక్షులు జె కె నాయుడు,, ఎంపీటీసీ సభ్యులు మద్దాల వీరు నాయుడు , కాంద్రేగుల వెంకటలక్ష్మి, పెద్దలు కోయిలాడు వెంకట్, ఆళ్ళ మహేశ్వరరావు, బుద్ధ రమేష్, రాపేటి పరమేష్ ,బాలాజీ, గంగాజీ,, ఆళ్ల వెంకటేష్,, బుద్ధ రాము,, దాడి జగన్నాథరావు దొడ్డి కృష్ణమూర్తి,, మల్ల వెంకటరెడ్డి నాయుడు, డైరెక్టర్స్ సుందరపు శ్రీనివాసరావు, పంతం సత్య పార్వతి జగదీష్, సంఘ సీఈవో మల్ల చంద్ర స్వామి నాయుడు,భారీ స్థాయిలో ఐదు గ్రామాల నుంచి చేసిన సభ్యులు పాల్గొన్నారు.




## అందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** అర్హత కలిగిన యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు రాధా కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో సమీక్షించారు. ఈ సందరరేగా పోలింగ్ బూత్‌ల్లో ఓట్లు చేర్పులు, మార్పులకు బిఎల్‌వోలు రాజకీయ పక్షాలు సహకరించా లని కోరారు. అలాగే 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి, పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూదేవీ, జనసేన నాయకులు డొంపాక సాయి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం

### ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి
### సర్పంచ్ సింహాచలమమ్మ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే



**గరుగుబిల్లి, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈమేరకు ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహా చలమమ్మ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేం దుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ దోమల వ్యాప్తికి నీటి నిల్వలు ప్రధాన కారణమని ఈ మేరకు ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమమ్మ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశు ధ్యం మెరుగుపరచడం జరుగుతుం దని తెలిపారు.పంచాయతీలోని పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ ,ఫినాయిల్ వేయించ డం జరుగుతుందన్నారు.ఈకార్యక్ర మంలో డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు, మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు,రావి వలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్ఈఓ ఎస్ ఎస్ ప్రకాష్ , హెల్త్ అసిస్టెంట్ గుంట్రెడ్డి సురేష్ కుమార్,గ్రామ పంచాయతీ కార్య దర్శి అడ్డూరి లలితకుమారి, గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఆవాల రామకృష్ణ పాల్గొన్నారు.

## యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలి



**సీతానగరం డిసెంబర్ 19 మేజర్ న్యూస్ :** డిసెంబర్ 24 తేదీన పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండల కేంద్రంలో జరుగు యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని సీతానగరం మండల ఉపాధ్యాయులకు యుటిఎఫ్ మండల శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మండల యూటీఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మర్రాపు గోవిందరావు, బొత్స ప్రసాదరావు మండల కేంద్రంలో ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 24వ తేదీన కురుపాంలో యుటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కౌన్సిల్ సమావేశాలలో ప్రస్తుత విద్యారంగ సమస్యలపై విస్తృత చర్చ జరుగుతుందని విద్యారంగానికి సంబంధించి పలు తీర్మానాలను ఆమోదిస్తారని తదుపరి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరుగుతుందని కావున ఈ కార్యక్రమంకు మండల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని పరిశీలించిన కేంద్ర బృందం



**పాచిపెంట,డిసెంబర్19, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం జాతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా "జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం అమల తీరును పరిశీలన కొరకు కేంద్రం నుంచి పాపు లేషన్ రీసెర్చ్ సెంటర్ టీమ్ సభ్యులు డాక్టర్ రమణ యడ్ల మరియు డాక్టర్ చీపురుపల్లి పాదాలు పార్వతీపురం మన్యం జిల్లాలో గత మూడు రోజులుగా పర్యటిస్తున్నారు. పర్యటనలో బాగంగా జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు తో కలిసి శుక్రవారం జిల్లాలో పాచిపెంట పి.హెచ్.సి, అంగన్వాడీ కేంద్రం, కూర్మరాజుపేట హెల్త్&వెల్నెస్ కేంద్రం లను సందర్శించారు. ముందుగా వైద్యులు,సిబ్బందితో సమీక్షించి మానసిక ఆరోగ్య కార్యక్రమాలు, అందుతున్నటువంటి మానసిక వైద్య సేవలు మరియు సిబ్బంది పనితీరును గురించి తెలుసుకుని రికార్డులు పరిశీలించారు. "డిస్టిక్ మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ ద్వారా అందుతున్న మానసిక వైద్య సేవలు గురించి వివిధ అంశాలపై సమీక్షించారు. పాఠశాలల్లో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. కేంద్రంలో వివిధ విభాగాలను తనిఖీ చేశారు.ఆరోగ్య సూత్రాలకు సంబంధించి గోడ పత్రికలు,ఐఈసి పరిశీలించారు. మందుల లభ్యతపై తనిఖీ చేశారు.అంగన్వాడీ కేంద్రంలో సేవలపై పరిశీలించారు. కూర్మరాజుపేటలో గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై తెలుసుకున్నారు.మెంటల్ హెల్త్ డిజార్డర్ తో ఉన్న వారి గృహ సందర్శన చేసి చికిత్సా వివరాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపధ్యంలో మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకత ఉందని,మానసిక ఆరోగ్య సమస్యలతో ఉన్న వారిని సకాలంలో గుర్తించి తగు చికిత్సా,పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, వైద్యాధికారి ఎం. రవిచంద్ర, సిహెచ్ఓ టి.జమ్మి, సైకియాట్రిక్ సోషల్ వర్కర్ కృష్ణారావు, హెల్త్ వెల్నెస్ కేంద్రం వైద్య సిబ్బంది పూజా పట్నాయక్,పి. దేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్యమేవజాయతే కార్యక్రమం




**పార్వతీపురం, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** పార్వతిపురం కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం ఇన్చార్జి బత్తిన మోహన్ మరియు ముఖ్య కార్యకర్తల ఆధ్వర్యంలో సత్యమేవ జయతే కార్యక్రమం పార్వతీపురం బెలగాం రైల్వే స్టేషన్ వద్ద సత్యమేవ జయతే నినాదాలతో.... కాంగ్రెస్ పార్టీ విజయం ... రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి... వైఎస్ షర్మిల రెడ్డిగారి నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో.... సత్యమేవ జయతే కార్యక్రమాన్ని నిర్వహించారు భారత సర్వోన్నత న్యాయస్థానం రాహుల్ గాంధీ గారిని సోనియా గాంధీని నిర్దోషులుగా ప్రకటించి కేసును కొట్టివేయడం హర్షం నియమని తెలిపారు ఇది కాంగ్రెస్ పార్టీ విజయమని రాహుల్ గాంధీ నిజాయితీకి నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీల్లా గౌరీ శంకర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌక్కాపు వెంకటరమణ నియోజకవర్గం ఓబిసి అధ్యక్షులు శిరసపల్లి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్ల సింగ్ రవికుమార్, బంకపల్లి ఉమామహేశ్వరరావు, బొంత వెంకటేశ్వరరావు, రావుపల్లి సంసోన్, యూత్ కాంగ్రెస్ విభాగం రాయల రాంబాబు, బోనెల చంటి బలగ వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంటి పేట రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం రైతుల ఆందోళన



**సీతానగరం డిసెంబర్ 19 మేజర్ న్యూస్ :** మండలం లో అంటి పేట రైతు సేవా కేంద్రం వద్ద అంటి పేట, వెంకటాపురం, కాసయ్యపేట గ్రామాలకు చెందిన ధాన్యం రైతులు గత నాలుగు రోజులుగా అంటి పేటలో గల గౌడౌన్ వద్ద 4 లారీలను మిల్లులకు పంపకుండా నిలిపివేశారని, మిల్లర్లను, అధికారులను అడిగితే బీజీలు అయిపోయాయి, అని సమాధానం చెబుతున్నారని, తీరా మిల్లు వరకు చేరితే అదనంగా రైతుల వద్ద 10 కేజీల వరకు దోపిడీ చేస్తున్నారని, ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాస్థాయి అధికారులు రైతులు పండించే ధాన్యాన్ని 24 గంటల్లో సరఫరా చేసి రైతుల ఖాతాల్లో సొమ్మును జమ చేస్తున్నామని అధికారులుచెప్తున్నప్పటికీ ఆచరణలో ఎక్కడా కూడా అలా జరగడం లేదు, మా సమస్య పరిష్కారమయ్యేంతవరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని రైతులు భీష్మించుకు కూర్చున్నారు, ఒకానొక దశలో రోడ్డును దిగ్బంధం చేస్తామని రైతులు తెలిపారు. అక్కడే ఉన్న మండల తాహాశిల్దార్ ప్రసన్న కుమార్, వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ సబ్ కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి మార్గం చూపారు. సబ్ కలెక్టర్ రైతు నాయకులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే నిలిచి పోయిన నాలుగు లారీలను గరుగుబిల్లి రైస్ మిల్లుకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంటు దాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లాస్థాయి అధికారులు చెప్పిన దానికి రైతులకు జరుగుతున్న అన్యాయానికి మధ్య చాలా వ్యత్యాసం వుంది, నిజంగా రైతులపై చిత్తశుద్ధి ఉంటే రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న మిల్లుల లైసెన్సులను రద్దు చేయాలని, రైతుల వద్ద నుండి మెల్లర్లు చేస్తున్న (ప్రతి బస్తాకు 10 కేజీల) దోపిడీని అరికట్టాలన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పు దుర్మార్గమైన చర్య

**– వైఎస్ఆర్ సిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధి దవళ లక్ష్మణరావు**



**నెల్లిమర్ల, డిసెంబరు 19, మేజర్ న్యూస్ :** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరు మార్పు దుర్మార్గమైన చర్య అని వైఎస్ ఆర్‌సిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధి దవళ లక్ష్మణరావు అన్నారు. నెల్లిమర్లలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు ఉంటున్నాయని విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు "వికసిత్ భారత్–జి రామ్ జి" అనే పేరును పెట్టడం గాంధీని అవమానించడమేనని అన్నారు. ఇది కూటమి ప్రభుత్వం గాంధీకి ఇస్తున్న గౌరవమా? అని ప్రశ్నించారు. గ్రామీణ ఉపాధి హక్కు అనే పేరునే తొలగించడం సిగ్గుచేటని, ఇది పేదలపై, కార్మిక వర్గాలపై బీజేపీ కూటమి ప్రభుత్వం చేస్తున్న సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. కార్మిక చట్టాలను పూర్తిగా విస్మరిస్తూ, కార్మికుల జీవితాలను విఛిన్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఎంపీలు పార్లమెంట్లో ఈ నిర్ణయంపై ప్రశ్నించారని, కానీ టిడిపి ఎంపీలు పేదల పక్షాన నిలబడలేదని ఆరోపించారు. ప్రతి వారం జోలు పట్టుకొని చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి వందల కోట్లు తెస్తున్నారని చెబుతున్నా, గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు.

**జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు**

## నెల్లిమర్ల క్రీడాకారులు ఎంపిక



**నెల్లిమర్ల, డిసెంబరు 18, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు నెల్లిమర్లకు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనట్లు నెల్లిమర్ల రిక్రియేషన్ ఫుట్ బాల్ క్లబ్ సభ్యులు కె. సురేష్, మజ్జి నాని తెలిపారు. ఈనెల 22 నుంచి కేరళ రాష్ట్రంలో నిర్వహించనున్న ఆంధ్ర యూనివర్సిటీ జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు బి.రామకృష్ణ, బి.వరుణ్‌లు ఎంపికైనట్లు వారు తెలిపారు. అలాగే అనంతపురం జిల్లాలో నిర్వహించనున్న జాతీయస్థాయి సంతోష్ ట్రోపికి ఆంధ్రప్రదేశ్ జట్టుకు డి.ప్రదీప్ కుమార్ ఎంపికైనట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి జట్టులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలలో కూడా మంచి ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని కోల చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

**ఈనెల 21న జరుగు పల్స్ పోలియో**

## కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**తెర్లాం డిసెంబరు 19 మేజర్ న్యూస్ :** ఈనెల 21న జరుగు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పెద్దింటి వంశీ డాక్టర్ రెడ్డి స్వాతి ఒక ప్రకటనలో కోరారు. శుక్రవారం అందుకు సంబంధించి స్థానిక గ్రామంలో విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ తెర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల 0–5 వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్టు ఆమె తెలిపారు .పీహెచ్ పరిధిలో 19 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అదనంగా తెర్లాం బస్ కాంప్లెక్స్ ట్రాన్సిట్ బూతు ఏర్పాటు చేసి మొబైల్ వాహనం ద్వారా 3047 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. అలాగే రెండో రోజు మూడవరోజు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి మిగిలిన వారికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అందుకు గ్రామాల్లో ఉన్న పిల్లలు గల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందరరేగా ఆమెతోపాటు డాక్టర్ పెద్దింటి వంశీ సిహెచ్ఓ బి భాస్కరరావు వైద్య సిబ్బంది ఏఏ నెంబర్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మ నాయుడుకు మాతృవియోగం

**– పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బేబీ నాయన**







**బాడంగి, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** బుడా ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే శ్రీ తెంటు లక్ష్మ నాయుడు గారికి మాత ృవియోగం కలిగింది. ఆయన మాత ృమూర్తి, స్వర్గీయ శ్రీ తెంటు జయప్రకాష్ గారి సతీమణి తెంటు సత్యవతమ్మ గారు పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న గౌరవ శాసనసభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) శుక్రవారం ఉదయం ముగడ గ్రామానికి చేరుకుని, శ్రీమతి తెంటు సత్యవతమ్మ గారి పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా శ్రీ తెంటు లక్ష్మ నాయుడుకి ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి అండగా నిలిచారు. అలాగే, చివరిచూపు కోసం వచ్చిన బంధుమిత్రులను నాయకులను ప్రజలను ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే బేబీ నాయన గారు పలకరించి పరామర్శించారు. శ్రీమతి తెంటు సత్యవతమ్మ గారి అంత్యక్రియలు తెంటు జయప్రకాష్ ఘాట్ సమీపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ, జిల్లా స్థాయి నాయకులతో పాటు రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, తెంటు కుటుంబ అభిమానులు, బంధువులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సత్యవతమ్మ గారికి ఘన నివాళులు అర్పించారు.

## ఆర్టీసీ గ్యారేజ్ లో క్రిస్ మస్ వేడుకలు





**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 19: మేజర్ న్యూస్ :** విజయనగరం ఆర్టీసీ గ్యారేజ్ ఆవరణలో క్రిస్టమస్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎన్ఎంయుఎ జిల్లా కార్యదర్శి పి జి రాఫెల్ మాట్లాడుతూ క్రిస్టమస్ ఐక్యతకు చిహ్నమని, దేశంలో అనేక మతాలు ,కులాల ఐక్యతతో ఆర్టీసీలో కూడా చిన్న ఉద్యోగి మొదలు జిల్లా అధికారి వరకు ఐక్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. అయితే చిన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతోపాటు స్త్రీ శక్తి పథకం అమలు తర్వాత వచ్చిన ఇబ్బందులను తొలగించాలని కోరారు. జిల్లా ప్రజా రవాణాధికారి వరలక్ష్మి మాట్లాడుతూ కార్మికులు ఐక్యతతో పనిచేసి జిల్లాను అభివ ృద్ధి పథంలో నడిపించాలని, వివాదాలకు తావు లేకుండా ముందుకు ప్రయత్నించాలని కోరారు .అలాగే శనివారం నుంచి ప్రారంభమయ్యే డోర్ డెలివరీ మాసరోత్సవ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఉద్యోగి తనవంతుగా విజయవంతం చేసి జిల్లాను అభివ ృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ సుమిత్ర , యూనియన్ ప్రతినిధులు చౌక శ్రీనివాసరావు, ఏ రమేష్, ఎల్ డి ప్రసాద్, ఎంఎస్ రాజు, డిపో ఎంఎఫ్ ఎంకేమ్ రాజు, సెక్యూరిటీ సిబ్బంది ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుమ్మికాపల్లి పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**కొత్తవలస డిసెంబర్ 19 మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వియ్యంపేట పరిధిలో గల తుమ్మికాపల్లి పంచాయతీలో తుమ్మికాపల్లి, తుమ్మికాపల్లి గేట్, సీతంపేట లో రోడ్ల పై చెత్తా, చెదారం, కాలువలు డ్రైనేజ్ పూడికలు తీస్తున్నట్లు సర్పంచ్ విరోతి కొండలరావు, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు గ్రామాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి గ్రామాల్లో పంచాయతీ గ్రీన్ అంబాసిడర్లు వచ్చినపుడు అందజేయాలని తెలిపారు. ఎవరి ఇంటి ముందు వారు కాలువల్లో చెత్త, చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా, చూడాలని, టైర్లు, కొబ్బరిబోండాలు ప్లాస్టిక్ డబ్బాలు లేకుండా ప్రతీ వారం ఫ్రై డే డ్రై డే పాటించాలని తెలిపారు. దోమలు వృద్ధి చెందకుండా దోమలు నిర్మూలన కి ఏబేట్ దోమలు మందు స్ప్రే చేస్తామని హెల్త్ అసిస్టెంట్ సత్యారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏమ్ ఎల్. హెచ్. పి. కామేశ్వరి, ఏ. ఎన్. ఏం. గౌరీ, ఆశ వర్కర్స్ దత్తి లక్ష్మి, జగదీశ్వరి, విజయలక్ష్మి, పంచాయతీ సిబ్బంది,శానిటేషన్ వర్కర్స్ పాల్గొన్నారు

## ప్రతీ రైతు ఈ– పంట నమోదు చేయాలి



**రామభద్రపురం, డిసెంబరు 19(మేజర్ న్యూస్) :** రబీ సీజన్కు సంబంధించి రైతులంతా ఈ– పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. మధుసూదనరావు తెలి పారు. మండల వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఈ– పంట నమోదు చేసుకోవడం వల్ల ప్రక ృతి వైపరీత్యాల వలన పంట నష్టం జరిగితే రైతులకు పరిహారం అందుతుందని, అలాగే సున్నా వడ్డీకి రుణాలు, ఎరువుల కోనుగోలులో ఈ–పంటవలన ఉపయోగం ఉంటుందని తెలిపారు. రైతులు యూరియా బదులుగా నానో యూరియా వినియోగించడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. ఈ నానో యూరియాపై రైతులు అవగాహన పెంపొందించ ఎకోవాలని కోరారు. అలాగే ప్రస్తుతం ధాన్యం కొనుగోలులో రైసు మిల్లర్లు అదనంగా డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇప్పటికే దీనిపై మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి అమరా శివ, ఏఏవో వెంకటరమణ పాల్గొన్నారు. అంతకు ముందు ఆరికతోట గ్రామంలో రైతులకు ఎరువులు, పురుగు మందుల వాడకంపై సూచనలు, సలహాలు అందించారు.

## బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయనని కలిసిన తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



**బొబ్బిలి, డిసెంబర్ 19: మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి శుక్రవారం బొబ్బిలి కోటలో గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వ్యక్తిగత పనిమీద బొబ్బిలి వచ్చిన శ్రీ మల్లారెడ్డి బొబ్బిలి కోటను సందర్శించారు. వారికి ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన బొబ్బిలి కోట, రాజుల చరిత్రను గురించి వివరించారు. ఎమ్మెల్యే శ్రీ మల్లారెడ్డి మాట్లాడుతూ, బొబ్బిలి రాజుల చరిత్ర చాలా గొప్పదని, ఈరోజు వారి కోటను సందర్శించడం చాలా సంతోషంగా ఉందని, యుద్ధంలో వాడిన ఆయుధాలను ఇప్పటికీ పదిలంగా ఉంచడం రాజుల గొప్పతనమని కొనియాడారు.ఈయనతో పాటు లోక్ బంద్ విద్యాసంస్థలు అధినేత తూముల భాస్కరరావు పాల్గొన్నారు.

## ఫణికీర్తి సేవా దృక్పథం..



**భోగాపురం, డిసెంబర్ 20: మేజర్ న్యూస్ :** భోగాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీసీ వసతి గృహంలో ఉన్న 26 మంది విద్యార్థులకు దుప్పట్లు, జంబూకనాలను పంపిణీ చేశారు. వీటిని పూసపాటిరేగ మండలం కొనాడ గ్రామానికి చెందిన తాటికొండ ఫణికీర్తి సుమారు రూ.10 వేల విలువైన ఈ పరికరాలను అందజేశారు. చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ సహాయక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ వార్డెన్ శరణ్మయి, ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పడాల చంద్రశేఖర రావు, పిఈటి చిన్నారి సంబంధిత అధికారులు పాల్గొని, విద్యార్థులకు అవసరమైన సహాయం అందించిన ఫణికీర్తిని అభినందించారు.

## ఆంధ్రప్రదేశ్ ఎస్‌జీఎఫ్ ఖోఖో కోచ్‌గా రవికుమార్



**లక్క వరపు కోట డిసెంబర్ 19 మేజర్ న్యూస్) :** లక్కవరపుకోట మండలం గంగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వ హిస్తున్న గాడి రవికుమార్ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ అండర్ 19 ఖోఖో టీమ్ కోచ్‌గా ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ వారు తెలియ పరిచారు. ఈ అండర్ 19 జాతీయస్థాయి ఖోఖో పోటీలు మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్పూర్‌లో ఈనెల 23 నుంచి 28వ తేదీ వరకు జరుగుతాయని శృంగవరపుకోట నియోజకవర్గ క్రీడా కోఆర్డినేటర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. రవి జాతీయస్థాయి అండర్ 19 ఎస్ జి ఎఫ్ ఖోఖో పోటీలకు టీమ్ కోచ్‌గా ఎంపికైనందుకు ఎస్‌జీఎఫ్ అండర్ 19 కార్యదర్శి పివిఎల్ఎన్ కృష్ణ, సహకార్యదర్శి రాజేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సరదాదేవి , ఎల్ కోట మండల ఎంఈఓ 1,2 లు యుటిఎఫ్ నాయకులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎన్.వెంకట్ నాయుడు, జి.లక్ష్మణరావు, ఎస్.కోట నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## గ్రామాల్లో ఎంఎస్పీలు అప్రమత్తంగా ఉండాలి



**రామభద్రపురం, డిసెంబరు 19 (మేజర్ న్యూస్) :** శాంతి భద్రతల పరిరక్షణలో గ్రామాల్లో మహిళ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వెలమల ప్రసాదరావు సూచించారు. స్థానిక పోలీసు స్టేషన్లో శుక్రవారం మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లలను వేధించే వారిపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, విద్యార్థినిలకు గుడ్, బ్యాడ్ టచ్లపై అవగాహన కల్పించాలని తెలిపారు. రౌడీషీటర్ల కదలికపై కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు.

## శత శాతం ఫలితాలు సాధించాలి

**చీపురుపల్లి డిసెంబర్ 19 మేజర్ న్యూస్ :** పదవ తరగతి ఫలితాల్లో శత శాతం ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను సిద్ధం చేయాలని మండల విద్యాశాఖ అధికారి 2 ఆర్ విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని పత్తికాయవలస జెడ్పీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల విద్య పట్ల దృష్టి సారించాలన్నారు.

పాఠశాల పనివేళలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు చదువుతున్నప్పటికీ ఇంటికి చేరుకున్న తర్వాత వారు చదువుతున్నది లేనిది తల్లిదండ్రులు గమనించాలన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరిస్తే రానున్న 10వ తరగతి ఫలితాలు శత శాతం సాధించగలమన్నారు. విద్యార్థులకు అవసరమైన పౌష్టిక ఆహారం కూడా అందజేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు పదో తరగతి ఫలితాలపై ఆధారపడి ఉంటుందని హెచ్ఎం తెలియజేశారు. పిల్లలు నిత్యం చదవడం వల్ల పరీక్ష అంటే ఒత్తిడి, భయాందోళన లేకుండా పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు.



విద్యార్థులకు తల్లిదండ్రులు పోషక ఆహారం అందిస్తూ, వారి పట్ల పర్యవేక్షణ శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిశంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల క్రీడల్లో రామభద్రపురం టీముకు ద్వితీయ స్థానం



**రామభద్రపురం, డిసెంబరు 19(మేజర్ న్యూస్) :** బొబ్బిలి డివిజన్ పరిధిలో శుక్రవారం జరిగిన డివిజనల్ లెవెల్ క్రికెట్ మ్యాచ్లో రామభద్రపురం ఉపాధ్యాయుల టీము ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ మేరకు టీం కెప్టెన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రామభద్రపురం జట్టు చక్కని ఆల్రౌండ్ ప్రతిభతో రాణించామని ఉపాధ్యాయుడు గంగాధర్ ఆట పలువురిని ఆకట్టుకుం దని తెలిపారు. ఫైనల్లో తెర్లాంతో జరిగిన మ్యాచ్లో స్వల్ప తేడాతో ఓడిపోయినా ద్వితీయస్థానంలో నిలిచామన్నారు. ఈ జట్టుకు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన ట్రోఫీని అందించి అభినం దించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన ఉపాధ్యాయ క్రికెట్ టీముకు ఎంఈవో తిరుమలప్రసాద్, ఎంఈవో- 2 పెంటయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్రామీణ ఉపాధి హామీలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గం

### – కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార పార్టీ ప్రతినిధి మువ్వల



**బొబ్బిలి, డిసెంబర్ 19: మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినటువంటి ఈ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం దుర్మార్గమైనటువంటి చర్యని కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ ప్రతినిధి మువ్వల శ్రీనివాసరావు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దుర్మార్గంగా ప్రవర్తిస్తా ఉంది. భారతీయ జనతా పార్టీ నాయకులు మోడీ అనేక రకాలైనటువంటి అబద్ధాలు మోసాలు చేసుకుంటూ అధికారంలోకి వచ్చి ఇష్టం వచ్చినట్లుగా పరిపాలించడం ఇది చాలా దుర్మార్గమైనటువంటి చర్యగా మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. భారతదేశానికి స్వాతంత్రం రావడానికి అనేకమంది మాన ప్రాణ ధనాన్ని పోగొట్టుకొని స్వాతంత్ర్యాన్ని తీసుకు వచ్చినటువంటి ఘనత మరి కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది మరి ఆరోజు ఇప్పుడు ఉన్నటువంటి బిజెపి నాయకులు గాని మరి ఈ ఆర్ఎస్ఎస్ నాయకులు గాని ఏ ఒక్కరైనా ఈ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారా అని సూటిగా ప్రశ్నిస్తా ఉన్నాము. ప్రధానమంత్రి మోడీ 10 సంవత్సరాల క్రితం నోట్లు మార్పిడి కార్యక్రమం చేపట్టి నల్లధనాన్ని బయటకు తీసుకువచ్చి ప్రతి అకౌంట్ లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పి భారత దేశ ప్రజలు అందరినీ కూడా మోసం చేసి అధికారంలోకి వచ్చారు. ఆ రోజు నుంచి ఈరోజు వరకు అనేక రకాలైనటువంటి మోసాలు చేసుకుంటూ అధికారంలోకి వచ్చి భారతదేశ సంపదని బినామీలైనటువంటి ఆదాని, అంబానీలకు ధారధక్తం చేసి ఇదే కాకుండా లక్షలకోట్ల రూపాయలు రుణమాఫీలు చేసి నీ అనుచరులని కోటీశ్వరులు చేసే దిశగా పరిపాలన సాగిస్తున్నారు తప్ప భారతదేశం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎటువంటి ఆలోచన చేయటం లేదని స్పష్టంగా కనిపిస్తా ఉంది ఆరోజు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేద బడుగు బలహీన వర్గాలు కోసం పెడితే ఈరోజు ఆ పథకాన్ని పేరు మార్చడం చాలా తీవ్రంగా మేము ఖండిస్తూ ఉన్నాం. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటువంటి ఒక్క పథకం అయినా మీరు పెట్టారా పెట్టలేదు సరి కదా మరి భారతదేశాన్ని సర్వనాశనం చేసే దిశగా కుల మతాలను రెచ్చగొట్టి దుర్మార్గమైనటువంటి ఆలోచనతో భారతదేశాన్ని పరిపాలిస్తుండటం చాలా సిగ్గుచేటని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాం . మీరు ఏదైతే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ గారి పేరు తొలగించడం సమంజసం కాదని మీరు ఏదైతే నిర్ణయం తీసుకోదల్చుకున్నారో దాన్ని విరమించుకోవాలని చెప్పి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.

## 15వ ఆర్థికసంఘం నిధుల విడుదలపై హర్షం

### – జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మజ్జి రాంబాబు



**రామభద్రపురం, డిసెంబరు 19 (మేజర్ న్యూస్) :** ఈ ఆర్థిక సంవత్సరం మొదటి విడత 15వ ఆర్థిక సంఘం నిధులు 1026 కోట్ల రూపాయలు పంచాయతీలకు విడుదల చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మజ్జి రాంబాబు తెలిపారు. ఎండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలతోపాటు మండల పరిషత్, జిల్లా పరిషత్లో కూడా ఈ నిధులు విడుదల చేయడం హర్షనీయమని అన్నారు. ముఖ్యంగా ఇప్పటికే గ్రామ పంచాయతీలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో ఈ నిధులు గ్రామ పంచాయతీలకు ఎంతో ఊరటనిస్తాయని తెలిపారు.

## 21 జరిగే పల్స్ పోలియో విజయవంతం చేయండి



**బొబ్బిలి, డిసెంబర్ 19: మేజర్ న్యూస్ :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలో ఈనెల 21 పల్స్ పోలియకార్యక్రమం వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు అంగనవాడి టీచర్లుఆశా వర్కర్లు అందరూ కలిసి విజయవంతం చేయాలని పిరిడి పిహెచ్‌సి వైద్యాధికారి రఘు వంశీ కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో పల్స్ పోలియో కరపత్రాలను ఎంపిడిఓ పి రవికుమార్ విడుదల చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల వరకు పల్స్ పోలియో చుక్కలువేయించుకోవాలని సూచించారు. సచివాలయం సిబ్బంది ద్వారా ప్రజాప్రతినిదులు సహకరించాలన కోరారు. వైద్యాధికారి వంశీ మాట్లాడుతూ చుక్కలు వేయించుకునేని పిల్లలకు ఈనెల 22 23 తేదీల్లో ప్రతి ఇంటింటికి వెల్లి పోలియో చుక్కలు వేయిస్తామని అన్నారు పల్స్ పోలియో కార్యక్రమంకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సచివాలయం సిబ్బందికి స్వమిత్వపై శిక్షణా కార్యక్రమం

**ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి**



**గరుగుబిల్లి,డిసెంబర్ 19 (మేజర్ న్యూస్) :** గ్రామ పంచాయతీల పరిధి లోని ప్రజల ఆస్తులకు శాశ్వత హక్కు లు కల్పించేందుకు స్వమిత్వపై మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో గ్రామ పంచాయతీ కార్య దర్శులు మరియు గ్రామ సచివా లయ సిబ్బందికి శనివారం అవగాహన శిక్షణ కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్వమిత్వపై గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు గ్రామ రెవెన్యూ అధికా రులు,విలేజ్ సర్వేర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు. ఈమేరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్య క్రమంకు గ్రామపంచాయతీ కార్యద ర్శులతో పాటు గ్రామ సచివాలయం కు చెందిన డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజ నీరింగ్ అసిస్టెంట్లు,గ్రామ రెవెన్యూ అధికారులు తోపాటు విలేజ్ సర్వే యర్లు విధిగా హాజరుకావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైడితల్లి తెలిపారు.

## ధాన్యం రైతుల సమస్యలు పరిష్కరించాలి



**పాలకొండ,మేజర్ న్యూస్ :** పాలకొండ సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్‌ని పాలకొండ నియోజకవర్గం రైతులతో కలిసి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ కలిసి పలు అంశాలతో కూడిన కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు మాట్లాడుతూ రైస్ మిల్లర్స్ రైతుల వద్ద నుండి ప్రతీ బస్తాకు అదనంగా 6కేజీల ధాన్యం వరకు అధికంగా తీసుకోనుచున్నారు దీనిని తక్షణమే అరికట్టాలని,ధాన్యాన్ని లోడ్ చేసిన సమయాలలో మరియు అన్లోడ్ చేసే సమయాలలో రైస్ మిల్లర్ వర్కర్స్ కు ఇవ్వవలిసిన నగదు పూర్తిగా ప్రభుత్వమే చెల్లించేలా చర్యలు చేపట్టాలని,రైస్ మిల్లర్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం నుండి వైసీపీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## చిలకలపల్లి గ్రామంలో పర్యటించిన మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు



**బలిజిపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలో శుక్రవారం పర్యటించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు తన స్వగ్రామం చిలకలపల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చి దైర్యం చెప్పడం జరిగినది. ఆయన పరామర్శించి కుటుంబాలు వివరాలకు వస్తే గ్రామానికి చెందిన అంగజాల మాధవ్ రావు అమ్మ ఇటీవలే స్వర్గస్థులు అయిన విషయం తెలుసుకున్న ఆయన మండల, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులుతో కలిసి వారివి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగింది. అలానే అదే గ్రామానికి మరో కుటుంబ. సభ్యులు సంకు రామారావు ఇటీవల కాలం చేయగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడంతో పాటుగా గ్రామంలో గల మరో కుటుంబ సభ్యులు పోతల పైడిరాజు ఇటీవల స్వర్గస్థులు అయిన విషయం తెలుసుకున్న ఆయన వారి నివాసానికి వెళ్లి సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ పరామర్శల్లో ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు జడ్పీటీసీ, వైఎస్ ఎంపీపీ, జిల్లా, రాష్ట్ర వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, కుటుంబ సభ్యులు వెంట పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు

**– హర్షం వ్యక్తం చేసిన కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మధు – నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు**



**గరుగుబిల్లి,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ఎకనమిక్ టైమ్స్ ప్రకటించడం పట్ల రాష్ట్ర కొప్ప ల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు(రాంబాబు)లు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో శుక్రవారం మాట్లాడారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు గడిచిన 18నెలల కాలంలో వివిధ సంస్కరణలు అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షిం చేలా 25 పాలసీలను తెచ్చారన్నారు. దార్శనికత విజన్‌తో ఆంధ్రప్రదేశ్ కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో పరుగులు తీస్తోందన్నారు. పెట్టు బడుల ఆకర్షణ, సంస్కరణాత్మక పాలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తిగా నిలుస్తున్నార న్నారు. రాష్ట్రంలో వ్యాపార అను కూల విధానాల అమలు చేయడం పారిశ్రామిక సంస్కరణలు చేపట్టడం పెద్ద ఎత్తున పెట్టుబడి ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేష కృషి చేసినందుకుగాను ఎకనమిక్ టైమ్స్ ఈఅవార్డుకు ఎంపిక చేసినట్లు రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)లు పేర్కొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం : ఎంపీపీ ఉరిటి రామారావు వెల్లడి



**గరుగుబిల్లి, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** పల్స్ పోలియో కార్యక్రమమును ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల సమన్వయంతో విజయవంతం చేద్దామని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. గరుగుబిల్లి, రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆదివారం నిర్వ హించనున్న పల్స్ పోలియో కార్య క్రమం విజయవంతంపై శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో ఎంపీపీ రామారావు మాట్లాడారు. పల్స్ పోలియో కార్యక్రమమును విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి లక్ష్యానికి మించి పల్స్ పోలియో చుక్కలు వేయాలని వైద్య సిబ్బందిని ఎంపిపి రామారావు కోరారు. గ్రామ పంచాయతీల పరిధిలోని వైద్య సిబ్బంది అయిదు సంవత్సరాల లోపు పిల్లలకు విధిగా పల్స్ పోలి యో చుక్కలను వేయించాలని పేర్కొన్నారు. అయిదు సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు ప్రత్యేక కేంద్రాలను వైద్య సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. లక్ష్యా నికి మించి పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గరుగుబిల్లి మరియు రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్, కె కార్తీక్ లకు ఎంపీపీ రామారావు సూచించారు. ఆది వారం పల్స్ పోలియో చుక్కలు వేయని పిల్లలకు 22, 23వ తేదీలలో పల్స్ పోలియో చుక్కలు ఇంటింటికి వెళ్లి వేయడం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ తెలిపారు.

## విద్యార్థులా, కార్మికులా...?





**– గిరిజన విద్యార్థులను బాల కార్మికులుగా మార్చడం దారుణం – రావడరామభద్రాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వార్డెన్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్ డిమాండ్**



పార్వతీపురం, డిసెంబర్ 19,మేజర్ న్యూస్ : రావడరాంబద్రాపురం గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న గిరిజన విద్యార్థులు పుస్తకం పట్టుకోవాల్సిన వయస్సులో పార పట్టుకొని కూలీలుగా (3:00) పని చేయాల్సిన పరిస్థితి నెలకొనడం అత్యంత దుర్మార్గమైన విషయం అని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బి. రవికుమార్ తీవ్రంగా ఖండించారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న 6వ తరగతి గిరిజన విద్యార్థులను స్కూల్ పని గంటలలోనే తరగతులకు పంపకుండా భౌతిక శ్రమ చేయించి, వారిని బాల కార్మికులుగా మార్చడం రాజ్యాంగ విరుద్ధం, చట్ట విరుద్ధం అని ఎఎస్ఐఎఫ్ స్పష్టం చేసింది. పిల్లలకు విద్య అందించాల్సిన బాధ్యత ఉన్న హెడ్‌మాస్టర్ మరియు వార్డెన్‌లు తమ విధులను విస్మరించి, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడడం తీవ్రమైన నేరం. చైల్డ్ లేబర్ చట్టాలు, బాలల హక్కుల చట్టాలు పూర్తిగా ఉల్లంఘించబడ్డాయని ఎఐఎస్ఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది.

స్కూల్ ఉన్న సమయంలో విద్యార్థులతో శారీరక శ్రమ చేయించడం వల్ల వారి చదువు, మానసిక అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటుందని, ముఖ్యంగా గిరిజన విద్యార్థులపై ఈ విధమైన దోపిడీ జరగడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన ప్రధానోపాధ్యాయులు,వార్డెన్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గిరిజన విద్యార్థులకు న్యాయం జరగకపోతే ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించింది.

ప్రజా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు

## నిర్వహించే మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి : మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు



**బలిజిపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గల పార్టీ కార్యాలయంలో స్థానిక మాజీ శాసన సభ్యులు అలజంగి జోగారావు అధ్యక్షతన మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన సన్నద్ధత సమావేశంలో ఆదివారం నాడు ప్రజా నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం నాడు పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో చేపట్టే పలు సేవా కార్యక్రమాలతో పాటు ముఖ్యంగా "రక్తదాన శిబిరం" ఏర్పాటు చేయడం జరుగుతుంది అని కావున ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో వైసిపి శ్రేణులు, యువత, అభిమానులు పాల్గొని రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరుతూ మండలము పరిధిలో గల ప్రతి గ్రామం నుంచి కూడా రక్తదాతలు ముందుకు వచ్చి బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను విజయవంతం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు మండల పార్టీ అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణ, జడ్పీటీసీ అలజంగి రవికుమార్, వైఎస్ ఎంపీపీ వెలిది సాయిరాం, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, జిల్లా, నియోజకవర్గ స్థాయి వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ డ్రైడే పాటించాలి : ఉప సర్పంచ్ ఎల్లంనాయుడు



**గరుగుబిల్లి, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉండవచ్చని...అదే విధంగా వ్యాధుల నియంత్రణకు పరిశుభ్రత ముఖ్యమని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు పేర్కొన్నారు.మండల పరిధి లోని పెద్దూరు గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చ నారా యణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడుల ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమమును నిర్వ హించారు.ఈసందర్భంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేసేందుకు గ్రామంలోని ఆయా వీధులలో ఉప సర్పంచ్ ఎల్లమునాయుడు, గ్రామ పంచా యతీ కార్యదర్శి బంటు అప్పారావు సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వ హించారు.అనంతరం గ్రామ పంచా యతీ కార్యదర్శి అప్పారావు మాట్లా డుతూ గ్రామపంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. పలు రకాల వ్యాదులు, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి యల్లమునాయుడు మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో దోమలు పెరుగు దలకు ఆస్కారం లేకుండా చూసు కోవాలని, వాడకపు నీటి తొట్టెలని ప్రతీ మూడవ రోజు ఖాళీ చేసి మళ్లీ తాజాగా నీటిని నిల్వ చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అన్ని ఎఫ్ సి.ఐ సివిల్ సప్లై బియ్యం గూడౌన్లలో

## హమాలీలకు ఒకే రకమైన రేట్లు యజమానులు చెల్లించాలి



**సీతానగరం డిసెంబర్ 19 మేజర్ న్యూస్ :** మండలం సూర్యాపేట వద్ద ఎఫ్ సిఐ, సివిల్ సప్లై బియ్యం నిల్వ గూడౌన్ హమాలీ యూనియన్ కార్మికులు సమావేశం యూనియన్ అధ్యక్షులు పిన్నింటి వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.ధనంజయ ఆహ్వానించారు ఈ సందర్భంగా హాజరైన కార్మికుల నిర్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు మాట్లాడారు ఐక్య పోరాటాలు ఉధృతం చేయడానికి విశాఖలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేస్తూ జిల్లాలో బియ్యంనిల్వ గూడౌనలలో ప్రభుత్వం ఈ ఎఫ్ సి ఐ సిడబ్ల్యూసి నిబంధనల ప్రకారం ప్రైవేటు గూడెం యజమానులకు రేట్లు చెల్లిస్తుంది దీని ప్రకారం జిల్లాలు అన్ని గోడౌన్లో ఒకే రకమైన లోడింగ్ అన్లోడింగ్ నట్టు వేయడం, పేర్చడం రేట్లు ఒకే రకంగా ఇవ్వాలి కానీ జిల్లాలో మిగతా చోట్ల కన్నా సూరంపేట గూడెంలో తక్కువ రేట్లు ఉన్నాయని యాజమాన్యం ఈ రేట్లు పెంచాలని, పీఎఫ్ బకాయి చెల్లించి అందరికీ అమలు చేయాలని కోరారు. హమాలీలు కూలి రేట్ల పెంపుకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని యూనియన్ నాయకత్వం నాలుగైదు రోజుల్లో జనరల్ బాడీ సమావేశం జరుపుకొని డిమాండ్ రూపొందించుకోవాలని కోరారు అలాగే విశాఖలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని జనవరి 4వ తేదీన కార్మిక ర్యాలీ బహిరంగ సభ లో పాల్గొని నాయకులు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు సిరికి అప్పలనాయుడు, సి,వి,పి శ్రీనివాసరావు,గొట్టాపు సింహాచలం, అక్కెన సింహాచలం మేస్త్రీలు కార్మికులు పాల్గొన్నారు. కరపత్రం విడుదల చేయటం జరిగింది.

## సీఎం చంద్రబాబుకు ప్రతిష్టాత్మక అవార్డు : హర్షం వ్యక్తం చేసిన ఎంపీపీ ఉరిటి రామారావు



**గరుగుబిల్లి,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ దిఎకనమిక్ టైమ్స్ ప్రతి సంవ త్సరం అందించే ప్రతిష్టాత్మక బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు రావడం పట్ల మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వ కారణమని పేర్కొన్నారు. పాలనలో సంస్కరణలు,వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకు ఈఅవార్డు నిదర్శనమని ఎంపీపీ రామారావు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నాయ కత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందన్నారు.పెట్టుబడుల ఆకర్షణ సంస్కర ణాత్మక పాలనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్రంలో అనేక పారిశ్రామిక దిగ్గజాలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేలా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు చేసిన కృషి ఎనలేనిదని ఎంపీపీ రామా రావు వెల్లడించారు.రాష్ట్రంలో వ్యాపార అనుకూల విధానాల అమలు చేయడం పారిశ్రామిక సంస్కరణ చేపట్టడం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేష కృషి చేసినందుకు గాను ఎకనామిక్ టైమ్స్ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఎంపీపీ రామారావు తెలిపారు.

## రావుపల్లిలో తొమ్మిది రోజులు క్రిస్మస్ మేలుకొలుపు

చర్చి ఫాదర్ రమేష్ ఆధ్వర్యంలో మేలుకొలుపు కార్యక్రమం



**గరుగుబిల్లి డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో క్రిస్మస్ మేలుకొలుపు కార్యక్రమను ఘనంగా నిర్వహి స్తున్నారు. ఈమేరకు క్రిస్మస్ మేలు కొలుపు కార్యక్రమమును రోమన్ కేతలిక్ మిషనరీ చర్చ్ ఫాదర్ రమేష్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ నెల 25వ తేదీ క్రిస్మస్ పండుగ వరకు మేలుకొలుపులు కార్యక్రమంను నిర్వ హించడం జరుగుతుందని గుర్రాల రవి, గొర్లె దాసు, గొర్లె దిలీప్ తదితరులు తెలియజేశారు. మేలుకొలుపు కార్యక్రమంలో ఎందవ గవరయ్య, బి.రాము, గొర్లె మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ మాజీ చైర్మన్ మృతి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నగర పంచాయతీ తాజా మాజీ చైర్మన్ పల్లా ప్రతాప్ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. ఆయన కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యం బాధపడుతూ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతితో పాలకొండ పట్టణంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. రాజకీయాలకు అతీతంగా అందరితో కలిసి పాలకొండ అభివృద్ధికి కృషి చేశారని స్థానిక నేతలు, పాలకవర్గం సభ్యులు పేర్కొన్నారు. పల్లా ప్రతాప్ మృతి వారి కుటుంబ సభ్యులతోపాటు, పాలకొండ పట్టణానికి తీరని లోటు పాలకవర్గం సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### పిఆర్టీయులో సభ్యత్వం ఉపాధ్యాయుల హక్కులకు రక్షణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పిఆర్టియులో సభ్యత్వం ద్వారానే ఉపాధ్యాయుల ఐక్యత, హక్కులకు రక్షణకు దోహదపడుతుందని ఆ సంఘ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పాలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆ సంఘం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సభ్యత్వం అవశ్యకతతోపాటు, పిఆర్టీయు బలపర్చిన ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు సహకారంతో ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. మహిళా ఉపాధ్యాయులకు 108 చైల్డ్ కేర్ సెలవులను ఎమ్మెల్సీ చొరవ సాధించామన్నారు. ఈ సందర్భంగా ముస్తాబు కార్యక్రమానికి సంబంధించి రికార్డులు నిర్వహణకు సంబంధించి కొత్త మినహాయింపు ఇవ్వాలని, వంద రోజులు ప్రోగ్రామ్స్, 75 రోజుల ఎఫ్ఎల్ఎం టీచింగ్కు సంబంధించిన యాప్స్ సడలించాలని, ఈహెచ్ఎస్కు సంబంధించి అన్ని వ్యాధులకు అవకాశమివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు డి.రామినాయుడు, వి.తవిటినాయుడు, గంట శశికుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వాసుదేవరావు, పాలకొండ పిఆర్టీయు మండల శాఖ అధ్యక్షులు పట్నాన హేమిని కుమార్, ప్రధాన కార్యదర్శి డి.నారాయణరావు, రాష్ట్ర శాఖ బాధ్యులు పి.రామకృష్ణ, సురేష్ కుమార్, సతీష్, సందయ్య తదితరులున్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : ఎపిడిజీ



**మక్కువ (మేజర్ న్యూస్) :** ఫ్రై డే- డ్రై డే కార్యక్రమం మక్కువ గ్రామ పంచాయితీ లో-ఎంపీడీఓ, ఎస్.అర్జున రావు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోడ్లపై చెత్త వేయరాదనీ, ప్రతీ ఇంటికి తడి చెత్త, పొడిచెత్త డస్ట్బిన్లు ఉపయోగించాలని, ప్లాస్టిక్ వాడరాదని, దోమల వ్యాప్తిని అరికట్టాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమములో మక్కువ పంచాయతీ కార్యదర్శులు- బి. శ్రీనివాసరావు, విలేజ్ సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కాపాడుకుందాం, సిపిఎం




**అచ్యుతాపురం, డీసెంబర్ 19, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్ట సూర్తేని దెబ్బతీస్తూ చేస్తున్న మార్పులకు నిరసనగా ఈరోజు అచ్చుతాపురం గాంధీ విగ్రహం వద్ద నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందరరేగా సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధిని హక్కుగా ఎత్తేసి ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పథకంగా మార్చేశారు. ఎక్కడన్నా పని ఉంటే ఉపాధి పథకం వర్తిస్తుంది. లేకుంటే లేదు. ఉపాధిహామీ చట్టం అమలుకు ఇప్పటిదాకా కేంద్రం 90%, రాష్ట్రం 10% ఖర్చు చేస్తున్నాయి. దానిని మార్పు చేస్తూ కేంద్రం 60% మాత్రమే కేటాయిస్తుంది. మిగిలినది రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి. ఇది నష్టదాయకం. మన రాష్ట్రంలో 7వేల కోట్ల రూపాయల ఖర్చులో రాష్ట్రం రూ. 2,800 కోట్లు భరించాల్సి వస్తుంది. రాష్ట్రాలపై భారం పడుతుంది. దీనివల్ల ఉపాధిహామీ పథకానికి కేంద్రం నిధుల్లో కోత విధిస్తుంది. ఇతర ఏ పనులు లేనప్పుడు ఏడాదిలో 100 రోజుల పని ఎప్పుడైనా పొందే పనిహక్కు 2005 చట్టంలో ఉంది. ఇప్పుడు దానిని మార్చి ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాంతాల్లో 60 రోజులు పని చేయడానికి వీలు లేదని చట్టాన్ని మార్చారు. 100 రోజుల నుండి 125 రోజులకు పెంచినట్లు ప్రభుత్వం చెబుతున్నా దీనికి తగ్గ నిధులు పెంచడానికి గ్యారెంటీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా ఉన్న ఈ పథకం పేరును జిరాంజీ అనే పేరు వచ్చేలా మార్చి, మతంరంగు పులిమే ప్రయత్నం చేశారు. పనిచేసే చోట్ల ప్రమాదాలు జరిగినా, కనీస సౌకర్యాలు లేకున్నా, వేతనాలు ఆలస్యం అయినా రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అని కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటున్నది. ఈ మార్పులకు ఉపాధి కూలీలు అందరూ వ్యతిరేకించాలని, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం కన్వీనర్ ఆర్ .రాము సిపిఎం సీనియర్ నాయకులు కరీ అప్పారావు .బి రంగారావు. అచ్యుతాపురం శాఖ కార్యదర్శి కే సోమనాయుడు ఆర్ లక్ష్మి కేకాసులమ్మ చెల్లుబోయిన అప్పారావు. ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**దేవరాపల్లి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన (ఇంగ్లీష్)లో ఎం. అలమండ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన పి. దీప్తి రాణి, (తెలుగు)లో తెనుగుపూడి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎస్. గాయత్రి ప్రథమ స్థానాల్లో నిలిచారు. వక్తృత్వంలో (ఇంగ్లీష్) కేజీబీవీ విద్యార్థిని పి. వాషవి, (తెలుగు)లో కాశీపురం జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన చి. లక్ష్మి ఆనంది విజయం సాధించారు. తొలి స్థానాల్లో నిలిచిన తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు జిల్లా స్థాయి ఎంపికైనట్లు ఎంఈఓ-1 సిహెచ్. ఉమా, ఎంఈఓ-2 వి. ఉషారాణి తెలిపారు.

# నేడు వాడ్రాపల్లిలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

**మునగపాక, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం ఉదయం 8 గంటల నుంచి రాష్ట్ర అర్చక ఎగ్జామినేర్ రేజేటి గోపలాచార్యులు చక్రవర్తి చే 108 దంపతులచే శ్రీనివాస కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కాండ్రేగుల శ్రీనివాసరావు, కుమారి దంపతులు తెలిపారు, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోస్తానికి మండలంలోని గల గ్రామాలు ప్రజలు పాల్గొని, కళ్యాణ మహోత్సవం తిలకించి తీర్థ ప్రసాదము స్వీకరిస్తారని కాండ్రేగుల శ్రీనివాసరావు స్వామి తెలిపారు, తిరుమల తిరుపతి దేవస్థానం జరిగే కళ్యాణం లాగా వాడ్రాపల్లి గ్రామంలో నిర్వహించడానికి భారీ సెట్టింగ్లు, విద్యుత్ లైట్లతో, అలంకరించి, గ్రామం ఆధ్యాత్మిక దైవ ప్రాంతంలో తయారయిందని ప్రజలు విశ్లేషిస్తున్నారు.

# విద్యుత్ సమస్యలు తెలియజేస్తే వాటిని పరిష్కరించడానికి తాము కృషి చేస్తామని

## - నర్సీపట్నం డివిజన్ ట్రాన్స్కో డి ఈ అప్పారావు



**విమాడుగుల, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** శుక్రవారం మాడుగుల మండలంలోని ఎం. కోడూరు, గాది రాయి, కింద, కే,జే .పురం, గ్రామాలలో విద్యుత్ సమస్యలపై విద్యుత్ వినియోగదారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. చివరిగా మాడుగుల దేవి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు గ్రామంలో ఏమన్నా ఉంటే తమకు తెలియజేయాలని కోరగా పలువులు తమకున్న సమస్యలను వెల్లడించారు. ఈ సమస్యలన్నింటిపైన ఆయన స్పందిస్తూ మార్చి నెల చివరి నాటికి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .అలాగే త్వరలో రూ 184 కోట్లతో మండల మంతా 24 గంటలు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అనంతరం వడ్డాది ఏడి సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ తాళ్లపరెడ్డి వెంకట రాజారాం మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలలో విద్యుత్ సరఫరా సమస్య తీవ్రంగా ఉండటం వలన తీవ్ర అవస్థలు పడుతున్నారని, శివారు గ్రామాలలో విద్యుత్ సమస్య తలెత్తితే పరిష్కరించడానికి విద్యుత్ సరఫరా నిలిపి వేస్తే పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగి పలు గ్రామాల విద్యుత్ వినియోగదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అవసరమన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనారాయణ గ్రామం చుట్టూ గల విద్యుత్ సమస్యలను వివరిస్తూ వాటిని పరిష్కరించమని కోరుతూ వినతి పత్రం అందజేశారు. తదుపరి జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి రోబ్బా మహేష్ మాట్లాడుతూ విద్యుత్ కార్యాలయం నందు ఇటువంటి సమావేశం నిర్వహించాలని అప్పుడు కూడా పలువురు సమస్యలను తెలియజేశారని ఆ సమస్యలను ఎన్ని పరిష్కరించారో తెలియజేయాలని వినయంగా డిమాండ్ చేశారు. తదుపరి ఉపాధ్యాయునిగా పదవీ విరమణ చేసి వ్యవసాయం చేస్తున్న కోడూరు కొండలరావు అనే రైతు, విద్యా శాఖలో పదవీ విరమణ చేసిన వైకుంఠ రావు అనే వ్యక్తి తమ నిర్మల కాలనీలో ఏనాటి నుండో పరిష్కారం కానీ తమ సమస్యలను వివరించారు. వాటిని త్వరలో పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏ.ఈ జగదీష్, లైన్ ఇన్స్పెక్టర్ అప్పచ్చి బాబు, లైన్ మాన్ రమణ బాబు, వడ్డాది ఏ.డి సురేష్, సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనపై పకడ్బందీగా నిఘా

## - 1500 మంది పోలీస్ సిబ్బందితో భారీ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు - పొరపాట్లకు కూడా తావు లేకుండా ప్రత్యేక కార్యాచరణతో బందోబస్తు - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ముగిసే వరకు ప్రతి నిమిషం నిఘా పకడ్బందీగా ఉంటుందని, చిన్న పొరపాట్లకు కూడా తావు లేకుండా ప్రత్యేక కార్యాచరణతో బందోబస్తు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. ఈనెల 20వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా కసింకోట మండలం తాళ్లపాలెం గ్రామ పర్యటన నిమిత్తం విచ్చేస్తున్న సందరరేగా శుక్రవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యటన ప్రాంతాలను వ్యక్తిగతంగా పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేలా సుమారు మొత్తం 1500 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో: అదనపు ఎస్పీలు: 03, డీఎస్పీలు: 10, సీఐలు: 39, ఎస్ఐలు: 90, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్: 283, కానిస్టేబుల్స్: 257, మహిళా కానిస్టేబుల్స్: 116, ?హోమ్ గార్డ్స్: 184, ప్రత్యేక బృందాలు, బాంబ్ డిస్పోజల్ టీమ్స్, డాగ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీలు తదితరవి ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి ఉగ్గినపాలెం గ్రామం, సాన్స్ ఇపోరియా లేఔట్ హెలిపాడ్ నుండి మొదలుకొని, ఏపీ సోషల్ వెలేరేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి, సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ సందర్శన, ప్రజా వేదిక సమావేశం, పార్టీ కార్యకర్తలతో సమావేశం, అనకాపల్లి పట్టణం, జలగలమధుం వద్ద అటల్ బిహారీ వాజ్పేయి కాంస్య విగ్రహావిష్కరణ వరకు వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించకుండా, క్షేత్రస్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి. హెలిపాడ్, సభా ప్రాంగణాలు, రోడ్డు మార్గాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇతర ప్రభుత్వ శాఖలతో కలిసి ప్రణాళికాబద్ధంగా పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం. దేవ ప్రసాద్, ఎల్. మోహనరావు, డీఎస్పీలు ఎం. శ్రావణి, పి. శ్రీనివాసరావు, బి. మోహన రావు, ఇ. శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, స్వామి నాయుడు, వెంకటనారాయణ, ప్రేమ్ కుమార్, అశోక్ కుమార్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో నిర్వహణపై అవగాహన



**మునగపాక, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 21 ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునగపాక మండల వైద్యాధికారిణి డాక్టర్ విమలగిరి అన్నారు, మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో ఉన్న ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, తమ పరిధిలో ఉన్న అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు క్రమం తప్పకుండా తప్పనిసరిగా ఆదివారం జరిగే పల్స్ పోలియో చుక్కలను వేయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ ఎన్. విమలగిరి సిహెచ్ఓ ఆర్ దేవకాంత, సూపర్వైజర్ ఎం నాగేశ్వరరావు, స్టాఫ్ నర్స్, జి అనురాధ, ఎం ఎల్ హెచ్ పి ఎస్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్ర యూనివర్సిటీ హాకీ జట్టుకు నక్కపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపిక



**నక్కపల్లి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** ఆంద్రాయూనివర్సిటీ హాకీ జట్టుకు ముగ్గురు డిగ్రీ విద్యార్థులు ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శివయ్య తెలిపారు. ఈనెల 16న విశాఖపట్నం లో నిర్వహించిన హాకీ ఆంధ్ర యూనివర్సిటీ జట్టు ఎంపికలలో నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పురుషుల విభాగంలో పి. రోహిత్,మహిళా విభాగంలో ఎం. నాగలక్ష్మి, షేక్ హుస్సేన్ బేబీ ఎంపిక అయ్యారని తెలిపారు.ఎంపిక అయిన విద్యార్థులు ఆంధ్ర యూనివర్సిటీ హాకీ జట్టు తరపున జనవరి 12 నుంచి 16 తేదీల్లో చెన్నైలో సత్య భామ యూనివర్సిటీ నిర్వహించే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీహాకీ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా పిడి కె .దుర్గారావు,కళాశాల అధ్యాపకులు అభినందించారు.జాతీయ జట్టులో రాణించి పేరు ప్రఖ్యాతులు తీసుకోని రావాలని కోరారు.

## ఆలస్యంగా తెరుచుకోనున్న ఉపమాక వెంకన్న ఆలయం

నక్కపల్లి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం ఉదయం ఆలస్యంగా దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు తెలిపారు.స్వామివారి మాడ వీధులలో దేవాలయానికి దగ్గరలో ఓ మహిళ అనారోగ్య కారణం తో కొద్ది సేపటి క్రితం మరణించడంతో శనివారం ఉదయం ఆలస్యంగా దేవాలయం తెరవడం జరుగుతుందని అన్నా రు.పాంచరాత్రాగమ శ్రీ వైష్ణవ సాంప్రదాయాన్ని అనుసరించి దేవాలయం పరిసరాలలో ఏదైనా అశౌచ కార్యక్రమము జరిగినప్పుడు కార్యక్రమం అనంతరము మాత్రమే దేవాలయాన్ని తెరవాల్సి ఉంటుందని దీని కారణంగా శనివారం ఉదయం దేవాలయం ఆలస్యంగా తెరవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

## సబ్బవరం హత్య కేసులో మెరుగైన ప్రతిభ

### - అనకాపల్లి పోలీసులకు ABCD అవార్డు




మునగపాక, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా పోలీసులు శాస్త్రీయ ఆధారాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక క్లిష్టమైన హత్య కేసును తక్కువ సమయంలో ఛేదించినందుకు గాను అనకాపల్లి జిల్లా పోలీసు అధికారులకు ABCD (Award for Best in crime detection) అవార్డు లభించింది.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ అదుతేమైన పర్యవేక్షణలో ఈ కేసు కొలిక్కి వచ్చింది.కేసు వివరాలోనికి వెళ్తే గత ఆగస్టు 14వ తేదీన సబ్బవరం మండలం, బాటాజంగాలపాలెం వద్ద గుర్తుతెలియని మహిళా మృతదేహం సగం కాలిన స్థితిలో లభించింది. మృతురాలి వివరాలు గానీ, నిందితుల ఆనవాళ్లు గానీ లేని ఈ "బ్లైండ్ మర్డర్" కేసు పోలీసులకు పెద్ద సవాలుగా మారింది. అవార్డు గ్రహీతలు:ఈ కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన అధికారులకు తుహిన్ సిన్హా ఐపీఎస్ ఎస్పీ,అనకాపల్లి జిల్లా,వి.విష్ణుస్వరూప్, ఎస్.డి.పి.ఓ, పరవాడ,జి.రామచంద్రరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సబ్బవరం,పి.సింహాచలం, సబ్ ఇన్స్పెక్టర్, సబ్బవరం, పి.ప్రసాదరావు, సబ్ ఇన్స్పెక్టర్, మునగపాక, టి.రమేష్, ఇన్స్పెక్టర్, (టాస్క్ ఫోర్స్). అవార్డులు ప్రకటించారు కేసును ఛేదించిన తీరు: పోలీస్ బృందం దాదాపు 14,000 కు పైగా మొబైల్ నంబర్లను (టవర్ డంప్), 450 కి పైగా %జజుబు% కెమెరాలను, మరియు 1,000 కి పైగా వాహనాల సమాచారాన్ని విశ్లేషించింది. చివరకు పెట్రోల్ బంక్ వద్ద లభించిన దృశ్యాలు, నిందితుడు మురళీధర్ రెడ్డి వాడిన స్విఫ్ట్ డిజైర్ కారు ఆధారంగా నిందితులను గుర్తించారు. నేపథ్యం: ఆస్తి తగాదాలు మరియు కుటుంబ కలహాల కారణంగా మృతురాలు బాంకిల సంతు రెడ్డిని ఆమె బావ అయిన మురళీధర్ రెడ్డి (A1), మృతురాలి కుమార్తెలు అనుష (A2), అదితిలతో కలిసి హత్య చేసినట్లు విచారణలో తేలింది. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల ఈ వృత్తిపరమైన నిబద్ధతను, సాంకేతిక చాకచక్యాన్ని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారు ఇతర ఉన్నతాధికారులు మరియు ప్రజలు ప్రశంసించారు.

## గొలుగొండ మండలం లో నేటీ నుంచి ప్రభుత్వం

### - ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నర్సీపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం లో నేటీ నుంచి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల దేవి తెలిపారు. మండలంలో గొలుగొండ, చోద్యం, చీడిగుమ్మల రైతు సేవా కేంద్రాల్లో ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులు ధాన్యం బయట దళారులకు అమ్మి మోసపోవద్దు అని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవి వెల్లడించారు. రైతులు ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతు బ్యాంకు ఖాతా లో డబ్బులు జమ అవుతాయని పేర్కొన్నారు.



# మెగా రక్తదాన శిబిరం

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాల

### - ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహణ




చోడవరం(అనకాపల్లి), డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం 1, 2, 3 యూనిట్ల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం శుక్రవారం నిర్వహించారు. వీరితోపాటు వందే భారత్ బ్లడ్ బ్యాంక్ గాజువాక, అనకాపల్లి జిల్లా బ్లడ్ బ్యాంకు సీహెచ్సీ చోడవరం, విశ్వనాథ టైప్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ బాబ్జి వారి నిర్వహణలో మెగా బ్లడ్ బ్యాంక్ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, అనకాపల్లి జిల్లా బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, సిహెచ్సి చోడవరం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.దినేష్, వందే భారత్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ వి వినోద్ బాలు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో సుమారు 110 యూనిట్ల రక్తదానాన్ని విద్యార్థులు అందజేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు. రక్తదాన శిబిర కార్యక్రమంలో సిహెచ్సి చోడవరం ల్యాబ్ టెక్నీషియన్ ఎంఎస్ శంకర్రావు ,ఐసిటిసి కోఆర్డినేటర్ శ్రీనివాస్, హెచ్డిఎఫ్సి బ్యాంక్ సి ఎస్ ఆర్ తరపున రమేష్ రక్తదానం చేసిన విద్యార్థులకు గిఫ్ట్ బహుమతులుగా అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి రత్న భారతి, డి మాల్యాద్రి ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ కృష్ణా?రావు, డాక్టర్ జ్యోతి, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ సంధ్య ,, హెచ్ సుధీర్, డాక్టర్ రాధాకృష?, డాక్టర్ మల్లీబాబు, డాక్టర్ వాసు దేవ రాజు, సరస్వతీ, రామలక్ష్మి, కోమల, కామర్స్ శ్రీనివాసరావు, గణేష్, డాక్టర్ సంతోష్ మొదలకు అధ్యాపక బృందం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డాక్టర్ టైటస్ గొర్లె, గ్రేస్ దంపతులకు ఘన సన్మానం

### - కొంచాడలో ఘనంగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు



దేవరాపల్లి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పాస్టర్స్, లీడర్ అసోసియేషన్ ఆముదాలవలస నియోజకవర్గం పరిధిలోని పొందూరు మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో ద కింగ్ జీసస్ పవర్ టెంపుల్ నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు కొంచాడలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి.యు.సి చైర్మన్, ఆముదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ గ్రాండ్ క్రిస్మస్ కి నిస్సి మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవరెండ్ .బిషప్ టైటస్ గొర్లె,గ్రేస్ టైటస్ దంపతులు హాజరై క్రిస్మస్ సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనేకమంది దైవజనులకు, పాస్టర్స్ కు నూతన వస్త్రాలు బహుకరించారు. పేదలకు, వితంతు మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస శాసనసభ్యులు కున రవికుమార్ చేతులమీదుగా డాక్టర్ బిషప్ టైటస్ గొర్లె,గ్రేస్ టైటస్ దంపతులకు ఘన సన్మానం జరిగింది. క్యాండిల్ సర్వీస్, కేక్ కటింగ్, చిన్నారులు యవనస్తులు ప్రత్యేకమైన పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో భారతదేశం కొరకు, ప్రపంచ క్షేమము కొరకు, నూతన సంవత్సరం లో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు దైవజనులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వందలాది మంది సేవకులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ అల్లూరి జిల్లా అధ్యక్షుడిగా వేంపాటి తలుపులు నియామకం



నర్సీపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కంటారం గ్రామానికి చెందిన వేంపాటి తలుపులు అల్లూరి జిల్లా హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు ప్రజా సంకల్ప వేదిక ఆర్థిక రాష్ట్ర అధ్యక్షులు. ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర ఇన్చార్జి జక్కు నరసింహామూర్తి తెలిపారు. ఈ నియామక పత్రాన్ని నర్సీపట్నం లో నర్సీపట్నం ఏఎస్ డబ్ల్యూ ఓ బాబురావు. జక్కు నరసింహామూర్తి. అనకాపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఎల్. ఎల్లాజీ. టీచర్ ఏ రమణమూర్తి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు తలుపులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేంపాటి తలుపులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తానని ఎవరికి అన్యాయం జరిగిన అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పదవినిచ్చిన రాష్ట్ర అధ్యక్షులు నరసింహామూర్తి కు ధన్యవాదాలు తెలిపారు.

# విశాఖలో కేటీఎం 160 డ్యూక్ టెస్ట్ రైడ్

### - కేటీఎం నిపుణుల పర్యవేక్షణలో కేటీఎం 160 డ్యూక్ డ్రైవింగ్




విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే నంబర్ వన్ ప్రీమియం మోటార్‌సైకిల్‌గా పేరుగాంచిన రేసింగ్ బైక్ బ్రాండ్ అయిన కేటీఎం 160 డ్యూక్ బైక్ టెస్ట్ రైడ్ చేసే అవకాశాన్ని విశాఖపట్నం నగర వాసులకు కల్పిస్తున్నట్టు బజాజ్ ఆటో లిమిటెడ్ ప్రొ బైకింగ్ హెడ్ మానిక్ నాంగియా తెలిపారు. ఈ మేరకు తాము తాజాగా రూపొందించిన కెటిఎమ్ ఆరెంజ్ ఎక్స్ పీ - 160 ను తమ రైడింగ్ నిపుణుల పర్యవేక్షణలో విశాఖపట్నం లోని ఆసక్తి కలవారు ఎవరైనా ఇది కేటీఎం 160 డ్యూక్ ను నడిపి చూడవచ్చని చెప్పారు. రైడింగ్ ప్రియులు అనుభవించడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన, ట్రాక్ ఫస్ట్ అనుభవం. ఈ మోటార్‌సైకిల్‌ను అనుభూతి చెందడానికి ఒక నవ మార్గంగా రూపొందించబడిన ఆరెంజ్ ఎక్స్ పి - 160.

## ఉపాధి హామీ పథకం రద్దుపై నిరసన



**అరకులోయ, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజి ఎన్‌ఆర్‌ఈజీఎస్)ను ఎత్తి వేయడానికి ప్రయత్నిస్తుండడం పట్ల సిపిఎం నాయకులు,కార్యకర్తలు, గిరిజన కార్మికులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఉపాధి హామీ పథకం చట్టానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న సవరణకు నిరసనగా కామ్రేడ్లు, కార్మికులు ఆందోళన చేపట్టారు.చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను ఆందోళన కారులు వ్యతిరేకించారు.ఈ సందరరేగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో. సురేంద్ర మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నేరుగా కేటాయించవలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వాలే ఇకనుంచి భరించాలని ఉపాధి హామీ చట్టంలో రూపకల్పన చేయడంతో ఉపాధి హామీ పథకం ప్రమాదంలో పడిందన్నారు.పని ప్రదేశంలో కార్మికులకు కల్పించవలసిన సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడిని పెంచేందుకుగాను ఈ పథకంలో మార్పు,చేర్పులు చేసినట్టు ఆయన తెలిపారు.రాజకీయ రంగులు పులుమడానికి ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ సూర్తేని దెబ్బతీస్తూ వ్యక్తుల పేరు పెట్టి ఈ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదలకు పని లేకుండా చేయడమే కేంద్ర ప్రభుత్వ వైఖరిగా స్పష్టం అవుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (వి బి జి ఆర్ ఎం జి) పేరుతో ఉపాధి హామీ పథకానికి రాం రాం పలకనున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ మేరకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విధివిధానాలను వెనక్కి తీసుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.200 రోజులు పని కల్పించాలని రోజు కూలి 600 రూపాయలు వరకు గ్యారెంటీగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కిండంగి. రామారావు, కొర్రా. మగ్గన్న, కె. రమేష్, ఒ. అప్పలస్వామి, కె.సుబ్బారావు, జి.గాసి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్

### – సమావేశంలో ముఖ్యమంత్రి సహాయనిధులు చిక్కులను పంపిణీ చేసిన మాజీ ఎంపీ : పప్పల చలపతిరావు



**అచ్చుతాపురం, డీసంబర్ 19, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజక వర్గంలో అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ మరియు అచ్చుతాపురం మండల సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సీఎం సహాయనిధి చెక్కులను తంతటి గ్రామానికి చెందిన తుట్ట సన్యాసమ్మకు 81799 రూపాయలు , దోసూరు గ్రామానికి చెందిన పెదపాటి సీతారత్నంకు 41084 రూపాయలు పంపిణీ చేశారు. ఈ ప్రజా దర్బార్ లో మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ పప్పల చలపతిరావు ఆర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు శ్రీ బోండా జగన్నాథం గారు,రాష్ట్ర కార్యదర్శి శ్రీ రాజాన రమేష్ కుమార్, మండల అధ్యక్షులు పీలా తులసిరామ్, లాలం శ్రీ భరత్,గొర్లి శివన్నారాయణమూర్తి,యువనాయుకులు ప్రగడ రాజు ,గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయరామరాజు , మాజీ మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి వెంకటరమణ , పొనమల్ల కొండబాబు, రాజాన నానాజీ, వియ్యపు నానాజీ, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, పల్లి వెంకటరావు, పతివాడ చిన్నయ్య నాయుడు, కాండ్రేగుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఆర్‌ఏసిఏ ఆధ్వర్యంలో చీరల పంపిణీ



**అరకులోయ, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ ఆర్ ఎ సి ఎ) ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.అరకులోయ మండలంలోని మహిళా కార్మికులు,నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలకు స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు, స్థానిక వర్తక సంఘం అధ్యక్షుడు కాపుగంటి. క ృషా?రావు,హెచ్‌ఆర్‌ఏసిఏ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ కె. క ృష?కుమారి చీరలు పంపిణీ చేశారు.క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పేద మహిళలకు ప్రముఖుల చేతుల మీదుగా నూతన వస్త్రాలను అందజేశామని,క్రిస్మస్ పండుగ రోజు మహిళలు కొత్త దుస్తులు ధరించాలన్న ఉద్దేశంతో చీరలు పంపిణీ చేసినట్టు హెచ్ ఆర్ ఎ సి ఎ స్టేట్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. క ృష?కుమారి విలేకరులకు తెలిపారు.

## పాడేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు సత్కారం



**అరకులోయ, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పి.ఎం.ఉష కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు ఆధ్వర్యంలో పి.ఎం.ఉష" కార్యక్రమంలో భాగంగా రెండో రోజు కంప్యూటర్ లిటరేసి ట్రైనింగ్రోగ్రాం నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆహ్వానం మేరకు కంప్యూటర్ లిటరేసి ట్రైనింగ్ ప్రోగ్రాం ను పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి. చిట్టబ్బాయి పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సర్టిఫికెట్ కోర్సులు,ఎంబ్రాయిడింగ్ కోర్సులు,మార్కెట్ లింకు కోర్సులు,గ్రాడ్యుయేట్ ఉపాధి సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నైపుణ్యాలతో మహిళలకు సాధికారత కల్పించడం వల్ల శ్రామిక శక్తిలో వారి భాగస్వామ్యం నిర్ధారిస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా వారి ఆర్థిక అభివ ృద్ధికి దోహదం చేస్తుందన్నారు.అనంతరం పాడేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.చిట్టబ్బాయికు ఇక్కడి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు బొక్కేలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## సీఐటీయూ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి



**దుంబ్రిగుడ, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** జనవరి 4వతేదీన విశాఖపట్నంలో అఖిల భారత మహాసభలు జరుగుతుందని, అందరు విరాళాలు ఇచ్చి మహాసభను జయప్రదం చేయాలనీ సీఐటీయూ అల్లూరి జిల్లా ఉపాద్యాక్షులు ఎస్బి. పోతురాజు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దుంబ్రిగుడ మండలం అరకు సంతలో శుక్రవారం ప్రతి ఒక్క వ్యాపారస్తులు, చిల్లర దుకాణం వద్ద విరాళాలు సేకరించారు. కార్మికోద్యమాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు చేయూత అందించాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని చెప్పారు. కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్ ను తీసుకొని వచ్చి పనిభారం పెంచిందని చెప్పారు. బడా పెట్టుబడి దారులకు అనుకూలమైన చట్టాలు అమలు చేసి, కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడమే పనిగాపెట్టుకున్నారనీ ఎద్దేవ చేశారు. కార్మికులు, రైతులు మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గసబ మాజీ సర్పంచ్ పాంగి. సురేష్ కుమార్, వార్డ్ మెంబర్ పాంగి. సత్యనారాయణ, సీఐటీయూ నాయకులు పాంగి. డొంబు, పాంగి. మోహన్ దాస్, రామక ృష?, కేశవ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి



**రావికమతం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సురేఖ శుక్రవారం తెలిపారు ఆదివారం నిర్వహించినున్న ఈ కార్యక్రమం లో భాగంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో 1980 మంది పిల్లలకు పోరియో చుక్కలు వేయాల్సి ఉందన్నారు. దీనికోసం 31 పోలియో బూత్ లు ఒక మొబైల్, మరొక ట్రాన్సిట్ బూత్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కక్క బూత్కు నలుగురు సిబ్బందిని ఇప్పటికే నియమించామని తెలిపారు మొదటి రోజే సతశాతం పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా తీసుకున్నమని ఆమె తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధికి అత్యంత నాణ్యమైన శిక్షణ నిర్వహించిన మహాలక్ష్మి నాయుడుకు సన్మానం




**రావికమతం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** దివ్యాంగ విద్యార్థుల అభివ ృద్ధికి రూపొందించిన ప్రత్యేక యాప్ పై నాణ్యమైన శిక్షణ నిర్వహించిన ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు ను సమగ్ర శిక్ష రాష్ట్ర అడిషనల్ స్టేట్ డైరెక్టర్ రవీంద్ర రెడ్డి సన్మానించారు. రాష్ట్రవ్యాప్తంగా2 వేలు ప్రత్యేక ఉపాధ్యాయులు, భవిత కేంద్రం ఉపాధ్యాయులుకు గత నెల 20 నుంచి ఈనెల 18 వరకు ఏలూరు జిల్లా తోటపల్లి హిల్ పారడైజ్ స్కూల్లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు.. ఈ కార్యక్రమాన్ని రావికమతం మండలం మేడివాడ అది హై స్కూల్ ఉపాధ్యాయుడు బి మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో పూర్తి చేసినందుకు శుక్రవారం శిక్షణ ముగింపు సందరరేగా ప్రశంస పత్రం ఇచ్చి ఘనంగా సన్మానించారు. కేరళ రాష్ట్రానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు దివ్యాంగుల అభివ ృద్ధికి రూపొందించిన ప్రత్యేక యాప్ పై ఉపాధ్యాయులకు మహాలక్ష్మి నాయుడు శిక్షణ ఇచ్చారు. దీనిలో దివ్యాంగ విద్యార్థి పుట్టిన నాటి నుంచి వైకల్యం వివరాలు వారి తల్లిదండ్రులు వైకల్యం మెరుగుకు ఇచ్చిన చికిత్స, దివ్యాంగ విద్యార్థులు దైనందిన కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు ఇచ్చిన థెరఫీ తదితర వివరాలు ప్రత్యేక యాప్ లో నిక్షిప్తం చేస్తారని ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు తెలిపారు. వీటి ఆధారంగా సంబంధిత దివ్యాంగ విద్యార్థి అభివ ృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు గూర్చి వివరాల కూడా ఈ యాప్ లో ఉంటాయని ఆయన తెలిపారు.

# ముఖ్యమంత్రి ప్రారంభించనున్న స్వఛరథాలు రావికమతంలో తయారు




**రావికమతం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న స్వఛ్ఛ రథాలు రావికమతంలో ఇన్చార్జి ఎండివో సీతారామస్వామి తయారు చేయిస్తున్నారు.. తాళ్లపాలెంలో స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమములో పాల్గొనేందుకు ఈనెల 20న తాళ్లపాలెం వస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అనకాపల్లి అచ్చుతాపురం రావికమతం మండలాలలో స్క్రాప్ కొనుగోలుకు స్వఛ్ఛరథాలును పంచాయతీ అధికారులు సిద్ధం చేశారు. వీటిని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. గత ప్రభుత్వం ఇంటింటికి బియ్యం పంపిణీ చేసే వాహనాలను స్వఛ్ఛరథాలు గా తయారు చేశారు. వీటిని మండల పరిధిలో గ్రామాల్లో ఇంటింటికి తీసుకెళ్తారు. వీటికి పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు, న్యూస్ పేపర్ లు, ఇనుము, రాగి, అల్యూమినియం వస్తువులు ఇళ్ల యజమానులు ఇచ్చి వీటి విలువకు సరిపడా ఉల్లిపాయలు సబ్బులు, పప్పులు తదితర వస్తువులు ఆపరేటర్ ఇస్తారని ఇంచార్జ్ ఎండిఓ సీతారామ స్వామి తెలిపారు.

# యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడిగా నాగేశ్వరరావు



**రావికమతం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడిగా జి నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సంఘ జిల్లా కార్యదర్శి సతీష్ ఆధ్వర్యంలో మండలంలో ఎంఆర్సి సెంటర్లో శుక్రవారం 2026 సంవత్సరానికి నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా వేపాడ సత్యనారాయణ సహ అధ్యక్షుడిగా, యు వి రమణ మూర్తి, మహిళా విభాగ అధ్యక్షురాలిగా సిహెచ్ దుర్గ లక్ష్మి ప్రధాన కార్యదర్శిగా పి అప్పారావు, కోశాధికారిగా ఎం అప్పారావు లతో పాటు నలుగురు కార్యదర్శులు మరొక నలుగురు జిల్లా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు పుస్తకాలు పంపండి



**అచ్చుతాపురం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** స్థానిక కస్తూరిబా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థునులకు అమ్మానాన్న సేవా కార్యక్రమాలకు భాగంగా చోడపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు కర్రి నూకులు, కర్రీ నూకాలమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు కర్రీ నాగేశ్వరావు ఆర్థిక సహాయంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన 10వ తరగతి మెటీరియల్ ను ప్రతి విద్యార్థికి బహుకరించారు. ఈ సందర్భంగా దాత కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదని, ఉన్నత విద్య మరియు ఉద్యోగాల కోసం తొలి మెట్టు అని ఇది కెరీర్ మార్గాన్ని ఎంచుకోవడానికి కీలకమని కావున పదో తరగతిలో బాగా చదివి ఎక్కువ మార్కులు తెచ్చుకొని మీ భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోగలరని అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెంకే చంటిబాబు, కర్రి అప్పారావు, వడిసెల అర్జున్ రావు, యుటిఎఫ్ అచ్చుతాపురం మండల ప్రధాన కార్యదర్శి, సూర్యలక్ష్మి, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మారిశెట్టి వెంకట అప్పారావు, ఉపాధ్యాయురాలు జే. చంద్రిక, ఐ .పద్మావతి, బేబీ రాణి పాల్గొన్నారు

# 21న బి.కింతాడలో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



**దేవరాపల్లి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిల కింతాడ గ్రామంలో ఈ నెల 21న (ఆదివారం) మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు నిర్వహించనున్నామని వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ బూరె బాబురావు తెలిపారు. స్థానిక విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడారు. బి.కింతాడలో ఉదయం 9 గంటలకు జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు బూడి ముత్యాలనాయుడు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఈర్లే అనురాధ ,ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి , జడ్పీటీసీ కర్రి సత్యం తదితరులు హాజరవుతారన్నారు. బోయిలకింతాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం వారి చేతులు మీదుగా వస్త్రదానం చేస్తారన్నారు. మండలంలో ఉన్న మండల పరిషత్ ఉపాధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు, స్టేట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ కోపరేటివ్ అధ్యక్షులు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభిమానులు, యువకులు, ప్రజలు తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాబురావు కోరారు.

# యువగళం పాదయాత్రకు రెండేళ్లు సంబరాలు జరుపుకున్న కూటమి నేతలు



**పాయకరావుపేట , డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండేళ్లు పూర్తయిన సందరరేగా పాయకరావుపేట టిడిపి కార్యాలయంలో కూటమి నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, జనసేన నాయకులు తోట నగేష్,టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరీ,మల్లపురెడ్డి రామకుమారి,తెలుగు యువత మండల అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,జనసేన పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర,మజ్జురి నారాయణరావు,నారపురెడ్డి పద్మావతి,వేములపూడి అప్పారావు, ఆది రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**దేవరాపల్లి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** కె.కోటపాడు తాలూకా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది . జిల్లా అధ్యక్షుడు ఆదేశాల మేరకు నియమిత ఎన్నికల అధికారి కె. సత్యనారాయణ ఎన్నికల ప్రక్రియను నిర్వహించి ఫలితాలను ప్రకటించారు. అధ్యక్షుడిగా జి.కె. పుష్పరాజ్( ఎంపిహెచ్ఎస్, దేవరాపల్లి పి హెచ్ సి) అసోసియేట్ అధ్యక్షురాలిగా బి.అనంత ఉమాదేవి (పంచాయతీ కార్యదర్శి, దేవరాపల్లి), కార్యదర్శిగా టి. శ్రీను (పంచాయతీ కార్యదర్శి, కె.కోటపాడు) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పి. రవికుమార్, కె. విజయలక్ష్మి, జె. త్రిమూర్తులు ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులు, ట్రెజరర్ తో కలిసి నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.ఈ సందరరేగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణకు సమిష్టిగా పనిచేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది.

# పల్స్ పోలియోని విజయవంతం చేయండి



**అచ్చుతాపురం, డీసంబర్ 19, మేజర్‌న్యూస్:** హరిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈనెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారులు డాక్టర్ డి.రవిబాబు డాక్టర్ షకీన పిలుపునిచ్చారు. ఆరోగ్య కేంద్రంలో ఈరోజు ఆరోగ్య కార్యకర్తలకు వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో గల 25 గ్రామాల్లో 7468 గృహాలు,రెండు రూట్లలో 22 బూతుల్లో 3407 మంది ఐదు సంవత్సరాలలో పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేశారు. 21వ తేదీ ఆదివారం బూత్ లో పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని, ఇంకా మిగిలిన పిల్లలుకి 22,23 తేదీల్లో గృహ సందర్శనలో వైద్య సిబ్బంది మిగిలిన పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయడానికి తగిన ఏర్పాట్లు చేసామని, మొబైల్ టీం ద్వారా హైరిస్క్ ఏరియాలో పిల్లలకు చుక్కలు వేయడానికి ఏర్పాట్లు చేశామని తెలియజేశారు ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు విజయవంతం చేసి పోలియో రహిత దేశంగా మార్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్ శ్రీనివాస్ ఆరోగ్య బోధకులు రామలక్ష్మి ఆరోగ్య పర్యవేక్షకులు సునీత వైద్య సిబ్బంది గణేష్, ఇందిర, లక్ష్మీ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాతావరణంలో వాయు కాలుష్యం పై పిసిబి ఆందోళన

**- పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులతో ,అత్యవసర సమావేశం**

**విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం నగరంలో, ఫార్మాసిటీ ఎన్టిపిసి పరిసరాలలో గాలి నాణ్యత అకస్మాత్తుగా క్షీణించడాన్ని పరిష్కరించడానికి, విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లాల సంబంధిత విభాగాలు మరియు పరిశ్రమలు తక్షణ చర్యలు తీసుకోవాలని పిలుపునిస్తూ, ఏపీపీఎస్సీ ఏపీపీ సిబి చైర్మన్ శుక్రవారం సాయంత్రం అత్యవసర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌బీ జివిఎంసి కమిషనర్‌బీ విశాఖపట్నం డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డిటిసి)బీ ఎపిఎస్ఆర్‌టిసి రీజినల్ మేనేజర్‌బీ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి)బీ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎన్‌హెచ్ఎఐబీ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్)బీ డాక్టర్ పంచకర్ల సందీప్, ఎపిపిసిబి బోర్డు సభ్యుడుబీ ప్రొఫెసర్ ఎస్. బాల ప్రసాద్, ఆంధ్ర విశ్వవిద్యాలయంబీ మరియు విపిఎ, హెచ్‌పిసిఎల్, సిఐఎల్, ఆర్ఐఎన్ఎల్ (వైజాగ్ స్టీల్ ప్లాంట్), రెయిన్ కార్బన్ లిమిటెడ్, ఎఎమ్ఎన్ఎస్ లిమిటెడ్, విశాఖ ఫార్మా సిటీ, ఎన్టిపిసి మొదలైన ప్రధాన పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో ఇటీవల పరిసర గాలి నాణ్యత క్షీణించడంపై చైర్మన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు, ఏ క్యూ ఐ స్థాయిలు “మోడరేట్ నుండి పేలవం” వర్గంలోకి ప్రవేశించాయని. సీఏఏ క్యూ ఎమ్ ఎస్. మరియు మాన్యువల్ మానిటరింగ్ స్టేషన్ల నుండి వచ్చిన డేటా సమీక్షలో పీఎం10 మరియు పీఎం2.5 యొక్క పెరిగిన సాంద్రతలు సూచించాయని తెలిపారు. వాహనాల ఉద్గారాలు, రోడ్డు దుమ్ము పునరుద్ధరణ, నిర్మాణం మరియు మౌలిక సదుపాయాల కార్యకలాపాలు, పారిశ్రామిక మరియు ఓడరేవు సంబంధిత కార్యకలాపాలు, బల్క్ మెటీరియల్ నిర్వహణ మరియు ప్రతికూల వాతావరణ పరిస్థితులు వంటి బహుళ కారణాల వల్ల కణ స్థాయిలు పెరిగాయని చెప్పారు. రంగాల వారీగా కణ కాలుష్యం యొక్క వనరులు మరియు గుర్తించబడిన హాట్‌స్పాట్‌లను గుర్తించిన వాటిని వివరించారు. పరిశ్రమల సమ్మతి స్థితి మరియు కాలుష్య నియంత్రణ చర్యల ప్రభావాన్ని సమీక్షించారు. అన్ని వాటాదారుల విభాగాల సమన్వయంతో కూడిన, సమయానుకూల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# గీతం లో "లాసా" 13వ అంతర్జాతీయ సమావేశాలు ప్రారంభం




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా లేబొరేటరీ యానిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) 13వ అంతర్జాతీయ సమావేశాలు శుక్రవారం అయ్యాయి. ఈ సమావేశాలలో ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించిన శాంత బయోటెక్ వ్యవస్థాపకుడు డాక్టర్ వరప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఔషధ ఉత్పాదక రంగంలో ప్రపంచంలో భారతదేశం కీలక పాత్ర పోసిస్తోందని నాణ్యితతో కూడిన ఔషధాలు మానవాళికి అందాలంటే నైతిక విలువలు, ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ ఔషధ పరిశోధనలు జరగాలని పేర్కొన్నారు. ఔషధ ప్రయోగాలకు ఉపయోగించే జంతువులకు ప్రత్యామ్నాయ పరిజ్ఞానంపై పరిశోధకులు ద ృష్టిసారించాలని సూచించారు. గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ వీరేంద్రసింగ్ ఛౌహన్ మాట్లాడుతూ మానవాళికి మేలు చేసే ఔషధాలు అందాలంటే ప్రభుత్వాలతో పాటు పరిశ్రమల సహకారం అవసరమని అలాగే దీరికాలం పట్టే ఔషధ అధ్యయనాలకు ప్రారంభంలో జంతువులపై ప్రయోగాలు కీలకమని పేర్కొన్నారు. ఔషధ ప్రయోగాలకు జంతువులను వినియోగించడంలో ఉన్నత ప్రమాణాలు అనుసరించాలని, జంతువుల ఆరోగ్యం, వాటి జన్యు అధ్యయనం సరిగా ఉంటే ప్రయోగ ఫలితాలు అంత ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. లాసా జాతీయ అధ్యక్షుడు, సిఎస్ఐఆర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయపాల్‌సింగ్ మాట్లాడుతూ ఔషధ పరిశోధనలలో భాగంగా శాస్త్రవేత్తలు జంతువులపై జరిపే పరిశోధనలకు సంబంధించి దేశంలో లేబొరేటరీ ఎనిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) క్రియాశీల పాత్రపోషిస్తోందని, ప్రస్తుతం దేశంలో దాదాపు పద మూడు వందల మంది శాస్త్రవేత్తలు లాసాలో జీవిత సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లాసా వార్షిక సదస్సులను, సమావేశాలను నిర్వహిస్తోందని తద్వారా యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. లాసా ఉపాధ్యక్షుడు డాక్టర్ జె.మహేష్‌కుమార్ మాట్లాడుతూ జంతువులపై జరిపే అధ్యయనాలలో నైతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తూ స్వదేశీ పరిజ్ఞానంతో పరిశోధనలు జరపడానికి నాసా ద్వారా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. సమావేశాల కమిటి ఛైర్మన్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ సమావేశాల ద్వారా ఔషధ పరిశోధనలలో ఉపయోగించే జంతువుల ఆరోగ్యం, సంక్షేమం, నైతికత మరియు నియంత్రణ అంశాలు వంటి ముఖ్య విషయాలను ప్రయోగాత్మక లాబొరేటరీ ఎనిమల్ సైన్స్‌లో తాజా మరియు ఆధునిక అభివ ృద్ధులను చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గీతం ప్రొ%--%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, కార్యదర్శి డాక్టర్ ఆర్.కె.శక్తి దేవన్, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ జి.సుహసిన్, కన్వీనర్లు డాక్టర్ నేమాని హరిశంకర్, డాక్టర్ నితిన్ యాదవ్ సమక్షంలో అంతర్జాతీయ సమావేశాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ తో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సమావేశాలకు దేశ విదేశాలకు చెందిన జంతు శాస్త్రవేత్తలు, ఔషధరంగ నిపుణులు, వెటర్నరీ సైన్స్ పరిశోధకులు మరియు దేశంలోని కేంద్ర పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు మొత్తం ఆరు వందల మందికి పైగా ప్రతినిధులు, వంద మంది వలంటీర్లు పాల్గొన్నారు. ఈ సమావేశాలలో భాగంగా లాసా జీవితకాల సాఫల్య పుస్కారాన్ని తమిళనాడుకు చెందిన వెటర్నరి పాథాలజిస్ట్ ప్రొఫెసర్ సి.బాలచంద్రన్‌కు అందజేశారు అలాగే ఉత్తమ పరిశోధకులగా డాక్టర్ ముత్తుకుమార్, డాక్టర్ మహేష్‌సహరీలకు అవార్డులను అందజేశారు.

# పిడిఎస్ఓ రాష్ట్ర సెమినార్‌ను విజయవంతం చేయండి



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** వైద్య విద్య ప్రైవేటీకరణ సమాజంపై దాని ప్రభావం అనే అంశంపై విజయవాడలో జరిగే రాష్ట్ర సెమినార్ ను విజయవంతం చేయాలని కోరుతూ. ఆంధ్ర యూనివర్సిటీ ప్రధాన ముఖ ద్వారం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షుడు పి.విశ్వనాధ్ మాట్లాడుతూ, "ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 17 కొత్త వైద్య కళాశాలలలో పదింటిని పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) పద్ధతిలో నిర్వహించాలని ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కళాశాలలను 33 సంవత్సరాల లీజుకు ప్రైవేటు సంస్థలకు ఇవ్వబోతున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ కోటాను 50 శాతం తగ్గించి, 50 శాతం సీట్లను మార్కెట్ రేట్లతో అమ్మకానికి పెట్టారు. గత ప్రభుత్వం నాబార్డ్ నిధులతో 8500 కోట్లతో 17 కళాశాలల నిర్మాణాన్ని ప్రారంభించింది. అందులో ఐదు కళాశాలలు మాత్రమే ప్రారంభమయ్యాయి. అయితే జీవో 107, 108 ద్వారా సెల్ఫ్-ఫైనాన్స్ కోటాను ప్రవేశపెట్టి, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే విధానాలు చేపట్టింది. యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ ఈ జీవోలను వంద రోజుల్లో రద్దు చేసి, వంద శాతం సీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలను తుంగలో తొక్కి, ప్రజాధనంతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు యాజమాన్యానికి అప్పగించేందుకు పూనుకుంది. దీని వల్ల ప్రభుత్వ కళాశాలలో కేవలం 5 లక్షలతో పూర్తయ్యే కోర్సుకు 27.5 లక్షల నుండి 150 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఈ పిపిపి మోడల్ విస్తరిస్తే అన్ని ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 21, 2025 తేదీన విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో "వైద్య విద్య ప్రైవేటీకరణ - సమాజంపై దాని ప్రభావం" అనే అంశంపై పిడిఎస్ఓ రాష్ట్ర సెమినార్‌ను నిర్వహిస్తుంది. ఈ సెమినార్ కు విద్యార్థులు, మేధావులు, ప్రజాతంత్ర వాదులు, సామాజిక బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పి.డి.ఎస్.ఓ పిలుపునిస్తుందని" అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి వి. లక్ష్మి, సహాయ కార్యదర్శి జానకి,వర్ధన్, శ్రీరామ్, అక్షయ్, సాయి హేమంత్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ప్రయోజనానికి కొత్త చట్టాలు దోహదం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** గీతం సదస్సులో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ భారత ప్రభుత్వం ఇప్పటివరకు అమలలో ఉన్న కార్మిక చట్టాలను నాలుగు సమగ్ర కార్మిక కోడ్‌లుగా ఏకీక ృతం చేసిందని దీని లక్ష్యం చట్టాల అనుకరణను సులభతరం చేయడం, కార్మిక సంక్షేమాన్ని మెరుగుపరచడం మరియు పారిశ్రామిక సౌకర్యాన్ని ప్రొత్సహించడం అని కార్మిక శాఖ డిప్యూటి కమిషనర్ ఎమ్.సునీత పేర్కొన్నారు. నూతన కార్మిక చట్టాలపై గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో శుక్రవారం తేది: 19%--12--%2025న నిర్వహించిన అమె ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందరరేగా అమె మాట్లాడుతూ వేతనాల కోడ్ ద్వారా వ్యవస్తీక ృత మరియు అసంఘటిత రంగాలన్నింటికీ వర్తించే జాతీయ కనీస వేతనాన్ని ప్రవేశపెట్టడం ద్వారా సమగ్ర వేతన కవరేజ్ మరియు సకాలంలో వేతనాల చెల్లింపు జరిగే విధంగా నూతన కార్మిక చట్టాలు ప్రయోజనం కలిగిస్తాయన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ట్రేడ్ యూనియన్లు, కార్మిక వివాధాలను పరిష్కారం, ఉద్యోగాల నుంచి తొలిగింపు, రిట్రెర్మెంట్ మరియు సంస్థల మూసివేతకు సంబంధించిన నిబంధనలను సరలీకరించారని తెలిపారు. షోషల్ సెక్యూరిటి కోడ్ ద్వారా అసంఘటిత రంగంలోని కార్మికులు, గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ కార్మికుల వివరాలను డిజిటల్ నమోదుచేయడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలు, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యూటీ, భీమా మరియు ప్రసూతి ప్రయోజనాలను వర్తింపు చేయడం జరుగుతుందన్నారు. కొత్త కార్మిక చట్టం కార్మికుల భద్రత ప్రమాణాలు, పనిగంటలు, పనివాతావరణం, సెలవుల వంటి అంశాలపై ద ృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. నూతన కార్మిక చట్టాల ద్వారా ఉత్పాదకతను పెంచుతూ కార్మికుల భద్రత, సంక్షేమం ద్వారా ఆర్థిక ప్రగతిలో వారిని భాగస్వామ్యలను చేయడం జరుగుతుందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు మాట్లాడుతూ అధిక శాతం మంది కార్మికులకు వారికోసం ఉన్న చట్టాల పై, హక్కులపై సరైన అవగాహన లేకపోవడం వారికి పరోక్షంగా నష్టం కలిగిస్తుందన్నారు. నూతన కార్మిక చట్టాల ద్వారా సంఘటిత, అసంఘటిత రంగాలలోని కార్మికులకు ముఖ్యంగా గిగ్ వర్కర్లకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ వి.ఎస్. వెంకటరావు, వి.వి. సంత్యనారాయణ రచించిన జాతీయ పెన్షన్ విధానం అనే గ్రంధాన్ని ఆవిష్కరించారు. ఈ సందరరేగా వారు పెన్షన్ సంస్కరణలపై ప్రసంగించారు. కార్యక్రమానికి డాక్టర్ రాధారఘురామ పాత్రుని సంధానకర్తగా వ్యవహరించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.లబ్జనిహర్, డాక్టర్ బిజయ్‌కుమార్, డాక్టర్ ప్రతిమాలతో పాటు పెద్దసంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### ఫుట్ బాల్ జట్టు ప్రతిభ సాదించి

# ఏయూకి మంచి పేరు తేవాలి

### - డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** ఆంధ్రాయూనివర్శిటి ఫుట్ బాల్ జట్టు ప్రతిభ సాధించి ఆంధ్రాయూనివర్శిటికి మంచి పేరు తీసుకురావాలని ఏ యూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. ఏయూ ఇంటర్ యూనివర్శిరి. పోటీలకు ఫుట్ బాల్ ఏయూ జట్టు ప్రయాణం అవుతున్న నేపధ్యంలో క్రీడాకారులకు పలు సూచనలు చేసారు. సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్శిరటీ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైన ఫుట్ బాల్ క్రీడాకారులను అభినందించారు. ఈనెల 24 నుంచి 31 వరకు కాలికట్ యూనివర్శిటిలో సౌత్ ఇండియా యూనివర్శిటి ఫుట్బాల్ పోటీలు జరుగుతున్నాయిని. ఈపోటీల్లో పాల్గొనేందుకు ఏయూ ఫుట్ బాల్ శుక్రవారం ప్రయాణం అవుతుందన్నారు. ఏయూ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఆచార్య ఎ. పల్లవి, డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ లక్షణరెడ్డి, ఫుట్బాల్ జట్టు కోచ్ వై. నరేష్, ఫుట్బాల్ జట్టు కెప్టెన్ బి. నవీన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఏపీఈపీడీసీఎల్‌లో క్రిస్మస్ సంబరాలు



**విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్)లో క్రిస్మస్ వేడుకలు శు క్రవారం ఘనంగా నిర్వహించారు. పవర్ ఎంప్లాయిస్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో 'ప్రీ క్రిస్మస్ సెలెబ్రేషన్స్' పేరుతో కార్పొరేట్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ పాల్గొని కేక్ కట్ చేసి, ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యేసు క్రీస్తు అందించిన ప్రేమ, శాంతి, సేవ సందేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు క్రిస్మస్ గీతాలను ఆలపించి సందడిగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, ఎస్.హరిబాబు, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. వి. రామకృష్ణ ప్రసాద్, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎస్.రాజాబాబు, వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, బి.అశోక్ కుమార్, ఎల్.మహేంద్రనాథ్, ఎల్.దైవప్రసాద్, పి.వెంకటేశ్వరరావు, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం..

### డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ

**సిరిపురం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** బాల్య వివాహ ముక్తభారత్, స్టేట్ యాక్షన్ చైల్డ్ లేబర్, శిశు సంక్షేమ శాఖ మరియు విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్కే బీచ్,పూర్ణ మార్కెట్, ఎంవిపి కాలనీ తదితర ప్రాంతాల్లో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు ర్యాలీగా వెళ్ళి వివిధ షాపుల్ని తనిఖీ చేసారు. ఆయా షాపుల్లో ఉన్న చైల్డ్ లేబర్ ని గుర్తించి వాళ్ళ తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇప్పించారు. చిన్న వయస్సులో పిల్లలకు పెళ్లిళ్లు జరగడం వలన జరిగే అనర్ధాలను కూడా తల్లిదండ్రులకు వివరించారు. 18 సంవత్సరాల లోపు యువతీ యువకులకు వివాహం జరిపితే వచ్చే సామాజిక అనర్ధాలు, రక్తహీనత, ఆరోగ్యం క్షీణించడం త్వరగా ముసలితనం రావడం తదితర అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడతా యన్నారు. అలాగే బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ తరపున బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పిల్లలతో ప్రతిజ్ఞ పిల్లలతో చేయించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ పారా లీగల్ వాలంటీర్స్ పేర్ల భాస్కరరావు, అబ్దుల్ మునీర్, భవాని, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం, యోగ తో మానసిక ఒత్తిడి దూరం...

**– డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి. లత..**



**నరసన్నపేట, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం యోగ, మెడిటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపీనెస్ సెంటర్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. యోగ, ధ్యానం విద్యార్థుల మానసిక ఒత్తిడి తగ్గించి ఏకాగ్రత మెరుగుపరుస్తుందని, నిత్య జీవితంలో యోగ మంచి ఫలితాలు ఇస్తుందని ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత అన్నారు. శ్వాస ఆధారంగా ప్రాణ శక్తిని ప్రసరింపజేసి ఆరోగ్యంగా ఆనందంగా ఉండేందుకు అవసరమైన సుదర్శన క్రియ గురించి యోగా గురువు దేసుళ్ళ సురేంద్ర వివరించారు. విద్యార్థిని విద్యార్థులతో ధ్యానం యోగ కార్యక్రమాలు చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శాంతి హెమ్, ఢిల్లీశ్వరరావు, శ్రీవిద్య, పవిత్ర, లక్ష్మీ తనూజ, క ృష?వేణి, గిరీష్, ఉమామహేశ్వరరావు, రాంబాబు, అధ్యాపక బ ృందం, సిబ్బంది, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోతుగెడ్డ ఆధ్వర్యంలో రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుక



**కొత్తూరు, డిశంబర్ 18, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో నిర్వహించారు. అభిమానులు నాయకులు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి యువ నేతకు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులకు ఒకరికొకరు కేక్ తినిపించుకొని సంతోషం వ్యక్తం చేశారు.ఉత్తరాంధ్ర అభివ ృద్ధికి కేంద్ర మంత్రి చేసిన చేసిన సేవలను కొనియాడారు.దేశ రాసజకీయాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు కార్యక్రమం లో లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు,వడమ శ్రీనివాసరావు, పడాల వెంకట కృష తో సహా పలువురు యంపిటిసిలు, సర్పంచ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రాపాక,బద్రి పరామర్శ.



**పలాస, డిసెంబరు 19, మేజర్‌న్యూస్:** వజ్రపుకొత్తూరు మండలం అనంతగిరి గ్రామానికి చెందిన బందాపు సాయమ్మ ఇటీవల మృతి చెందింది. సీనియర్ జర్నలిస్ట్, ఈ క్షణం సాయంకాల దినపత్రిక ఎడిటర్ బందాపు తిరుమలరావు (సాక్షి తిరుమల) మాతృమూర్తి సాయమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అఖిల భారత యాదవ మహాసభ కార్యవర్గం జిల్లా ఉపాధ్యక్షులు రాపాక చిన్నారావు యాదవ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు మరియు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బద్రి సీతమ్మ యాదవ్, జిల్లా కార్యదర్శులు ధర్మాన వెంకట రమణ యాదవ్,కోరాడ లింగమూర్తి యాదవ్ శుక్రవారం అనంతగిరి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.మృతి చెందిన సాయమ్మ కు శ్రద్ధాంజలి ఘటించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## పేదల ఆరోగ్యానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్



**-ఎమ్మెల్యే కూన రవికుమార్**

**ఆమదాలవలస, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** పేదల ఆరోగ్యానికి రక్షణగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం గోపినగర్ గ్రామానికి చెందిన తమ్మినేని పార్వతికి అనారోగ్యం నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో ఎమర్జెన్సీ విభాగం లో బ్రెయిన్ స్ట్రోక్ ట్రీట్మెంట్ జరుగుతుంది. వీరికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం స్థానిక ఎమ్మెల్యే రవికుమార్ కు దరఖాస్తు పెట్టుకున్నారు. వైద్య చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే వెంటనే స్పందించి దరఖాస్తు పెట్టుకున్న 24 గంటల్లోనే సీఎంఆర్ఎఫ్ విభాగం అధికారులతో మాట్లాడి అత్యంత వేగంగా ఆ కుటుంబానికి వైద్యసాయం నిమిత్తం రూ. 6 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తమ్మినేని పార్వతి కుటుంబానికి శుక్రవారం అందజేశారు. వైద్య పరంగా 24 గంటల్లోనే సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఈ సొమ్మును అందజేయడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రయాణికులకు పూర్తిస్థాయి ప్రజా రవాణా సౌకర్యాన్ని కల్పించండి

**పాతపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** వివిధ కారణాలతో రద్దు చేయబడిన బస్సు సర్వీసులను మరల ప్రారంభించి మరియు ప్రస్తుతం ప్రయాణికుల ప్రయాణ అవసరాలకు అనుగుణంగా వివిధ మార్గాలలో నూతనంగా మరికొన్ని బస్సు సర్వీసులను ప్రారంభించి ప్రస్తుతం ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఈ ప్రయాణ సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీ సిహెచ్ అప్పలనారాయణ గారిని డిపో 2 మేనేజర్ శ్రీ కె ఆర్ ఎస్ శర్మ గారితో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాజ సేవకుడు మరియు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బి నారాయణమూర్తి కోరారు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం అయిన ఈ పాతపట్నం ప్రాంతం సువిశాల భూభాగంలో అధిక జనాభా కలిగిన వెనుకబడిన ప్రాంతము ఈ ప్రాంత ప్రజలు దైనందిన జీవితంలో వారి ప్రయాణ అవసరాల కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నడిపే బస్సులపైనే ఆధారపడి ప్రయాణం సాగిస్తూ ఉంటారు ఈ రాష్ట్ర భూభాగానికి ఆఖరిగా ప్రసిద్ధ మహేంద్ర తనయ నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రయాణికుల విశ్రాంతి భవనం నుండి దూర ప్రాంతాలకు మరియు దూర ప్రాంతాల నుండి ఈ విశ్రాంతి భవనాన్ని కలుపుకొని దూర ప్రాంతాలకు సంస్థ నడిపే అనేక బస్సులు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ ఉండేవి అందులో వివిధ కారణాలతో టెక్కలి పాతపట్నం ఆఖరి సర్వీసును పాతపట్నం తెంబూరు మీదుగా శ్రీకాకుళం శ్రీకాకుళం రుగడ పలాస పాతపట్నం మీదుగా పార్వతీపురం పాతపట్నం పాలకొండ వరకు ఉండే ఈ సర్వీసులన్నియు రద్దు చేయడం వలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతూ ఉన్నారు అని అందువలన ప్రస్తుతం ప్రయాణికుల ప్రయాణ అవసరాలకు అనుగుణంగా మరల ప్రారంభించాలని మరియు టెక్కలి రెవిన్యూ డివిజనల్ కార్యాలయానికి వెళ్లే వారి కోసం పాతపట్నం నియోజకవర్గంలోని ప్రధాన ప్రాంతాలను కలుపుతూ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరడం జరిగింది అదేవిధంగా శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ కి ఫలక్ నుమా మరియు



కోణార్క్ ఎక్స్ప్రెస్ లాంటి ప్రధాన రైళ్ల రాకపోకల సమయాలకు బస్సుల సౌకర్యాలు లేనందున ప్రయాణికులు ప్రైవేటు వాహనాలపై ఆధారపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉన్నందున ఆ సమయాలకు పాతపట్నం నుండి బస్సు సౌకర్యాన్ని కల్పించడంతోపాటు పాతపట్నం హిరమండలం మధ్య కనీస రాత్రివేళల వరకు బస్సుల సౌకర్యాన్ని కల్పించాలని ఇదివరకే సంబంధిత ప్రజా రవాణా అధికారులకు కోరడం జరిగింది అని అన్నారు అందుకు వారు టెక్కలి పాతపట్నం మధ్య బస్సుల ప్రయాణాల సంఖ్యను మాత్రమే పెంచి శ్రీకాకుళం పాతపట్నం మధ్య కొన్ని సర్వీసులను మరియు దూర ప్రాంతాల నుండి కొన్ని వేగవంతమైన సర్వీసులను ప్రారంభించడంతోపాటు టెక్కలి కొత్తూరు సర్వీసును ప్రారంభించి మరల రద్దు చేయడం జరిగింది అని అందువలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అందువలన ఈ రద్దు చేసిన సర్వీసులతోపాటు నూతనంగా మరికొన్ని ఆ సర్వీసులను కూడా ప్రారంభించి ప్రస్తుతం ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఈ ప్రయాణ సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది అని అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యల పరిష్కారానికి క ృషి చేయడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు అని బి నారాయణమూర్తి అన్నారు.

## డ్రగ్స్ కి వ్యతిరేకంగా అభ్యుదయం సైకిల్ యాత్ర...

**– మత్తు రహిత సమాజానికి అందరూ కృషి చేయాలి..**

**– ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.**



**నరసన్నపేట, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో నిర్వహించిన అభ్యుదయం సైకిల్ యాత్రలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సత్యవరం జంక్షన్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీగా వెళ్లారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ మత్తు రహిత సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి స్పష్టం చేశారు.మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టిన “అభ్యుదయం సైకిల్ యాత్ర” గొప్ప సామాజిక ఉద్యమమని అభివర్ణించారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మత్తు పదార్థాలు వ్యక్తి జీవితాన్నే కాదు, కుటుంబం, సమాజం భవిష్యత్తునూ నాశనం చేస్తాయని హెచ్చరించారు.నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ ప్రతి పౌరుడు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ఉందని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు, స్వఛ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సహకరించాలని పిలుపునిచ్చారు.గ్రామ స్థాయి నుంచి మత్తు వ్యతిరేక ఉద్యమం విస్తరించాలని బగ్గు అర్చన అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, నరసన్నపేట సర్కిల్ సిఐ,ఎస్ఐలు, పోలీసులు, విద్యా సంస్థల ప్రతినిధులు విద్యార్థులు, కూటమి నాయకులు,కార్యకర్తలు అన్ని శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**– డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్**



**రణస్థలం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం జె ఆర్ పురం సీతంవలస గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలనీ, ఓసీ కాలనీ, సేగిడిపేట లో పర్యటించి పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించారు. డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు పరిశుభ్రత పాటించాలని తాగునీరు. వృధా చేయవద్దని. చెత్తలు ఇంటి చుట్టూ ఉంచుకోవద్దని వార్డు ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ , శానిటేషన్ పనుల పర్యవేక్షకులు వడ్డాది పానీ కుమార్, వార్డ్ ప్రజలు యువత తదితరులు ఉన్నారు.

# ఐ ఐ ఏం విశాఖపట్నం 14వ ఇండియా ఫైనాన్స్ కాన్ఫరెన్స్ ఐఎఫ్ సి నిర్వహణ




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** ఐ ఐ ఏం విశాఖపట్నం 14వ ఇండియా ఫైనాన్స్ కాన్ఫరెన్స్ ఐఎఫ్ సి నిర్వహించింది, డిసెంబర్ 18 నుండి 20 వరకు జరగనుంది. ఈ మూడు రోజుల అంతర్జాతీయ సమావేశం ఆర్థిక అకౌంటింగ్ పరిశోధన రంగంలో అత్యంత ముఖ్యమైన వార్షిక సమావేశాలలో ఒకటిగా నిలిచింది.ఈ సమావేశం పదహారు ఇతివృత్తాల చుట్టూ నిర్మించబడింది, వీటిలో కార్పొరేట్ ఫైనాన్స్, ఆర్థిక సంస్థలు నిబంధనలు, అకౌంటింగ్ మరియు ఆడిటింగ్, ఆర్థిక మార్కెట్లు మరియు రిస్క్ నిర్వహణ, ఆర్థిక అక్షరాస్యత ఆర్థిక విద్య, భీమా, పునఃభీమా మరియు పెన్షన్ నిధులు, స్థిరమైన వాతావరణ ఫైనాన్స్ వంటి సమకాలీన ఆర్థిక పరిశోధన రంగాలు ఉన్నాయి. సమావేశంలో ముగ్గురు ప్రముఖ ప్రపంచ పండితులు కీలక ప్రసంగాలు చేశారు. జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలో ఫైనాన్స్ డైరెక్టర్ రాబర్ట్ ఇ. మెక్‌డొనఫ్ ప్రొఫెసర్ రీనా అగర్వాల్ సెయింట్ లూయిస్ విశ్వవిద్యాలయంలో ఎడ్వర్డ్ జోన్స్ వున్నారు. "సాంప్రదాయ నుండి డిజిటల్ వరకు భారతదేశ ఆర్థిక ఆవిష్కరణ ప్రయాణం" అనే శీర్షికతో జరిగిన పరిశ్రమ ప్యానెల్ చర్చ ఈ సమావేశంలో కీలకమైన అంశంగా నిలిచింది, ఇది భారతదేశ అభివృద్ధి చెందుతున్న ఆర్థిక పర్యావరణ వ్యవస్థపై విలువైన అంతర్దృష్టులను అందించింది. ఈ ప్యానెల్‌లో బ్లాక్‌రాక్, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఏం సి క్స్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఎన్ ఎస్ ఈ అసోసియేషన్ ఆఫ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ ఏ సి సి ఏ వంటి ప్రముఖ సంస్థల నుండి సీనియర్ ప్రతినిధులు ఉన్నారు.

# మండల స్థాయి కెరీర్ ఫెస్ట్ లో వివిధ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

**పద్మనాభం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** స్థానిక చిట్టి వలస జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు మండలములోని ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన కెరీర్ ఫెస్ట్ లో చిట్టివలస డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని కె. వెంకట గౌరీ దీపిక కెరీర్ మోడల్ కాంపిటీషన్లో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి కి ఎన్నికయింది. అదేవిధంగా వృత్తిపరమైన డ్రెస్ కాంపిటీషన్లో చిట్టివలస జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థినిలు మోక్ష శ్రీ మరియు ఆశ మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలియజేశారు. పోస్టర్ కాంపిటీషన్లో పండిత నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రణవ్ జిల్లా స్థాయికి అదే విధంగా చిత్రలేఖనం కాంపిటీషన్లో కేజీబీవీ భీమునిపట్నం విద్యార్థిని కె. మౌనిక కూడా ఆయా కేటగిరీలో జిల్లా స్థాయికి ఎన్నికయ్యారని ఈ కార్యక్రమానికి ఆతిథ్యం ఇచ్చిన ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి టి.శివ జ్యోతి అన్నారు. కెరీర్ ప్రారంభంలో ప్రతి ఒక్కరూ ఆచితూచి అడుగు వేయాలని



ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల శిక్షణలో సరైన నిర్ణయం తీసుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పెరుగుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ తమనుతాము మలుచుకోవాలని ఉపాధ్యాయుడు అప్పలరాజు తెలిపారు. పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని మరో ఉపాధ్యాయుడు ఐ.వెంకటరావు తెలియజేశారు. విజేతలను మండల విద్యాశాఖాధికారుణులు1,2 ఎం.శివరాణి, ఏ. జయప్రద అభినందించారు.

# అనకాపల్లిలో మేయర్ సుడిగాలి పర్యటన

**– అనకాపల్లిలో ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను పరిశీలించిన నగర మేయర్**

**విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వఛతంధ్ర కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి విచ్చేయుచున్న సందర్భంగా ఆయా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ పరిధి అనకాపల్లి జిల్లాలోని వై జంక్షన్, రింగ్ రోడ్డు, నెయ్యల వీధి, పిల్లా వీధి, ఫిష్ మార్కెట్ తదితర ప్రాంతాలలో కార్పొరేటర్లు మాదంశెట్టి చిన్న తల్లి, కొణతాల నీలిమ, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఇతర అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధి అనకాపల్లి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి స్వరా?ంధ్ర - స్వఛఠేద కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేయుచున్నందున జీవీఎంసీ తరపున చేపడుతున్న పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వై జంక్షన్ వద్ద హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అనంతరం నెయ్యిల వీధి, పిల్లా వీధి, ఫిష్ మార్కెట్ తదితర ప్రాంతాలలో



సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, కాలువలలో పూడికలు యుద్ధ ప్రాతిపదికన తొలగించాలన్నారు. అలాగే రోడ్లపై పశు సంచారం లేకుండా చూడాలని సిటీ వెటర్నరీ అధికారులను ఆదేశించారు. పూడికలు, భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చూడాలని, ఆయా ప్రాంతాల్లో మొక్కలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, అవసరమైనచోట్ల కొత్త మొక్కలను నాటించి, వేపుగా పెరిగిన మొక్కలను ఆకర్షణీయంగా ట్రిమ్మింగ్ చేయాలన్నారు. రోడ్లపై ఉన్న గుంతలకు ప్యాచ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో టిడిపి నాయకులు నీలి బాబు, కొణతాల భాస్కర్, సహాయ వైద్యాధికారి తులసి, సిటీ వెటర్నరీ ఆఫీసర్ రవికుమార్, జీవీఎంసీ ఇతర అధికారులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 21 వినతులు

**– జీవీఎంసీ సీసీపీ ఎ.ప్రభాకారరావు**

**విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 21 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేఉదుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 21 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 05, ఈస్ట్ జోన్ కు 08, సౌత్ జోన్ కు 01, నార్త్ జోన్ కు 04, గాజువాక జోన్ కు 02, పెందుర్తి జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనద న్నారు.పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

## అనురాగ్ మోంటెస్సోరి స్కూల్
# వార్షిక క్రీడా దినోత్సవం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** అనురాగ్ మోంటెస్సోరి స్కూల్ వార్షిక క్రీడా దినోత్సవం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల నిర్వహణ బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే విమెన్ వెల్ఫేర్ ఆర్గనైజషన్ అధ్యక్షురాలు జ్యోత్స్నా బోహ్రా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు మార్చ్ పాస్ట్ టార్చ్ వెలిగింపు కార్యక్రమంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు రన్నింగ్ రేసెస్, రిలే రేసెస్, సాక్ రేసెస్, ఫ్రాగ్ జంప్స్, మరియు లెమన్-అండ్-స్పూన్ రేస్ వంటి వివిధ క్రీడలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు విద్యార్థులలో సహచర భావం, ఆరోగ్యకరమైన పోటీ పట్టుదల వంటి విలువలను పెంపొందించాయి. వైస్ ప్రెసిడెంట్ గాయత్రి సంతరామ్, సెక్రటరీ అంకితా శర్మ, సభ్యులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులను ప్రోత్సహించారు. ఫిట్ ఇండియా వంటి కార్యక్రమాలను ప్రోత్సహించారు.

# చంద్రబాబు నిర్ణయం అభినందనీయం

## లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి



**విశాఖపట్నం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలోబుధ, గురువారం,జరిగిన రెండు రోజుల కలెక్టర్ల,ఎస్పీల సదస్సులోముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న అద్భుతమైన నిర్ణయానికి లోక్ సత్తా నుండి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి జిల్లాలో క్యాన్సర్ రోగులు,హెచ్.ఐ. వి.రోగులు, విభిన్న ప్రతిభావంతులతో పాటుగా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారిని ఆదుకునేందుకు వీలుగా ప్రతి జిల్లాలోని ఇంచార్జి మంత్రి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 200 వందల కొత్త పించన్లు మంజూరు చేసే అవకాశం కల్పించడం గొప్ప విషయమని, లోక్ సత్తా అధినేత డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ తొలి నుండి పరిపాలనా వికేంద్రీకరణ కోరుకుంటున్నారని,ఏపీ లోక్ సత్తా నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి అత్యవస సమయాల్లో పేదలను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ కి తగిన అధికారాలు ఇవ్వాలని కోరుతూ లేఖలు రాసామని చంద్రబాబు నాయుడు స్పందించి తగిన నిర్ణయం తీసుకోవడం తో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని భీశెట్టి ఆనందం వ్యక్తం చేశారు,రాష్ట్ర వ్యాప్తంగా భూ వివాదాల్లో నేతల ప్రమేయాల్ని అడ్డుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని, అధికారులను ప్రతి రోజూ, టిసి,వీసి,(టెలికాన్ఫరెన్సు,వీడియో కాన్ఫరెన్స్,పేరుతో )అసలు పని చెయ్యకుండా నలిపేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని,రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు ప్రతిరోజు సాయంత్రం నాలుగు నుండి ఐదు వరకూ సందర్శకులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని భీశెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కోరారు,ఈ సమావేశంలో జలంత్రి రామచంద్రరాజు,ఇప్పలవలస గోపి,యాగాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూశించిన పీఓ పై పోలీసులకు పిర్యాదు

**- స్థానిక నాలుగు రోడ్లు జంక్షన్ లో అంగన్వాడీ లు ఆందోళన**

**- పీఓ ఉమా జానకి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**కొత్తూరు, డిశంబర్ 19, మేజర్‌న్యూస్:** కొత్తూరు ఐసిడియస్ ప్రాజక్టు అధికారిని తనను కులం పేరుతో దూషించి కొట్టిందని, ఆమెపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం స్థానిక నాలుగు రోడ్లు జంక్షన్ లో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఆందోళన చేపట్టారు. విధుల్లో ఉన్న తనపై చేయి చేసుకొని అవమానించారని వారు తెలిపారు. జరిగిన సంఘటన పై యస్ టి కులానికి చెందిన ఆయా కుండంగి నర్సమ్మ పోలీసులకు పిర్యాదు చేసింది.నేను సుమారు 30 సంవత్సరాలు నుండి మెట్టూరు కేంద్రం లో ఆయగా పనిచేస్తున్నాన నినర్సమ్మ తెలియ జేసింది. అంగన్వాడీ టీచర్ మధురవేణి వ్యక్తిగత పనులపై సెలవు పెట్టారని, అదే సమయంలో పీఓ కేంద్రానికి తనికీ కోసం పీఓ వచ్చారని పిర్యాదు లో పేర్కొందీ. పీఓ ఉమాజానకి తన సెల్ ఫోన్తో సెంటర్ మొత్తం వీడియో , ఫోటోలు తీసుకొని స్థాక్ రిజిష్టర్ పరిశీలించారని ఆమె పోలీసులకు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొంది. అంగన్వాడీ కేంద్రమా ఇది స్మశానమా అని ఆగ్రహం వ్యక్తం చేశారని , సమాధానం చెప్పే లోపు నన్ను కులం పేరుతో దూషించి




సవరదాన అంటూ కులం పేరుతో దూషించి కొట్టారని పిర్యాదు లో పేర్కొంది.అంగన్వాడీ టీచర్ లేకపోవడం వలన నేటి వరకు పిర్యాదు చేయలేక పోయానని ఆయా కుండంగి నరసమ్మ వెల్లడించింది.అందువల్ల పీఓ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు, అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్లు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు సీఎం చంద్రబాబు పాలనకు నిలువెత్తు నిదర్శనం

**- చంద్రబాబు నేతృత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి**

**- టిడిపి పలాస నేత దువ్వాడ శ్రీకాంత్**



**పలాస, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు సీఎం చంద్రబాబు పాలనకు నిలువెత్తు నిదర్శనం అని, చంద్రబాబు నేత ృత్వంలోనే రాష్ట్రం అభివ ృద్ధి చెందుతుందని సీనియర్ నాయకులు,పలాస తెదేపా నేత దువ్వాడ శ్రీకాంత్ పేర్కొన్నారు.శుక్రవారం పలాసలో గల ఆయన స్వగ ృహం లో మాట్లాడుతూ.. నాడు ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఎన్నో విప్లవాత్మకమైన పరిపాలన సంస్కరణలు తీసుకువచ్చి,నాలుగవ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. మరింత రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారని శ్రీకాంత్ ఆయనను కొనియాడారు.గత ప్రభుత్వంలో సంక్షోభంలో పడిన రాష్ట్రాన్ని కేవలం 18 నెలల కాలంలోనే వివిధ సంస్కరణలు తీసుకువచ్చి అమలు చేశారన్నారు.రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేలా ఇప్పటికే 25 పాలసీలు తెచ్చారన్నారు.దీంతో పాటు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా పారిశ్రామికవేత్తలకు ఇచ్చే ప్రోత్సాహకాలు కోసం ఎస్కో ఖాతా తెరవాలని నిర?యించారు.ఇలాంటి అనేక ప్రోత్సాహకాలు తోపాటు పాలసీలను రూపొందించిన ముఖ్యమంత్రి చంద్రబాబును దేశంలో గుర్తింపుగా ఎకనామిక్ టైమ్స్ అవార్డు ప్రకటించడం హర్షనీయమన్నారు.'బిజినెస్ రెఫార్మర్ ఆఫ్ ద ఇయర్' గా ముఖ్యమంత్రి చంద్రబాబు ను దేశంలోనే వివిధ ప్రముఖులతో కూడిన జ్యూరీ ఎంపిక చేసిందన్నారు.ప్రతిరోజు కొత్తగా ఆలోచించాలని సీఎం చంద్రబాబు ప్రేరణ ఇస్తుంటారని,ఆయన ఒక జనరేషన్ ముందే ఆలోచిస్తారని,దేశంలో ఆర్థిక సంస్కరణలు తొలిసారిగా స్వీకరించిన రాష్ట్రంగా అప్పట్లో ఏపీని నిలిపిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు.పవర్ సెక్టార్ రి ఫార్మర్ కు శ్రీకారం చుట్టింది ఆయనే అని అన్నారు.ముఖ్యమంత్రి ఎప్పుడూ గుర్తింపు కోసం కాకుండా.. ప్రజల సంత ృప్తి కోసమే ఆయన పని చేస్తున్నారన్నారు.చంద్రబాబు నాయకత్వంతో టిడిపి శ్రేణులతో కలిసి పని చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.సీఎం చంద్రబాబుకు ఈ అవార్డు రావడం కూటమి ప్రభుత్వ దార్శనికత విశ్వాసాన్ని స్పష్టం చేసిందన్నారు.ప్రధానంగా శ్రీకాకుళం జిల్లా అభివ ృద్ధిలో భాగంగా మూలపేట పోర్టు నిర్మాణం పనులు వేగవంతం చేయడమే కాక,పలాస నియోజకవర్గ అభివ ృద్ధిలో కూడా స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రతిపాదించిన అభివ ృద్ధి పనులు అన్నిటికీ ఆమోదం తెలిపి పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తో పాటు పలాస అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష కు అభినందనలు తెలుపుతున్నట్లు దువ్వాడ శ్రీకాంత్ స్పష్టం చేశారు.

# ప్రఖ్యాత శిల్పి రామ్ వంజి సుతార్ మృతి పట్ల సంతాపం

**శ్రీకాకుళం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** భారతీయ శిల్పకళా రంగానికి విశేషమైన సేవలు అందించిన ప్రఖ్యాత శిల్పి పద్మభూషణ్ రామ్ వంజి సుతార్ మరణం శిల్పకళా రంగానికి తీరని లోటు అని జిల్లాకు చెందిన ప్రముఖ శిల్పి కళారత్న దివిలి అప్పారావు పేర్కొన్నారు. వంద సంవత్సరాల వయస్సులో అనారోగ్యంతో గురువారం వేకువజామున ఢిల్లీలో మ ృతి చెందిన సుతార్ మరణం పట్ల వీరు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందరరేగా సుతార్ తో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఢిల్లీలో ఉన్న రామ్ సుతార్ ఆర్ట్ స్టుడియోలో సుతార్ ని పలుమార్లు గౌరవపూర్యకంగా కలిసినప్పుడు శిల్పకళ విశేషాల్ని వివరిస్తూ, తన శిల్పకళా నైపుణ్యాన్ని సుతార్ ప్రశంసించారని తెలిపారు. శిల్పకళలో సుతార్ గారి శైలి, వారి ప్రతిభ అనన్య సామాన్యమైనదని భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వారి కళాఖండాలు ఎందరికో సూర్తేని ఇస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే ఎత్తయిన స్టాట్యూ ఆఫ్ యూనిటీ విగ్రహం సుతార్ గారి అసమాన్యమైన ప్రతిభకు నిదర్శనమని శిల్పి దివిలి పేర్కొన్నారు. శిల్పకళా రంగానికి సుతార్ అందించిన విశేషమైన సేవలకు గాను వారికి భారతరత్న పురస్కారం కేంద్రం ప్రకటించాలని కోరారు.



# పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలి



**- ఎంపీడీవో రమేష్ నాయుడు**

**పలాస, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని వజ్రపుకొత్తూరు ఎంపీడీవో ఎన్ రమేష్ నాయుడు కోరారు.వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి శివ సాగర్ బీచ్ వద్ద శుక్రవారం ఉద్యోగ,ఉపాధ్యాయ,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో రమేష్ నాయుడు మాట్లాడుతూ పర్యావరణ హితం కోరి, ప్రజలు ఏకతాటిపై వచ్చి మొక్కలను నాటి, పచ్చదనాన్ని పెంచాలని కోరారు.గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ పర్యావరణ కోసం,సమాజ హితం కోసం, ప్రజలతో పాటు యువత మరియు మీడియా సభ్యులు సహకారం చాలా అవసరమని మొక్కలు నాటడం తో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు.అనంతరం బీచ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను సేకరించి శుభ్రపరిచారు.కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మండల డిప్యూటీ తహసిల్దార్ కొర్ల శ్రావణ్ కుమార్,సబ్ ట్రెజరీ అధికారి పి మన్మధరావు,ఇరిగేషన్ అధికారి పి శ్రీనివాసరావు,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు మధుబాబు, సిక్కోలు జానపద కళావేదిక అధ్యక్షుడు రాపాక ధనరాజ్,జానపద కళాకారుడు, రంగస్థల నటుడు డాక్టర్ కుమార్ నాయక్, జీడి రైతు సంఘం నాయకుడు తెప్పల అజయ్ కుమార్, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిల వినోద్ కుమార్, ఉపాధ్యాయులు జగదీశ్వర రావు,బోకర దుర్యోధన, ముంజేటి కిరణ్ కుమార్, ఫార్మసీ ఆఫీసర్ ఆర్ సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్ రిషికేశ్వరరావు, గ్రీన్ ఆర్మీ సభ్యులు నూకల హేమ సుందర్, హుస్సేన్ తో పాటు పలాస,వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా అధ్యక్షులు రమేష్ కు సన్మానం



**ఆమదాలవలస, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** జిల్లా టిడిపి అధ్యక్షుడు గా మొదలవలస రమేష్ ను నియామకం టిడిపి పార్టీ చేసిన సందరరేగా ఉత్తరాంధ్ర కళింగ సంఘ నాయకుడు జనార్దన రావు శుక్రవారం రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ సందరరేగా పార్టీ అభివ ృద్ధి సాధించే విధంగా అందరినీ సమన్వయ పరుస్తూ రానున్న స్థానిక సంస్థల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా క ృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ మీపై ఉన్న ఎంతో నమ్మకంతో ఇచ్చిన అధ్యక్ష పదవికి ఉన్నే తెచ్చే విధంగా పనిచేయాలని జనార్దన్ రావు ఆకాంక్షించారు. అలాగే ఈ సందరరేగా ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరము డిసెంబర్ 28న జరిగే ఎచ్చెర్ల వద్ద చౌదరి సత్యనారాయణ తోట వద్ద ఈనెల 28వ తేదీన కళింగ వనభోజన కార్యక్రమం నిర్వహించనున్న విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర కళింగ సంఘ నాయకులు పేడాడ జనార్దన్ రావు స్థానిక కళింగ సంఘ నాయకులతో కలిసి కార్యాచరణ పై చర్చించారు. ఈ పరిశీలనలో ఉత్తరాంధ్ర కళింగ సంఘ నాయకులు సనపల రమణారావు కంచరాన మురళీధర్ రావు వెంకట్రావు టి ఏ నాయుడు జివి రమణతదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే వ్యక్తిత్వ వికాసానికి పునాది




**ఎచ్చెర్ల, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో సామాజిక స్ప ృహను పెంపొందించడమే కాకుండా, వారి వ్యక్తిత్వ వికాసానికి సామాజిక సేవ ఒక బలమైన పునాదిగా నిలుస్తుందని ఆర్జీయూకేటీ శ్రీకాకుళం ప్రాంగణ డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ పేర్కొన్నారు. వర్సిటీ డైరెక్టర్ బాలాజీ, ఏఓ ముని రామక ృష?, డీన్ శివరామక ృష?ల ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో శుక్రవారం పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్.ఎం.పురం, ఎచ్చెర్ల గ్రామాల్లో నిర్వహించిన సదస్సులో నరసన్నపేట డిప్యూటీ తహశీల్దార్ పి. శ్రీనివాసరావు పాల్గొని వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఎచ్చెర్ల అసిరితల్లి ఆలయ ప్రాంగణంలో యోగా ఫ్యాకల్టీ రఘురాం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి వాలంటీర్లు యోగా, ధ్యానం నిర్వహించారు. గ్రామాల్లో చైతన్యమే లక్ష్యంగా జరిగిన ఈ పర్యటనలో భాగంగా.. ఎస్.ఎం.పురంలో పశువైద్యాధికారి డా. జి. సురేష్ కుమార్ పాడి అభివ ృద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు. కేశవరావుపేటలో సచివాలయం, పాఠశాల పరిసరాలను వాలంటీర్లు శుభ్రం చేయగా.. బురిడి కంచరాం గ్రామంలో రోడ్డు భద్రత, స్త్రీ-పురుష సమానత్వం, మాదకద్రవ్యాల వ్యతిరేకతపై ప్రదర్శనలు చేపట్టారు. ఎస్.ఎస్.ఆర్ పురంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా. పెద్దింటి ముకుందరావు, ప్రోగ్రాం అధికారులు డా. వి. సింహాచలం, డా. బి. శ్రీధర్, పి. గాయత్రి, టి. అసిరినాయుడు, ఆర్. పద్మావతి పాల్గొన్నారు.

# స్టడీ అవర్స్ తో అదనపు ప్రయోజనం..

**- మెరుగైన ఫలితాలకు ఉపాధ్యాయుల కృషి చేయాలి.**

**- ఎంఈఓ శాంతారావు..**



**నరసన్నపేట, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్ ను ఎంఈఓ ఉప్పాడ శాంతారావు శుక్రవారం పరిశీలించారు. 100% ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికను కచ్చితంగా అమలు చేస్తూ విద్యార్థులకు తర్ఫీదును అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తూ ఉత్తీర్ణత పొందేందుకు అవసరమైన సహాయాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు అందరూ స్టడీ అవర్స్ ను వినియోగించుకోవాలని, సందేహాలను నివృత్తి చేసుకొని పట్టణాన్ని కొనసాగించాలని సూచించారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా స్టడీ అవర్స్ కు హాజరుకావాలని, విద్యార్థులకు పరీక్షలపై అవగాహన పెంచి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కారకులు కావాలని విజ్ఞప్తి చేశారు.

# త్రి టౌన్ లో కార్డన్ అండ్ సెర్చ్..

## సరైన పత్రాలు లేని 7 ద్విచక్ర వాహనాలు,ఆటో సీజ్..







**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

త్రి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణ దృష్ట్యా నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో పోలీసులు పలు ప్రాంతాల్లో "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ నిర్వహించారు. ప్రతి ఇంటిని నిశితంగా తనిఖీ చేశారు.అనుమానితులును ప్రశించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధార్ కార్డులు చూసి క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే సరైన ధృవపత్రాలు లేని ఏడూ బైక్ లు, ఒక ఆటోను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.అలాగే ప్రతి ఒక్కరికి నేరాల పై అవగాహన కల్పించారు.మీ చుట్టూ ఏదైనా జరిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# ప్రజలకు మెరుగైన పాలన పంచాయతీలు విభజన జరగాలి

**– గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ భానోజీ నాయుడు**



**రణస్థలం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం పంచాయితీ లో ప్రజల సౌలభ్యం కోసం గ్రామ సభను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మేజర్ పంచాయతీ కావున కొన్ని గ్రామాలను విడదీసి వేరే పంచాయతీలుగా చేయాలనే ఆలోచనతో ఈ సభ నిర్వహించడం జరిగినది. పెద్దలు విభజనకు సుముఖత చూపడం జరిగినది. తగు నిర్ణయము . ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్పంచ్ మహాదాసు రమణయ్య, ఎక్స్ సర్పంచ్ కరిమజ్జి భాస్కర రావు, రామ్ పంతులు, జీవి పంతులు, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట్రావు, ఎంపీటీసీ కరిమజ్జి రమణ, వాళ్ళ రమణ, ఏఎంసీ ప్రతినిధి అప్పలనాయుడు, కరిమజ్జి మల్లేశ్ , సెక్రటరీ మురళీమోహన్, చంద్రీ నాయుడు, కరిమజ్జి అప్పలనాయుడు గోర్లే హరి, లంక రమణ చందక రమణ, కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, పెద్దలు, వార్డు మెంబర్లు, యువత పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం రద్దు దుర్మార్గం

**సిపియం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్, సీనియర్ నాయకులు ఈశ్వరమ్మ**

**కొత్తూరు, డిశంబర్ 19, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను రద్దు చేస్తూ జీ -రాం -జీ అనే నూతన చట్టం లోక్ సభ లో ఆమో దింప చేయడం దుర్మార్గమైన చర్యని సిపియం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్, సీనియర్ నాయకురాలు అన్నారు. ఈ దినం ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయానికి నిరసిస్తూ కొత్తూరు మండలం ఇరపాడు గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద మూతికి నల్ల రిబ్బన్లు కట్టి మౌన దీక్ష చేపట్టారు. యం యన్ ఆర్ జి యస్ ఎవరి దయతో వచ్చిన పథకం కాదని ప్రజా పోరాటలతో సాధించుకొన్న చట్టభద్ధమైన ఉపాధి హక్కు ఉపాధి ఆధారిత చట్టాన్ని రద్దు చేసి ఉపాధిని కేంద్ర ప్రభుత్వం ఇవ్వబడే బిక్షగా మార్చడం ఈ బిల్లు లోని అసలు ఉద్దేశ్యమని అన్నారు.ఈ బిల్లు పార్లమెంట్ లో చర్చలేకుండ ప్రజా



స్వామ్య సాంప్రదాయాలు తుంగ లోనికి తొక్కి ఆమోదించారని అన్నారు.ప్రతి పక్షాలకు మాట్లాడేసమయం ఇవ్వకుండా సెలక్ట్ కమిటీ కి పంపాలన్న డిమాండ్ ను తిరస్కరించారని అన్నారు.రెండు రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పాణి పొందే హక్కు చట్టాన్ని బులడోజర్ తో కూల్చివేశారని అన్నారు. ఆందోళన కార్యక్రమంలో సీపీయం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భార్య, కూతురు కనిపించట్లేదని భీమిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**పద్మనాభం, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** భీమిలి పట్నం మండలం పోలీస్ స్టేషన్ వారు ఇచ్చిన సమాచారం మేరకు భీమిలి పట్నం మండలం జీరుపేట గ్రామానికి చెందిన పిలక శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిలక శ్రీనివాసరెడ్డి భార్య పిలక రాంబాయి(34 )తన కుమార్తె పిలక వనిత(19) ఈనెల 15వ తారీఖు నుంచి కనిపించడం లేదని భీమిలి పట్నం పోలీస్ స్టేషన్లోని ఫిర్యాదు చేయడం జరిగినది. శ్రీనివాస్ రెడ్డి ఓ టిఫిన్ షాపులో పనిచేస్తూ కుటుంబ పోషన చేస్తూ ఉన్నాడు. 15వ తారీఖున ఎప్పటిలాగే టిఫిన్ షాప్ లో పని ముగించుకొని ఇంటికి రాగా ఇంటి వద్ద ఇంటి తాళాలు వారు ఎప్పటిలాగే షూలో పెట్టుకుని ఉంచుతారు. ఆ తాళాలను తీసి తలుపు తీయగా భార్య కూతురు కనిపించకపోగా, ఇంటి లోపలికి వెళ్లి చూడగా కుట్టు మిషన్ పై ఒక లెటర్ రాసిపెట్టి ఉంది. ఆ లెటర్ సారాంశం ఏమనగా మేము ఇంటి నుంచి బయటకు వెళ్ళిపోతున్నాము తిరిగి ఇంటికి ఎప్పుడు వస్తామో తెలియదు మా గురించి వెతకవద్దు పోలీసు వారికి ఫిర్యాదు చేయవద్దని లెటర్లో రాసి ఉందని శ్రీనివాసరెడ్డి పోలీసు వారికి తెలియజేయడం జరిగింది. భార్యకి కూతురుకి తనకి ఈ మధ్యలో ఎటువంటి గొడవలు విభేదాలు లేవని ఫిర్యాదుదారుడు పోలీసులకు తెలియజేశారు. వీరిద్దరి దగ్గర ఎటువంటి ఫోన్లు కూడా లేవని తెలియజేశారు. ఎక్కడ వెతికిన ఆచూకీ లభించలేదని బాధితుడు పోలీసు వారికి తెలియజేయడం జరిగినది. పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## ఏపీ మోడల్ పాఠశాలలో గణిత క్విజ్ పోటీలు..

**పోలాకి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదుల వలస ఏపీ మోడల్ పాఠశాలలో శుక్రవారం గణిత క్విజ్ పోటీలను నిర్వహించారు. డిసెంబర్ 22 గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు గణిత ప్రతిభ క్విజ్ పోటీలను పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ జన్మదినం పురస్కరించుకుని నిర్వహిస్తున్న గణిత దినోత్సవం రోజు బహుమతులు అందజేస్తామని ఇన్చార్జి ప్రిన్సిపల్ బొడ్డేపల్లి శ్రీరామ్ మూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పనులు నాణ్యతగా చేయాలి



**మెలియాపుట్టి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకంలో భాగంగా చేసిన ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాంట్స్ పనులను గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖకు బృందం శుక్రవారం మెలియాపుట్టి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా వి .సుగుణాకర్ రావు (సెంట్రల్ గ్రౌండ్ వాటర్ మిషన్) అధికారి మండలంలోని మెలియాపుట్టి ,సుందరాడ, చాపర, మూల నేల బొంతు, పొగడ వెల్లి, దబ్బ గుడా, జోడూరు తదితరు గ్రామాలను సందర్శించి చిన్న నీటి కుంటలు, ఇంకుడు గుంతలు పరిశీలన చేశారు. పనులను నాణ్యతయుతంగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులలో భూగర్భ జలాలు సంరక్షించడానికి ఉపయోగపడే అనేక రకాలైనటువంటి ప్రాజెక్టులు ఉన్నాయని వాటి ద్వారా అధిక పనులు జరిగే విధంగా అంచనాలు తయారు చేసి గ్రామాల్లో పనులు చేయాలని ఆదేశించారు. ఆయనతోపాటు జిల్లా విభాగం అధికారి శోభారాణి, ఏపీఓ రవి ,ఈసీ ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి చేరుకున్న అభ్యుదయ సైకిల్ యాత్ర

# (డ్రగ్స్ వద్దు బ్రో)

**– సైకిల్ యాత్రకు ఘన స్వాగతం పలికిన హరి వరప్రసాద్**



**కోటబొమ్మాళి, డిసెంబర్ 19, మేజర్‌న్యూస్:** యువతను నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలు (డ్రగ్స్),గంజాయి నిర్మూలనే ధ్యేయంగా విశాఖపట్నం రేంజ్ పరిధిలో పోలీసు శాఖ చేస్తున్న అభ్యుదయ సైకిల్ యాత్ర (డ్రగ్స్ వద్దు బ్రో) శుక్రవారం సాయంత్రం మండలంలోని వాండ్రాడ వద్ద జాతీయ రహదారిపైకి చేరుకుంది. నవంబర్ 12న హెూం మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించిన ఈ సైకిల్ యాత్రను కోటబొమ్మాలి పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్ మండల టిడిపి అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, ఇతర నాయకులు, పలు శాఖల అధికారులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరివర ప్రసాద్ మాదకద్రవ్యాలు (డ్రగ్స్) నిర్మూలనకు పోలీసు శాఖ చేస్తున్న కృషిని ప్రశంసించారు. అలాగే సైకిల్ ర్యాలీ చేస్తున్న బృందం సభ్యులకు పూలమాలలు వేసి వారితోపాటు అందరూ సైకిల్ తొక్కుతూ ర్యాలీగా కోటబొమ్మాలి చేరుకుని అక్కడ బస చేశారు. ఈ సైకిల్ యాత్రలో టెక్కలి డి.ఎస్.పి డి. లక్ష్మణరావు, టెక్కలి రూరల్ సీఐ కే. శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై వి. సత్యనారాయణ, సంతబొమ్మాలి ఎస్సై సింహాచలం, నౌపడ ఎస్సై నారాయణస్వామి, నందిగాం ఎస్సై షేక్ మహమ్మద్ అలీ, పోలీసు సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో హరిప్రసాద్, ఐసిడిఎస్ పీవో సిహెచ్ హైమావతి, తదితరులు పాల్గొన్నారు.